శ్రీరస్తు.

కూచిమంచితిమ్మకవిసార్వభౌమునిచే విరచితంబులైన

# సర్పపురమాహాత్మ్యమును

# నీలాసుందరీపరిణయమును

రా. నరసయ్యశాస్త్రులవారిచే

లేఖకప్రమాదాదిజనితదోషరహితంబులుగఁ

బరిష్కరింపఁబడి



చెన్నపురి

వేమూరు వెంకటకృష్ణమసెట్టి అండ్ సన్సువారి

ఆనందముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

1896.

కీ. శే. G. C. V. రమణారావు, B.A.

[illegible]

G. సరో[illegible] చే

[illegible]ము (2000)

వెల :

[illegible] [illegible]ము, [illegible]

# పీఠిక.

అపూర్వకథారచనాయోగంబునం బ్రసిద్ధి గాంచినసర్పపురమాహాత్మ్యంబును సద్య తెనుఁగుగ్రంథములలో నెక్కుడైన వన్నెకెక్కినలీలాసుందరీపరిణయంబును శ్రీమత్కాకి మంచితిమ్మకవిప్రణీతములు. ఈతిమ్మయ లోకంబున నభినవవాగనుశాసనుఁ డనియుఁ గవిసార్వభౌముఁ డనియు బిరుదులఁ గాంచినమహాకవి.

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. బయ్యనామాత్యుని మునిమన్మఁడు. ఇతనిపితామహుఁడు తిమ్మయ. తండ్రి గంగనామాత్యుఁడు. తల్లి అమ్మమ. జగ్గన సింగన నరసనయు నితని పెదతండ్రులు. వీరమ పాపమయును మేనత్తలు. రాజనయు జగ్గనయు సూరనయు సహోదరులు. తిమ్మనయు సింగనయుఁ బెదతండ్రికొడుకులు. భార్య బుచ్చమ. ఈతనినివాసస్థలము గోదావరీమండలమందలి * పీఠికాపురసంస్థానము లోనికందరాడ యనుగ్రామ మనియు నితఁ డాయూరికరణ మనియుఁ దెలియవచ్చెడిని. ఇతఁడు పుట్టి పెరిఁగినతావు చంద్రమపాలెము.

ఇతఁడు దెందులూరిలింగనారాధ్యదేశికేంద్రదత్తమాహేశ్వరాచార్యవృత్తి కుఁడైనను గేవలశైవుఁడు గాక యద్వైతమతమే యవలంబించినట్లు నితనిగ్రంథములవలనఁ దెలియ వచ్చుచున్నది. కావుననే భావనారాయణస్వామి తిమ్మకవికి స్వప్నమునందు సాక్షాత్కరించి.

"శివునకు నాకును భేదము యవమాత్రము లేదు. ... ... ... ...
కృతులు శంభునికిడినకీర్తి నీవు ప్రతిభమెఱయంగ నెక్కనకృతి నొసర్చి
మాకు నర్పణసేయు, "

మని కోరఁగా గ్రంథమును రచించి యాదేవునకు సమర్పించినట్టు లీసర్పపురమాహాత్మ్యము లోఁ జెప్పఁబడియున్నది.

ఈకవి పీఠికాపురసంస్థానమునకుఁ బ్రభువైనరావుమాధవునికాలములో నుండి కృతులు వ్రాసి కవిసార్వభౌముఁడు లోనుగా బిరుదులం బడసియున్నట్లు తెలియుచున్నది. ఈతనిరెండవకృతి యగురుక్మిణీపరిణయము హూణశకము1715వసంవత్సరమున రచియింపఁ బడియుండుటచేతను నీతనికడపటికృతి యగుశివలీలావిలాసము హూణశకము1756వ సంవత్సరమందుఁ జేయఁబడియుండుటచేతను నీతిమ్మకవి హూణశకముపదునెనిమిదవ శతాబ్దారంభమునకుఁ గొంచెముపూర్వము జనించి తచ్ఛతాబ్దమధ్యముదాఁక జీవించియుండి నట్టు గనఁబడుచున్నది.

---

* పీఠికాపురమునకె పీఠీపురమనియుఁ బీఠపుర మనియు నామాంతరములు. దీని కిప్పుడు పిఠాపుర మని ప్రసిద్ధి.

ఈకవి రచించినగ్రంథములలో నిప్పుడు ప్రసిద్ధములైయుండున వేవనఁగా.

1. రాజశేఖరవిలాస మను నామాంతరము గలభిల్హణచరిత్రము.
2. హా. శ. 1715 వ సంవత్సరమున రచియింపఁబడినరుక్మిణీపరిణయము.
3. సింహాచలమాహాత్మ్యము.
4. నీలాసుందరీపరిణయము.
5. అచ్చతెనుఁగురామాయణము.
6. సారంగధరచరిత్రము.
7. సాగరసంగమమాహాత్మ్యము.
8. శా. శ. 1740 వ సంవత్సరమున వ్రాయఁబడినలక్షణసారసంగ్రహము.
9. బ్రహ్మపురాణోక్త మగుగోదావరీఖండమందలివృద్ధశ్రవంతీసరిత్పతిసంగమమాహాత్మ్యము ననుసరించి హా. శ. 1760 సంవత్సరమందుఁ దెలుఁగుగా వ్రాయఁబడిన రసికజనమనోభిరామము.
10. హా. శ. 1754 వ సంవత్సరమున రచియింపఁబడినసర్పపురమాహాత్మ్యము.
11. శా. శ. 1756 సంవత్సరమందు వ్రాయఁబడినశివలీలావిలాసము.

ఈగ్రంథములే గాక యనేకశతకదండకసత్కృతు లీకవిరచియించినట్లు కన్పట్టుచున్నది.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసమును వ్రాసినగణపవరపు వేంకటకవి కేవల నిరోష్ఠ్యాంధ్రగ్రంథముల వ్రాసి కీర్తిగన్నవాఁ డితఁ డొక్కరుఁడే. శివలీలావిలాసముకడపటఁ గవి తా నాప్రబంధమును ముప్పదియొక్కదినములలో రచించినట్లు వ్రాసియుండుటం జూడఁగా నీతనికవితాధోరణి యనర్గళప్రవాహమువంటి దని చెప్పవచ్చును.

ఈతనికవిత్వము ప్రాయికంబుగ శబ్దసౌష్ఠవముగలదై మేలైనశయ్యతోఁగూడి చదువునపుడు చెవులకింపై యుండును. కావుననే యీతనిచుట్టమైన యేనుఁగులక్ష్మణకవి యొకప్పు డీతనికవిత్వంబును శ్లాఘించి తనసమీపమున నున్నపండితులం జూచి

‘‘పాటకగర్భవధూటీ లాటనచలితాంఘ్రినూపురారావశ్రీ
పాటచ్చరములు తేనియ తేటలు మాపూచిమంచితిమ్మయమాటల్’’

అని చెప్పినట్లు ప్రసిద్ధి కలదు. ఇతనివంశమునఁ బుట్టినవారికెల్లఁ గవిత్వరచనాసామర్థ్యం బొక్కింతయేని నలవడియుండకపోదు.

ఏతత్కవికృతంబులైనగ్రంథములలో సర్పపురమాహాత్మ్య మింతదాఁక ముద్రింపఁబడకయుండుటచేతను నయ్యది చిత్రకథానముజ్జ్వలం బగుటచేతను, నిప్పుడు పండితసాహాయ్యముచే సవృత్తించితిమి, నీలాసుందరీపరిణయం బచ్చతెనుంగుగబ్బ మగుటచేతను నిందాఁక సవృత్తించియుండుగ్రంథమునందుఁ బెక్కులు తప్పిదములు గానంబడుచుండుట చేతను నాగ్రంథమునుగూడ ముద్రింపించితిమి.

౨

# సర్పపురమాహాత్మ్య విషయసూచిక.

---

## ప్రథమాశ్వాసము.



## ద్వితీయాశ్వాసము.

# సర్పపురమాహాత్మ్యవిషయసూచిక.

# నీలాసుందరీపరిణయ విషయసూచిక.

---

## ప్రథమాశ్వాసము.

విషయము, పుటసంఖ్య



## ద్వితీయాశ్వాసము.

## నీలాసుందరీపరిణయ విషయసూచిక.



### తృతీయాశ్వాసము.

శ్రీశారదామ్బాయైనమః.

# సర్పపురమాహాత్మ్యము.

## ప్రథమాశ్వాసము.

శ్రీయును నీళయుం ధరయుఁ • జేరి భజింప నిలింపు లింపుగాఁ
బాయక సామగానరుచిఁ • బ్రస్తుతిసేయ సుపర్ణకేతు ల
త్యాయతభక్తిఁ గొల్వఁ దన • పాయరుహోన్నతిఁ బొల్పు నారనా
రాయణదేవుఁ డిచ్చు నఖి • లైకసుఖంబులు భక్తకోటికిన్.

## ఇష్టదేవతాది ప్రార్థనము.

సీ. సనకాదిమునిమనో • బ్జములు లాటపట్టులు, హరియురస్స్థలము సిం • హాసనంబు
సకలబృందారక • సతు లాడిగవుఁ జెలుల్, పాలుపారుపాలేఱు • పుట్టినిల్లు
నలుమొగంబులవేలు • పులపెద్ద తోఁబుట్టి, జగతీసతీమణి • సవతియన్న
కలువలచెలికాఁడు • గాదిలిపైదోడు, బ్రహ్మాండములు రంగ • భవనములును
తే. గాఁగ వేదాంతవీథులఁ • గలసి మెలఁగు, నఖిలలోకైకజనయిత్రి • యాదిదేవి
యిందిరానందరాంగి మ • న్మందిరమునఁ, దెలిఁగి నిత్యంబు నృత్తంబు • సేయుఁగాత. 2

ఉ. శ్రీనగజాఘన స్తనవి • నృత్యంనంకుమ దైగవాభిదం
కానికవాసితస్ఫుటభు • జాంతరుఁ డిందుసుధావయస్సదృ
గ్భానుతకీర్తి పీఠపుర • కుక్కుటలింగమహాప్రభుం డశే
షానతభక్తపాలన ప • రాయణుఁ డీవుత మా కభీష్టముల్.

క. మగనినగమేన వెలకొని, మొగురంబులయందు నాది • మూలం బగుమ
జగ మేలుసర్వమంగళ, జగమే లిడుఁగాత మాకు • సమ్యక్కరుణన్.

ఉ. పాతకతప్తిగద్దవన • పానము భోన్నతి నొంది దేవతా
నాతకముఖ్యులన్ మునిజ • నప్రవరుల్ గొలువన్ జగంబుల
న్మ్యాయతశీల వేలుపదు • రాగముఁ సాదరశుద్ధబుద్ధి దీ
ర్ఘాయురభీప్సితార్థము ల • దార మహేశు డొసంగుఁగావుతన్. 5

శా. పాణిద్వంద్వము మోడ్చి మ్రొక్కెదను శం • భద్వంధరీవేణికిన్
మాణిక్యాంగదమేఖలావలయున • మ్యగ్న్యాభ్రమూర్తేణికిన్
వీణాపుస్తకపాణికిన్ సురుచిరో • ద్యద్భవ్యనిర్భ్రాణికన్
శ్రీగాఙ్గేయతటాగ్రసత్కమలహా • గీర్వాణికిన్ వాణికిన్. 6

చ. కరములఁ దోయిలించి కుగు • కంబున నిచ్చలుఁ బ్రస్తుతింతు భా
స్వరగుణవంతునిన్ సకల • సత్కవిజాలవసీవసంతుని౦
జిరకరుణానిశాంతుని వి • శిష్టజనావనసుప్రశాంతునిన్
సురతరుమంజరీనిభయు • శోహరిదంగుని నేకదంతునిన్. 7

చ. ముదమునఁ గేలుఁదామరలు • మోడ్చి నమస్కృతు లాచరింతు ప
ల్లిగుఁ దగు దాగుఁబాడికుల • లింగయమంత్రిసుతాగ్రగామికిన్
సవములకెల్లఁ ద్రిపుర • సంహరపాదసరోరుహాళి సు
ప్రదవరవాదిమండలత • మస్సముదాయమయూఖమాలికిన్. 8

సీ. సురుచిరకౌండిన్య • గోత్రవిఖ్యాతుండు, బయ్యనామాత్యుఁ డే • పోషనితాత
నిరతాన్నదానవ • స్థితయశస్సాంద్రుండు, తిమ్మనసచివుఁ డే • ధీరతండ్రి
ఘనులు జగ్గనయు సిం•గనమంత్రియును వర, సన్నయు నేనన్య•ననుజవరులు
తిమ్మయాఖ్యుఁడ నేఁ బ్ర•సిద్ధులు సింగనయు జగ్గనయు సూరనయు నే•యనఘునూను
తే. లతులమతి రాజమాంబ యే• సుధీప్రజనని, యతిపతివ్రత లక్ష్మి యే• చతురరాణి
యట్టి శ్రీకూచిమంచిపఁ•శాస్త్రిచంద్రుఁ, మజ్జనకు గంగనామాత్యు•మదిఁ దలంతు. 9

తే. వ్యాస వల్మీకభవ కాళి•దాస మాఘు, లోర భారవి బాణ మ•యూర భోజ
దండి భవభూతి ముఖ్యుల•ద్వత్కవీంద్ర, శేఖరుల నెంతుఁ గావ్యసం•సిద్ధికొఱకు, 10

ఉ. నామది నెప్పుడుం దలఁతు•నన్నయఁ దిక్కన నెఱ్ఱప్రెగ్గడన్
భీమకవీంద్రు భాస్కరుని•వీరకవీంద్రుని రంగనాథునిన్
సోముని బోతసత్కవిని•సూర్యను నై బహుళాంధ్రకావ్యముల్
సేమ మలర్పఁ జెప్పి యవ•ని న్నుతి గన్నమహానుభావులన్ 11

క. సుకవులనువారు గలంగఁగ, సుకవులకుఁ బ్రియము గలిగి సంబంధముగా నా
రకయే భువనమాపక్కృతులం, సుకవుల విరచింపవలదు సుగుణామాత్యులకున్ 12

వ. అని నిఖిలదేవతాప్రార్థనంబును సుకవిపురస్కారంబును మహాకవినిరసనంబును గావించి యే నొక్కప్రబంధచరిత్రంబు రచియింపం బూనియున్న సమయంబున నొక్కనాఁడు. 13

## స్వప్నవృత్తాంతము.

సీ. తెలిదమ్మిరేకులఁ దెగడు కన్నులవాఁడు, తొగవిందు నగుమొద్దుఁ బొంగమువాఁడు
వలమురియును జుట్టువాలుఁ బూనినవాఁడు, సిరియును మచ్చయు నెదఁ జేరయువాఁడు
తోలుమొలకొ తెగలిఁ గొరయు కెమ్మోయువాఁడు, నాగవాహనంబుట్టిఁ బోలువాఁడు
బలుదమ్మికెంపుడాఁ పతకంబు గలవాఁడు, వలతీని గమకించుఁ జెలువువాఁడు.
తే. చొక్కటపుఁబక్కురాజొక్కి చెక్కువాఁడు, సర్వభువనంబు లగములుఁ బాఁకువాఁడు
భావనారాయణుఁడు మహాప్రభుఁడు నాకు, కలలఁ గలలోనఁ బొడగట్టి యిట్లులనియె.

సీ. ప్రాంధిపై రుక్మిణీపరిణయంబును సింహ, శైలమాహాత్మ్యంబు శిల పెండ్లి
కథయును రాజశేఖరవిలాసంబును, నవ్యతెనుంగు రామాయణంబు
సారంగధరనరేశ్వరచరిత్రంబు న, ప్రస్తవసంగమాహాత్మ్యకంబు
రసికజనమనోభిరామంబు లగుఁగ, పారసంగ్రహము నింపారఁ గూర్చి
తే. కృతులు కంభునకిడినసత్కృతివి నీవు, ప్రసిద్ధి మెఱయంగ నొక్కసత్కృతి రచించి
మాకు సర్పణసేయు నెమ్మది దలిర్పఁ, దిమ్మకవిచంద్ర ముదితసుధీసురేంద్ర. 15

క. కవులకు నాకును భేదము, యువమాత్రము లేదు నేనె యునుఁ దాఁకద నే
నవిరళమతి సర్వపుర, ప్రవిమలమాహాత్మ్య మాంధ్రభాషం జెపుమా. 16

వ. అని యానతిచ్చి యప్పరమేశ్వరుం డంతర్హితుండైన నేను సత్యాంతకంతుహృష్టాంతరంగుండనై. 17

## షష్ఠ్యంతములు.

క. శారదమునిపూజితపద, నీరజునకు సకలభువనవిర్మాణకళా
పారగునకు నతజనసుర, భూరుహమునకు విమతభయదభుజసాయకునకున్ 18

క. కలశాబ్ధికన్యకాపద, కలశాంకితగంధసారభువనపావిని
ర్మలసౌరభసంవాసిత, కలితోన్నతవక్షునకును గమలాక్షునకున్ 19

క. శారదనీరద శారద, పారద నీహార హార ♦ పాటీర సుధా
పూర దరాంచితయశుఁడగు, పారదయాస్వాంతుఁడగుచు ♦ భగవంతుఁడగున్. 20

క. సకలగాధిక లీలుఁడగు, సకలధృతిముఖనిఖిలదివిజ ♦ సంఘాశ్రిత
స్తుతచరణసరోరుహుండగు, శ్రితజనహితచరితుఁడగుచు ♦ జితదురితుఁడగున్. 21

క. సర్వాతిశయితవరగుణుఁడగున్, దర్వీకరదనుజకులని ♦ వారణుఁడగుఁ గం
దర్పాయుతసుందరుఁడగు, సర్వపురాధీశుఁడగుచు ♦ జగదీశుఁడగున్. 22

వ. సమర్పణంబుగా నారచియింపం బూనినసర్వపురక్షేత్ర మాహాత్మ్యం బనుపుణ్య
చరిత్రంబునకుం గథావిధానం బెట్టి దనిన. 23

## కథాప్రస్తావన.

క. శ్రీకమలాధిపపదసా, రీకధ్యానానుమోద ♦ లీలానిరతా
స్తోకమహామతిశయమా, లికృతభవశోషుఁ డంబ ♦ రీషుఁడు దనరున్. 24

తే. అవనీపాలకులసార్వ ♦ భౌముఁ డొక్క, నాఁడు వేడుకతో సభాం ♦ తరమునందు
సకలబంధుబాంధవామాత్య ♦ సహితుఁ డగుచుఁ, దవిలి పేరోలగం బున్న ♦ యవసరమున.

క. ఘనుఁడు వసిష్ఠమహాముని, చనుదెంచిన నతని నెదురు ♦ చని నతులిడి తో
డ్కొని తెచ్చి యర్ఘ్యపాద్యము, లొనరఁగ నిడి యుచితపీఠి ♦ నునిచి కడంకన్. 26

ఆ. కొంతదడవు విహిత ♦ గోష్ఠి సంభాషించి, యంతమౌనిఁ జూచి ♦ యవనివిభుఁడు
భువనవంద్య సర్వ ♦ పురమహాక్షేత్రమా, హాత్మ్య మే వినంగ ♦ నభిలషింతు. 27

సీ. అరయంగ సర్వపు ♦ రాఖ్యాన మెట్టిది, నారాయణ ♦ దేవుఁ డచట
నేమిటి కుదయించి ♦ యిల నున్నవాఁడు త, ద్దేవు నెవ్వాఁడు ప్ర ♦ తిష్ఠచేసె
నందులఁ గల్గుపు ♦ ణ్యసరోవరము లెవ్వి, యత్తీర్థములఁ గ్రుంకు ♦ లాడినట్టి
ఫల మది యెట్టిది ♦ ప్రాచుర్యముగ నిది, విన డెందమునఁ జాల ♦ వేడ్కయొదవె
తే. నీసమస్తంబు దెలియఁగా ♦ నెఱుఁగఁ జెప్పు, మలరఁ దనివి వేఁడుకొనిన న ♦ వ్వసుమతీశుఁ
గాంచి మునిమౌళి సెయ్యంబు ♦ గడలుకొనఁగ, నలర విను మనియిట్లని ♦ తెలుపఁదొడఁగె,

సీ. ఘనమౌనినుతభూమ ♦ కనదంబుదస్తోమ, శేముషీపరినట ♦ చ్ఛిఖివరంబు
పరమతత్త్వవిచార ♦ పాండిత్యసైపుణీ, విగతవైరసమస్త ♦ మృగకులంబు

గంధర్వగజరాజ • గామినీజనచిత్ర, సంగీతమునకు భువి • సంగమంబు
వినుము మేఘోదర • జీవనా ప్తిరాగ, చతురమూల్లాస • కృతకపదము
తే. లాలితోత్తాలవిస్వర • పాలపాల, పల్లవులనామధేయము • తరళిశాఖ
మాధురీపూర్ణవివర • మానసంబు, ప్రక్కగణ్యంబు నైమిశా • రణ్య మలరు. 29

క. గాలవ కౌశిక శలితో, బ్రాలిక శాండిల్యముఖ్య • తిరపుణ్యతపో
లీలం గ్రాలఁగ శుభఫల, మూలంబై యరణ్యంబు • మునుకృత సంయుగా. 30

తే. అవ్వనంబున శేదశ • దాంతవిదుఁడు, భగవదంఘ్రిసరోరుహా • భక్తియుతుఁడు
భుమఁడునిత తేంద్రియుఁడు జిత • కాముఁడనఘుఁ, డలరుసౌనకుఁడను పేరు • వార్షిపరుఁడు

సీ. హరిపదధ్యానత • త్పరులు గొందఱు గొంద, అవిరళామ్నాయత • త్పరనిరతు
లత్రింతజపపరా • యణులు గొందఱు గొంద, అగ్నికార్యవిరంత • రాభిరతులు
నిగమాగమాంతపా • రగులు గొందఱు గొంద, అష్టాంగయోగజా • యత్తములు
సతతయోగాభ్యాస • పరులు గొందఱు గొంద, అఖిలపురాణాది • పాఠ్యవిదులు
తే. నగుచు భగవద్గుణస్మృతి • నపారపాంబు, కడచు నాడుదుఁ గాదుయు • మిగులఁగొప్ప
నశ్రుకణముల నెరపుచు • నమ్మహాత్ము, నధిఁ జరింతురు పరమర్షి • జనులు లీల. 32

తే. వచ్చి నచ్చోరువార న • వ్యనమునకును, సకలజనవంద్యుఁ డగుకుంభ • సంభవుండు
మాధవార్పితహృదయతా • మరసుఁడైన, యమ్మహామునిఁ దర్శించు • నభిమతమున. 33

వ. అట్లు వచ్చి. 34

తే. గోమతీతీరమందార • భూమిరుహాన, మాననిధుకాంతమణివేది • మీఁద మీఁద
మమర నాసీనుఁడై మహా • హ్లాంకుఁ బోలి, యున్న యమ్మునిఁ గని దివ్యా • నందమునను.

క. వందనము లిడి యమందా, నందంబున నతఁడె కృష్ణ • నం బరువిడి తా
రందఱు గొనకునక తా, చందం బొలిగింప నతఁడు • సంతస మొదవఁగ. 36

క. కడువడి నరిగి యగస్త్యుని, గాదగని యర్ఘ్యాదివిధులఁ • బూజించి సదయుం
బదర నతులానఁగి యాతనిఁ, దోడుకొని తనమునికి కెలిమి • తోడం జనియెన్. 37

క. చని యర్ఘ్యాసనమున న, య్యనఘుం గూర్చుండఁజేసి • యతనియనుజ్ఞన్
వినయాననతుండై తా, నును దగఁ గూర్చుండి పలికె • మాల్యానుభక్తిన్ 38

సీ. మునినాథ విస్మయం♦బుగ మీర లిందు వేం, చేయుటకతన నే♦జేసినట్టి
తపము సిద్ధించె నేం♦ తయుఁ గృతార్థుఁడ నైతి, నరగ నాజన్మంబు♦ నఫల మయ్యె
మీ పదస్పర్శచే♦ కోటిపుణ్యంబుల, కాకరం బయ్యె మ♦ దాశ్రమంబు
భవదీయదివ్యాకృ♦ తానిరీక్షణమున, నిఁక నాకు దుర్లభం♦బెద్ది కలదు
తే. నేను నీయాజ్ఞ దలమోచి♦ నిచ్చ నిచ్చ, మెలఁగువాఁడ నటంచు న♦ర్మిలి వచించు
శౌనకునిఁ జూచి యక్కుంభ♦ సంభవుండు, పలికె నిట్లని సాంత్వన♦భాషణముల.

క. వినుఁ బావనగమకోరికచే, మునివర నే వచ్చినాఁడ♦ ముదమున నిటకున్
విను మింతటికన్నఁ బ్రియా, జన మేమియు లేదు నాకుఁ♦ జర్చింపంగన్. 40

క. హరిసందర్శనమును శ్రీ, హరిభక్తులదర్శనంబు♦ నతులకు ఫలం
బరయఁగ శ్రీవణంబులకుం, బరువడిఁ దత్కథలు వినుట♦ ఫలము మునీంద్రా. 41

సీ. మత్సరు లెల్ల ని♦ర్మత్సరు లగుదురు, రాగాన్వితులు వీత♦రాగు లగుదు
రజ్ఞు లెల్లను జ్ఞాను♦ లగుదురు నిస్స్పృహు, లగుదు రెంతయు స్పృహా♦యాతు లెల్ల
మహనీయభవదాశ్రి♦ మస్థలసంపర్క, మున నని విశ్రుతం♦ బుగ ధరిత్రి
చెన్నంగఁ బలుకుటచే♦ నే నిది గనుఁగొన, నరుగుదెంచితిఁ దథ్య♦మయ్యె నేఁడు
తే. తాపసోత్తమ నీమహా♦త్త్వంబు దలఁప, నరిది యని పల్కుటయు వేడ్క♦నలరి కుంభ
సంభవునిఁ జూచి వేఁడి యా♦శౌనకుండు, మృదుమధురవాక్ప్రవీణత♦ మెఱయఁ బలికె.

తే. యతికులోత్తంస వినుము త♦త్త్వావబోధ, శీలుఁడవు నీవు నేఁడు వేం♦చేసి యిందు
నడుగుపెట్టినకతన మీ♦ యమర ననిన, యట్లు కాఁగల దిఁక సంశ♦యంబు లేదు. 43

వ. అనిన నగస్త్యుం డిట్లనియె. 44

తే. సర్వలోకేశ్వరేశుఁడు♦ సర్వకర్త, యఖిల కల్యాణసాగరుఁ♦ డమలమూర్తి
యాదినారాయణుం డాత్మ♦ నతనిఁ దలఁచు, జనుఁ డశేషమహాకిల్బి♦షములఁ బాయు.

సీ. కన్నులు భవదంఘ్రి♦కములదర్శనమున, మృదుకరస్పర్శఁ ద్వ♦గింద్రియంబుఁ
ద్వత్పదాంబుజసుగం♦ధమున ఘ్రాణేంద్రియం, బును గడు సంతుష్టిఁ♦ బొందె నింకఁ
జెవులు మీవాక్యవై♦భవము వినంగను, రసన మీవాక్సుధా♦రసముఁ గ్రోల
నభిలషించుచు నున్న♦ దనఘాత్మ సర్వేంద్రి, యసుఖావహం బయ్యె♦ నఖిలశుభద
తే. లములు సొనగూడె భవదాగ♦మమున మాకు, ననుచు నత్యంతవినయజ్ఞుఁ♦డగుచు నాడి
కలశభవుఁ దద్ద సంప్రీతుఁ♦గా నొనర్చి, రొలసి దైవాఱఁ గ్రమ్మఱ♦ నిట్టు లనియె. 46

వ. మహాత్మా విశ్వేశ్వరుండును విశ్వరూపుండును విశ్వప్రకాశుండును జగత్కర్తుండును నజాది నిధనుండును శ్రీమంతుండును భగవంతుండును పురుషోత్తముండును సర్వగతుండై యుండియుఁ బ్రకాశమూర్త్యాదివిగ్రహంబుల నెట్టెట్టి గోచరుండై ప్రతిష్ఠానామ మాహాత్మ్యంబున క్షేత్రప్రభావంబున సన్నికర్షవిశేషంబున భూనాథకృత్యంబున సాక్షాత్కారుం డగుచుండు నని పౌరాణికజనంబులవలన వినంబడుచుండుఁ బుణ్యశ్లోకుండవు మహాభాగుండవు సకలశాస్త్రార్థకుండవు విశేషించియు నెట్టెట్టి చోట్ల నధివసించి ప్రకాశించుచుండుఁ బురాణాంతరంబుల సముద్రంబున వినంబడుచున్నవి క్షేత్రమాహాత్మ్యంబు వినవలయు నని మనంబున గోరికయు విస్తరిల్లుచున్నయది నీ విది నాకుం దేట తెల్లంబుగా నెఱింగింపవలయు నని ప్రార్థించిన విని యాగస్త్యమహామునీంద్రుఁ డతని కిట్లని తెలుపందొడంగె. 47

## ——కథారంభము.——

క. ధాత్రి న్మునివర విష్ణు, క్షేత్రంబులు పెక్కు గలవు • విద్యా నీవు
స్తోత్రం బెక్కువ యగు నొక, క్షేత్రము గల దది యొకింత • జెప్పెద వినుమా. 48

తే. పుడమి గోదావరీకిఁ బూర్వ • తటము దుల్య, భాగమున నుత్తటంబునఁ • బశ్చిమమున
వారిరాశికిఁ గోసెఁడు • మేర నస్య, పురమహాక్షేత్ర మభిరామ • గరిమ వెలుగు.

తే. పుణ్యకాసారసహితంబు • పుణ్యశీల, సంస్కృతము పుణ్యకాంతాప్ర • వర్త మగుచు
సర్వకామార్థదాయియై • సర్వపురము, ఖ్యాతి నలరొందు మూఁడులో • కములయందు.

క. నరుఁ డాక్షేత్ర మొకప్పుడు, పరువడి స్మరియించ వినుచు • భవబంధములా
నగరీజలముల మునిఁగిన, దురితౌఘము లెట్టి వైన • దొలఁగు మునీంద్రా. 51

తే. నారదసరోవరంబు న • నంతసరసి, ముక్తికాసారమును న • మూఁడుతీర్థ
ములు తరింపఁగఁ జేయుఁ బో • తలఁచినపుడె, సర్వదురితప్రపూర్ణ లౌ • జంతువులను.

తే. వరదుఁడు కృపాంబునిధి భక్త • వత్సలుండు, భావనారాయణుండను • దేవుఁ డచటఁ
బరగ నారదమునికులో • త్తమునిచేత, సన్నుతిఁ బ్రతిష్ఠితుం డయి • యున్నవాఁడు.

క. మందారశాఖ తెలుఁగున, వందారుకజనుల కెల్ల • వరఫలముల నా
నందింపఁగఁ జేయును హరి, యందంబుగ బుధులు పొగడ • నం దుండుఁ జుమీ. 54

ఆ. అనుటయు శౌనకుండు విన • యాన్వితుఁడై కలశోద్భవుం గనుం
గొని మునినాథ నారదుఁడు • కోరిక చేసి యిటి కందు నట్లనా

ర్థమునఁ బ్రతిష్ఠచేసి విధి • తంబుగ నర్చనఁ గల్గియున్న హ
వనసరసీత్రియంబుజభవ • వైభవ మెట్టి దెఱుంగఁ జెప్పవే. 55

## శేషుఁడు తపం బొనర్చుట.

క. అన సూతుఁ డిట్లను, మును కశ్యపుఁ డను పరమ • మునికిం గద్రూ
వనితకుఁ బుట్టిన వేవురు, తనయులఁ బటుసర్పరూప • ధరు లబ్రముగన్. 56

తే. వారిపైఁ దల్లి కొండొక • కారణమున, నలిగి శపియింప నందఱు • నగ్నితప్తు
లై కృశించుచు నున్నచో • నందనంతుఁ, డనెడుభుజగేంద్రుఁ డొకఁడుర • యంబవెడలి.

క. ధరఁ గలపుణ్యస్థలములు, దిరిగి తిరిగి మరలి యుదధి • తీరంబున శ్రీ
హరి నచ్యుతు నభవు రమే, శ్వరుఁ గూర్చి మహోగ్రతపము • నలుపఁదొడంగెన్. 58

తే. కుముదకహ్లారకువలయ • విమలకమల, సారసౌరభసహితకా • సారతీర
మున ననేకాబ్దములు నిష్ఠ • పూనిఘోర, తపము గావించె దివిజబృం • దములు పొగడ. 59

శా. అత్యుగ్రోగ్రతపస్సమాధి నటు ని • ద్రాహారముల్ మాని య
బ్జాతశ్రీపదపంకజాతయుగళ • ధ్యానావగాఢాత్ముఁడై
దీక్షం గ్రాలుచు నున్నచో హరి గమా • ధీశుండు విష్ణుండు దా
సాక్షాత్కారముఁ బొందె నభ్రమున నా • చక్షుశ్శ్రవస్స్వామికిన్. 60

సీ. శంఖచక్రగదాసి • శార్ఙ్గాయుధములతోఁ, దివ్యజాంబూనదాం • బరముతోడ
వనమాలికావృత • వక్షస్స్థలంబుతోఁ, గౌస్తుభశ్రీవత్స • కములతోడఁ
బద్మరాగాశ్మకం • భత్కిరీటంబుతో, నవరత్నమయభూష • ణములతోడ
సురుచిరహరినీల • శోభితాంగంబుతో, నండజాధీశవా • హనముతోడ
తే. నెలమిఁ బ్రత్యక్షమై మ్రోల • నిలిచియున్న, యాదినారాయణునిఁ బర • మాత్ముఁ గాంచి
యలర దండప్రణామంబు • లాచరించి, యురగకులభర్త దల వాంచి • యూరకుండె. 61

తే. అపుడు కరుణాపయోనిధి • యైనశౌరి, వానిఁ గన్గొని యిట్లను • వత్స యిచట
నిట్టిదుష్కరతరతపం • బేల చేసె, దెవ్వఁడవు నీవు నీకోర్కి • యెద్ది చెపుమ. 62

క. ఉరగా నీతపమునకుం, బరితోషము నొంది యేను • బరువడి నీకున్
వర మీ వచ్చితి నడుగుము, కర మరుదుగ నెద్దియైనఁ • గడపక యిత్తున్. 63

వ. అని పరమదయాళుండును భక్తవత్సలుండును నగుభగవంతుం డానతిచ్చిన పార్థుండు
శేషుండును బాలకగారుండును సమాహితచిత్తుండును నగుచు ననంతుం డక్షీణ
నిట్లు వినుతింపఁదొడంగె. 64

## తనకు సాక్షాత్కరించినవిష్ణువును శేషుఁడు పొగడుట.

రగడ. జయ జయ మునిస్తుత పదసత్రాణన • జనమునికోటిచింతితపాయక
భయదదుర్వృత్తోఘాధనక్షీణ • పాటలసూర్యశతభరభాయక
నవజలజలదస్ఫురద్దేహల • సన్నుతమున్యాశ్రితదివ్యగ్రహా
అజసరోజప్రియలోచనప్రియ • భానురాజీవలోచనయుగ్రహా
కలశనీరధికన్యకానాయక • కమలభవామరకోటిజాధ్యజ
బలవద్దుర్మదదుర్గాధిప • భానుమానసహంసస్రహ్వయ
వారిజాతహితప్రభాకర • నాదిగొస్తుభమణివిభూషణ
నారదాద్రివిలసద్వసకర • వర్ణనాదిమునిబృందాగణ
ఘోరవక్రనిరుద్ధసంస్థిత • కుష్ఠక్లేశవిపన్నివారణ
సారకరుణాపాంగవీక్షణ • సమ్యగాదృతసిద్ధచారణ
సురమునిస్ఫురజ్జైత్రకారణ • శుభకరాశ్రితపదసరోరుహ
పరమభాగవతాలయాజిర • భానమానవిలిప్తభూరుహ
బహుతరోద్భవపక్షిశాఖిల • పాతకామ్బుధరప్రభంజన
మహితభక్తివిశేషభూషిత • మానిమానసకజ్జరంజన
నిజపిపర్ణవిమర్దితామిత • నీరజాతభవార్ద్రమస్తక
త్రిజగదభినుత దివ్యమణిగణ • దీధితిస్ఫుటమకరకుండల
శతసహస్రార్బుదమనోభవ • సద్యశనిర్మలరూపభాసుర
ప్రీతిపదాలిస్ఫురానిరీక్షణ • పాలితాశ్రితహితమహాసుర
చటులకటికటరాజమానవి • కాలచామీకరనిచోళక
కుటిలదైత్యవరూథినీపర • ఘోరనిర్భరమదవిభాళక
శరశరద్ఘనహారహీరక • హారచారుయశోవిరాజిత
గరుడకిన్నరయక్షగుహ్యక • ఖచరవిద్యాధరసుపూజిత
దరసుందర్శనశార్ఙ్గఖడ్గగ • దానవవ్రాతశమనశేఖయ
చరణసేవకరక్షణాధిక • సమ్మదావృతనిర్మలాశయ

వరద నారాయణ చతుర్భుజ ♦ వాసుదేవ హరే జనార్దన
పరమపురుష పరేశ కేశవ ♦ పద్మనాభ రిపుప్రమర్దన
మధునిషూదన కృష్ణ కైటభ ♦ మథన విష్ణో గరుడకేతన
విధిముఖాంభోజ భవహర ♦ వేదవేద్య జగత్సనాతన
తరణిహిమకరనయన ధీర ♦ త్రస్తనిరస్తవిలసదిన్దిర
పరమపావన విశ్వమయ మాం ♦ పాహి శ్రీవైకుణ్ఠమన్దిర. 65

సీ. దీనబాంధవ కృపా ♦ ధీ భక్తవత్సల, రవికోటిధామ పు ♦ రాణపురుష
క్షీరాబ్ధిశయన ల ♦ క్ష్మీమనోవల్లభ, వైకుంఠనాయక ♦ వాసుదేవ
నిగమాంతసంవేద్య ♦ నిర్మలానంతక, ళ్యాణగుణార్ణవ ♦ యాదిదేవ
జగదుద్భవస్థితి ♦ సంహారకారణ, భూతభావన మహా ♦ ద్భుతచరిత్ర
తే. పుండరీకాక్ష నీగుణం ♦ బులు గణింప, నజసహస్రాక్షులకు నైన ♦ నలవి గాదు
బాలిశుఁడ నైననేను నిన్ ♦ బ్రస్తుతింప, నెంతవాఁడను మునిజన ♦ స్వాంతభవన. 66

తే. వారిజాతాక్ష యిపుడు భ ♦ వత్కటాక్ష, వీక్షణంబున నఘములు ♦ వీడఁబాసె
క్షుత్పిపాసలు దీఱె నీ ♦ శుభదమృదుల, వాక్సుధారసపానంబు ♦ వలన నీశ. 67

క. నిను స్మరియించినఁ దలఁచినఁ, గనుఁగొన్నను వందనములు ♦ గావించిన స
ర్వన లొసఁగిన సజ్జనులకు, ఘనదురితములెల్లఁ బాయుఁ ♦ గద జగదీశా. 68

క. వనజభవ భవ సురేంద్రులు, సనకాదిసమస్తయోగి ♦ జనులును వేదాం
తనిగూఢార్థజ్ఞానులుఁ, గనలేనిత్వదంఘ్రియుగము ♦ గంటి నధీశా. 69

తే. అహహ జగముల నాభాగ్య ♦ మహిమ యెన్న, నరిది యిఁక నింతకంటె నే ♦ నడుగఁగోర్కి
గలదె భవదంఘ్రియుగభక్తి ♦ గలుగ నిమ్ము, చిరతరానంద గోవింద ♦ శ్రీముకుంద.

## శేషుఁడు తనవృత్తాంతమును విష్ణువునకుఁ దెల్పుట.

తే. అయిన నెఱిఁగింతు నిపుడు మీ ♦ యాజ్ఞ వలన, నేఁదపము సేయుకార్యంబు ♦ నిక్కమముగ
ననఘ కశ్యపుఁ డనెడుమ ♦ హర్షివరుని, తనయుఁడ ననంతుఁ డనుపేరఁ ♦ దనరువాఁడ.

క. భ్రాతలు వేవురు నాకుఁ, మాతృక కద్రూవిహసాటి ♦ మస్మోకపనికై
యాతతవహనజ్వాలల, చేతం బడుఁ డంచు నలిగి ♦ సెపియించుటయుఁన్. 72

తే. అందుఁ దన్నుఁ దవిలియుండు • నహిపభుండు, గాఢ [illegible] • [illegible]
[illegible] • [illegible], [illegible] • [illegible]. 73

తే. భక్త [illegible] • [illegible], [illegible] • [illegible]
[illegible] • [illegible], [illegible] • [illegible]. 74

మ. నలినాక్షా [illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible]. 75

## విష్ణువు శేషుని కొసఁగ నిజానుగ్రహము చూపుట.

ఆ. తాను [illegible] • [illegible], గారవించి యుంచె • గడురఁ బలికె
[illegible] • [illegible], [illegible] • [illegible]. 76

క. భక్తపరాధీనుఁడ నే, భక్తుల నెన్నఁగాని దొరక్క • పట్టున తిరముగ
శక్తుఁడఁ గాను వహింపఁగ, భక్తాధీనంబు నాదు • బ్రదుకు కుమారా. 77

క. భుజగకులనాథ నీకుఁ, నిజభక్తిపరుండ నీవు • నేఁ డాదిగ నిఁక
[illegible] విడుచుటకు న, క్కజముగ నెమ్మనమునందుఁ • గాంక్షింపఁ [illegible]. 78

క. తలిమంచు వగుదు నా కెగ్గలము సుఖావహముగాఁగ • గణుతింపఁగ న
వ్వల నింతకన్న మంచి యొక, గలుగు ప్రయోజనము లేదు • గద యురగేంద్రా. 79

ఆ. శైత్యసౌకుమార్య • సౌగంధ్యముల నాకు, శయ్య వగుచు నీవు • సౌఖ్య మమర
నధివసింప మిగుల • నర్హుఁడ వగుదువు, భువనవిదితతేజ • భుజగరాజ. 80

తే. అక్కజంబుగ నీ పేర • [illegible], భూతలంబున విఖ్యాతిఁ • బొందఁగల ద
నంత కాసారసంజ్ఞ న • నారతంబు, సకలలోకాపహారిణ్య • శక్తిఁ గాంచి. 81

తే. అఖిలకలుషప్రహారిణిఁ • [illegible], డీతటాకంబులోఁ గ్రుంకె • నేని యుండ
నంతఫలభాజనం బయి • నంతసమున, దివ్యశక్తి [illegible] • స్థితిఁ జెలంగు. 82

క. సర్వత్వము నీ కొప్పునఁ బ్రబ, [illegible] • సముధికలీలన్
[illegible], [illegible] • [illegible]. 83

క. పేరెన్నికగా నిందొక, కారణమునఁ బొడమి నిలువఁ • గలవాఁడఁట మీ
నారదుఁ డనుమునివరునకు, పారకృపారససమృద్ధిఁ • బ్రత్యక్షుం డై. 84

వ. అని నిఖిలగుణాశ్రయుండును భక్తపరతంత్రుండును భగవంతుండును నగు శ్రీహరి మృదు
మధురగంభీరోదారవచనంబుల భుజంగపుంగవు నారాధించి యంతర్ధానంబు నొందెఁ
బ్రతిదినంబు నీయుపాఖ్యానం బాకర్ణించుజనుండు జన్మబంధంబులం బాయునని చెప్పిన
విని శౌనకుం డగస్త్యునకు వెండియు నిట్లనియె. • 85

## సర్పపురమందలివిష్ణుప్రతిష్ఠనుగుఱించి యగస్త్యుని శౌనకుం డడుగుట.

ఆ. యతికులేంద్రచంద్ర • యద్భుతంబుగ నీక, థాప్రసంగ మిప్పుడు • దవిలి వింటిఁ
గాని మదికిఁ దృప్తి • గలుగకున్నది యింక, వినఁగవలయుఁ దెలుపు • విస్తరముగ.

తే. కలశజన్మ యొకానొక • కారణమున, నిచట వసియించు నని భుజ•గేంద్రుఁ బలికె
నాదిపూరుషుఁ డైనట్టి • హరి యటంచు, నాడితిరిగద మీ రిపు • డద్భుతముగ. 87

క. ఆకారణ మెట్టిది భువ, నైకధురంధరుఁడు విష్ణు • వీశుఁడు ధరణిన్
దానిని నారదమునిచే, నేకరణిఁ బ్రతిష్ఠఁ బొందె • నెఱిఁగింపు దయన్. 88

## నారదుండు బ్రహ్మసభ కరుగుటనుగుఱించి యగస్త్యుండు దెల్పుట.

సీ. అనిన శౌనకున కి • ట్లనియె నగస్త్యుండు, సంయమీశ్వర ఫణి • స్వామితోడ
భగవంతుఁ డాడిన • పలుకు తథ్యంబుగ, శోభనలీల న • చ్చోటఁ బుడమి
నారదమునిచే జ • నార్దనుఁ డెలమిఁ బ్ర, తిష్ఠితుఁ డై యుండె • దివిజు లెన్న
నత్తెఱఁ గెఱిఁగింతు • నవధరింపుము సమా, హితమనస్కుఁడ వయి • వితతభక్తి
తే. సకలభువనంబులం దెల్ల • సంతతంబు, సంచరించుచు నుండును • జ్ఞాననిధియుఁ
బరమభాగవతాచార • నిరతుఁ డైన, నారదర్షివరుం డొక్క • నాఁడు వేడ్క. 89

సీ. కాషాయవసనరం • గత్కటీరముతోడ, రమ్యమృదూర్ధ్వపుం • డ్రంబుతోడఁ
బద్మాక్షమాలికా • ప్రతతవక్షముతోడ, నకుటిలదండకుం • డికలతోడఁ
గనకవిపంచికా • కలితహస్తముతోడఁ, బటుతరారుణజటా • పటలితోడ
శరదిందుచంద్రికా • సదృశగాత్రముతోడ, డంబారుకృష్ణాజి • నంబుతోడ.
తే. మాధవానంతగోవింద • మధునిషూద, నాచ్యుతజనార్దనోపేంద్ర • హరిశయాన
యనెడుసన్నుతివాక్యములతోడ • నద్భుతముగఁ, దండ్రిదర్శించుకోరికఁ • దరలి చనియె.

వ. అయ్యవసరంబున. 91

సీ. బలరిపుప్రముఖది • క్పాలుర లోకముల్, సెకమంత జనగాడి • యోగిజనుల
గరుడకిన్నరయక్ష • గంధర్వ లోకముల్, సెకమంత సిద్ధుల • సాధ్యమునీంద్రుల
లర్కచంద్రాదిగ్ర • హాదుల లోకముల్, సెకమంతఁ గ్రహతార • కాముఖులను
ఖచరవిద్యాధర • గ్రహముల లోకముల్, సెకమంత వసురుద్ర • పాలకులను
తే. గ్రాలెడ శశకోటిసూర్యాంశ • విలసనముల, మణిగణస్ఫారిశోభిత • మందిరముల
రత్నపీఠాగ్రమున నుండు • శ్రీధవముని, హరిఁ గొలువుండె నరసీరు • హాసనుండు. 92

వ. అట్లు గొలువున్నయుష్మదీయవక్షఃస్థలం బొసగాంచి నమస్కరించి నారదుండు కల్యా
ణాకారంబున వర్ధమానముగం గూర్చుండి యిట్లని వినుతించె. 93

సీ. జయ పితామహ సర్వ • జగదుద్భవనిధాన, జయ చతుర్ముఖ యోగి • జనశరణ్య
జయ వాగ్వధూవర • సకలలోకేశ్వర, జయ హంసవాహన • జలజగర్భ
జయ శతానంద ని • శ్చలగుణాలంకార, జయ సురజ్యేష్ఠ సు • జ్ఞానగమ్య
జయ విరించన వేద • శాస్త్రవిప్రసంరక్ష, జయ సరోజాసన • సాధువంద్య
తే. జయ పురందరముఖసుధా • శనవితాన, ధగ్నకోటీరవిఘటిత • పద్మరాగ
మణిమయూఖావళీ రాజ • మానపాత్ర, దివ్యతరపాదరాజీవ • దేవదేవ. 94

వ. అని నుతించుచున్నసమయంబునం జతుర్ముఖుండు చతుర్వక్త్రంబులఁ బరమాద్భుతంబు
లైనవృత్తాంతంబులు సభాజనంబు లానందింపం జెప్పుచుండి యంతఁ బ్రసంగవశంబున
లక్ష్మీమనోనాథుం డైనవిష్ణునవంతవైభవంబు సముచితగంభీరనాదంబున నిట్లని చెప్పఁ
దొడంగె. 95

## నారాయణునియుత్కృష్టత్వమును బ్రహ్మ వర్ణించుట.

తే. స్రష్టయును సృజ్యుఁడును దానె • జగములందు
రక్షకుఁడు రక్ష్యుఁడును దానె • ప్రత్యహంబు
హర్తృసంహార్యులును దానె • యతికృపాప
రాయణుం డైనయాదినా • రాయణుండు. 96

తే. అజుఁ డతండె జనార్దనుఁ • డతఁడె శంభుఁ
డతఁడె పురుహూతుఁ డతఁడె చం • ద్రార్కు లతఁడె

వహ్ని యాతండె సకలదే • వతలు నతఁడె
విశ్వ మంతయు నాతండె • వేఱులేదు. 97

క. నేనును బరమాత్ముఁడు నీ, శానుఁడు నిఖిలామరులును • సనకాదిమహా
మౌనులును విష్ణుమాయా, నూనావర్తమున మునుఁగు•చుండుదురుగదా. 98

వ. మఱియు దేహప్రాణంబులు భిన్నంబు లయ్యు నేకప్రకారంబునం గనుపట్టు దేహంబులు జడంబులు ననిత్యంబులు నవిశుద్ధంబులు నతివికారంబులు నై పంచభూతంబులచేత సంవర్ధితంబు లగుచు నంతంబున వానియందె విలయంబును జెందు విరుద్ధధర్మ సంక్రమణంబునఁ దాదాత్మ్యవర్జనంబునం దనర్హంబు లై యుండుఁ బ్రాణంబులు చిదానందాత్మకంబులు నిత్యంబులు శుద్ధంబులు నిర్వికారంబులుఁ బరమాత్మైకధారకంబులు నై యుండు దేహప్రాణంబులకు సంసర్గంబు గావించి భగవంతుం డైన నారాయణుండు తాదాత్మ్యబుద్ధిం బుట్టించుఁ దద్దేహుల కన్నాదులు ధారకంబులు ప్రక్చందనాదులు భోగ్యంబు లై యుండు. 99

తే. అంబుజాతభవాండమ•ధ్యస్థు లగుచ, తుర్విధప్రాణులును దెల్వి•దొలఁగి మదన
జనకమాయామహావర్త•మున మునింగి, వెడల శక్తులు గాకుంద్రుం•దేయు నేల. 100

వ. ఆబ్రహ్మస్తంబపర్యంతంబు స్థావరజంగమాత్మకం బగుసకలజగంబుఁ బ్రకృతినిష్ఠితం బై యుండుఁ బ్రకృతి లోకంబునకుం గారణంబు బలవత్తరంబుగ మాయాగుణత్రయానుబద్ధులును గామమోహితులును నై సమస్తప్రాణులు నుత్కృష్టధర్మం బగుజ్ఞానవైరాగ్యలక్షణం బెఱుఁగ నేరక చెడుదురు జ్ఞానబద్ధు లగుసమస్తయోగులు నణిమాదినిహతు లగుదురు బ్రహ్మనైష్ఠికు లగుయతు లహంకారావృతు లై చెడుదురు వేదశాస్త్రాధికారు లగుద్విజులు విద్యాగర్వ ప్రతిగ్రహదోషంబుల నశింతురు మఱియుం గరితురగాందోళికాంబరాభరణమణిరమణీప్రముఖమహైశ్వర్యగర్వంబున నుర్వీపతులును బరాహితక్రియావిధానంబుల మంత్రవాదులును శాపరూపకోపాటోపంబున బ్రహ్మర్షులును నకృత్యపరిగ్రహంబున సోమయాజులును లోభంబున ధనికులును యాచ్ఞాదికంబుల దరిద్రులును నీశ్వరార్పితబుద్ధిరహితయాగాదిదానంబులఁ గుదాతలును బరవధూప్రతిగ్రహాదివివిధదోషంబుల సమస్తజనులును నధర్మాచారనిరతు లగుచు వర్తించి నశించి స్వర్గయమాలయాదిలోకంబులం బ్రవేశించి తత్తత్పుణ్యపాపఫలంబు లనుభవించి క్రమ్మఱ నవనిం బ్రవేశించి కృమికీటకమృగఖగాదిక పాపయోనులం బ్రభవించి మరల నశించి

పునరపి పునర్జననమరణాది దుఃఖంబులఁ గృశించుచుండుదురు జనకపురాణంబులకు నంతంబు లేకుండు నట్లుగాక. 101

ఆ. శివుఁడు విభుఁడనైన • శ్రీరాఘవస్వామి, ధవుఁ డవిభుఁడనైన • దలఁచు నిలిచి
నతిమతి ప్రాప్తి యా • నదుల నెంతకింపఁగ, లేదుపాయునదు ద్రోణ్యతిఁ • జెప్పఁజనదు. 102

క. గోవిందకీర్తనము గా, కేవల్లభ భూషణంబు • దృఢతర భక్తిం
గావించుమనుజుఁ డొందుం, గేవల నిర్వాణపదము • కిల్బిషముఁ దెగుచుఁ జూ. 103

వ. అని యిట్లు పరలోకజ్ఞానమునందు పలుకుచున్న విని నారదుండు దండప్రీతిఁ గిట్లనియె. 104

## నారదుండు గర్వోక్తులాడి బ్రహ్మచే శపింపఁబడుట.

సీ. అధిప నీమాట తథ్యము మద్విధులఁ గా, యిక వర్తమానముఁ బాపరంబు
లనుపాలింపు లఖిలంబు • నవిశంబు విన్నము, యీమహానగ్రంథంబునందు మునుఁగు
చుండు నే నవ్వరు • సోత్రముమాయను, దళ్ళెక యొండితి • నవిరతంబు
నని నామదిని సంశయము బోకయుంతయుఁ, గలఁగక వర్తింతు • నెలమి విమల

తే. ననుచు గర్వసమన్వితం • బైనమాట, నారదుం డాడుటయు శతా • నందుఁ డధిప
గలుగువా రందఱును నెఱింగములువాంచి, యూరకుండిరి మాటాన • కొర్తి మెలంగ.

వ. అప్పు డజుండు విహ్వలమానసుం డగుచు నారదున కిట్లనియె. 106

తే. నారదముని నీవంటి • నారదు లిట్టి, మాట పలుకంగఁ దగదు వి • వేకమున విమల
నన్ను నేటికిఁ జేవమా • లిన్న మిదిదె, కాఁగలదు నమ్ము నీకు వి • శ్వంబుగాఁగ. 107

వ. అని పితామహుండు నారదుం బలికి నిజనివాసమందిరంబునకుం జనియె నమ్మహర్షి వరులును యథాస్థానంబులకుం జనిరి నారదుండును యథాపూర్వకంబుగా లోక సంచారతత్పరుండై తిరుగుచుండె నని శౌనకున కగస్త్యుం డెఱిఁగించిన నతం డతని నవ్వలి కథావిధానం బెట్లని యడుగుటయును. 108

చ. సరసగుణాలయా ప్రణత • పామజరాట్పరిపాలనప్రియా
చిరకరుణామయా పతగ • శేఖరదివ్యహయా లసన్నయా
పరివృతఘోరకల్మషవి • పక్షచయా విబుధారితామయా
హరిహయముఖ్యనిర్జరగ • ణార్చితపాదసరోరుహద్వయా. 109

క. అంభోధికన్యకాకుచ, కుంభద్వయగంధసార ♦ కుంకుమపంకా
దంభామోదామోదిత, కుంభద్వోరంతరాళ ♦ శుభగుణశీలా 110

సుగంధివృత్తము.
కాళ హార కాళహార ♦ కౌముదీ పయస్సుధా
కాళనిమ్న గేందు తార ♦ కా శతార తారనీ
కాళకీర్తిసుప్రకాశ ♦ కామితార్థదాయకా
కేశవాచ్యుతాప్రమేయ ♦ కృష్ణ లోకనాయకా. 111

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వరకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్య
పుత్త్ర సకల సంస్కృతాంధ్రలక్షణకళా కౌశలాభిరామ
తిమ్మకవిసార్వభౌమప్రణీతం బైనసర్పపురక్షేత్ర
మాహాత్మ్యం బను పుణ్యచరిత్రంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీశారదాంబాయై నమః,

# సర్పపురమాహాత్మ్యము.

## ద్వితీయాశ్వాసము.

శ్రీ
లలనాభూలలనా
నీలామహిళాసనాథ • నిరుపమభూషా
లీలాకటాక్షవీక్షా
పాలితనతయోగిసర్ప • పత్తననాథా.

తే. అవధరింపు మగస్త్యసం • యమివరుండు
శౌనకున కిట్లనియె నట్లు • సకలదేశ
ములఁ జరించుచు నారద • మునివరేణ్యుఁ
డురుతరామోదహృదయుఁడై • యొక్కనాఁడు.

### నారదుండు సర్పపురము చేరుట.

చ. చని చని కాంచె సిద్ధసుర • చారణయక్షభుజంగకన్యకా
జనకుచకుంభసంభృతవి • శంకటసంకుమదైణనాభిసం
దనఘనసారసౌరభని • తాంతసుగంధివరోర్మిరామమున్
ఘనకనకప్రకీర్ణమణి • ధామము సర్పపురీలలామమున్.

సీ. వేదవేదాంతప్ర • వీణవిప్రకులంబు, పరమభాగవతవి • భ్రాజితంబు
దీపితనవరత్న • గోపురప్రకరంబు, పరమపుణ్యాంగనా • సంవృతంబు
పల్లవఫలపుష్ప • బంధురోద్యానంబు, పావనానంతస • రోవరంబు
దివ్యదేవాగార • దేదీప్యమానంబు, ధర్మనిర్మితహర్మ్య • భాసురంబు
తే. భూరిగారుత్మతద్వార • తోరణంబు, గురుతరానర్ఘ్యమాణిక్య • కుట్టిమంబు
లాలితోదగ్రహరినీల • జాలకంబు, పుణ్యనిలయంబు శ్రీసర్ప • పురవరంబు.

వ. అప్పట్టణంబు ప్రవేశించి యం దొకరాత్రి వసియించి మఱునాఁడు ప్రభాత సమయంబున లేచి. 5

## నారదుం డొకకొలనియందు మునింగి స్త్రీయగుట.

క. బృందారకముని వంద్యా, వందన మొనరింపఁ గోరి • వరజలములకై
యందందు వెదకుచుండెను, మందానందమున నంత • మహిమ దలిర్పన్. 6

తే. అతనిగర్వం బడంగింప • నాత్మఁ దలఁచి, యచట నద్భుతచేష్టితుం • డైనహరి మ
నోహరంబుగ నొక్కపె • న్గొలను నరగఁ, గల్పితముచేసి నాశ్చర్య • కరముగాఁగ.

వ. అది యమందపిచుమంద మందార కుంద చందన సాల రసాల హింతాల తమాల మాలతీ పనస ఘనసారకదళీ కదంబ జంబు జంబీర పున్నాగ నాగరంగాశ్వత్థామలక ప్రముఖానేకానోక హాకీర్ణ తట తలవనాంతరాళ సమగ్ర విపుల ఫలకిసలయాహారలీలా విహారమాణహారిహారీత కీర శారి పారావృత పరభృత ప్రభృతివివిధ గరుద్రథరాజరాజి కూజిత భ్రాజితంబును, మందానిల సముద్ధూత వీచికాబిందు సందోహ సమాకీర్ణంబును, ప్రఫుల్లహల్ల కేందీవరకుముద కువలయ విమలకమలాస్తోక మరందపానానందితేందిందిర బృందమందమధుర ఝుంకారనినాద మేదురంబును, హంసకారండవక్రౌంచ బకచక్రవాకాదికోష్ట్యల విహంగరాజివిరాజితంబును, ప్రసూనరేణు సంపర్కారుణాంభఃపూరసుశీతలంబును, నిరంతర దివ్యసుగంధబంధురంబును, మత్స్యకచ్ఛపశిలీధురీకుళీరముఖాశేషాంభశ్చరకుల సంకులంబును, పాంథలోకశ్రమాపనోదక విమలోదక పరిపూరితంబును, సకలజన మనోహరంబును నగునక్కాసారంబు గనుంగొని నారదుం డత్యంతాద్భుతస్వాంతుం డగుచుఁ దత్తీరంబున వీణాకమండలువులు వెట్టి జలావగాహనార్థం బక్కొలంకుసొచ్చి మునుంగుచుం దేలుచుఁగొంతతడవు విహరించియంత.

సీ. కోదనుతుమ్మెదదిమ్ము • నదలించు పెన్నెఱుల్, కెందమ్మివిరులనేల్ • కేలుగవయు
జక్కవకవ మొల్ల • సములాడు వసుగుబ్బ,లలఁతి చీమలబారుఁ • గలఁచు నారుఁ
బున్నమ రేకోని • వెన్నుముద్దుమొగంబుఁ, బగడాల నళికించు • తొగరుమోవి
కలువ రేకులసొగ • గెలుచువాల్గన్నులుఁ, బొన్నక్రొన్ననఁ గేరు • పొక్కిలియును

తే. జికిలిక్రొమ్మించుటద్దంబుఁ • జిన్నవుచ్చు, తళుకుఁజెక్కులు మొల్లమొ • గ్గలహారంగుఁ
దెగడుపలువాల్పుఁ దిన్నెల • నగుపిఱుఁదులుఁ, గలిగియబ్రంపు జెఱరాద • కలికి యయ్యె.

తే. ఏమి చెప్పెదు సహజల • క్ష్మీకమహిమ, దొంటెఁగి వాక్ప్రియ్య జగములు • చెప్పఁ డోపు
న్భ్రమముగ నారదున కప్పు • డాఁదురాపు, వచ్చె నద్దేవవిభుప్రభా • వంబువలన.

తే. తనదుపూర్వప్రకారము • తరుణిఁ బొంది, తనకు స్త్రీరూప మెల్లను • దగ్గి యట కేఁగఁ
దలఁచుకొని యంతఁ దత్పుర • స్థలముఁ జేరెఁ, బరియు నా పొంపు గలిమముఁ • బరఁగఁ దెలుపుచు.

## నారదుఁడు స్త్రీయై సుదతి నాఁబరఁగి తనకు భర్తను వెదకికొనుట.

తే. దైవవశమున నట్లయి • తమి దలిర్ప, సుదతి యను పేరు గల్గి యా • సుదతి మహిఁ
దగినపురుషునిఁ జక్కని • సొగసుకాని, వెదకికొనుచు నరుగఁ దన • ప్రసవమునను. 12

సీ. కరకంకణంబులు • గల్లుగల్లని మ్రోయఁ, బదములఁ దందియల్ • రొద సేయఁగాఁ
గాంచికాఘంటికా • ఘణఘణధ్వను లొప్ప, మణిహారములు రొమ్ముపై • మెఱసి పరఁగఁ
దాటంకములు తలుకు • తళుకునఁ జెక్కులఁ బర్వఁ, గ్రొమ్ముడి బిగువునఁ • గుసుమ సరముఁ
గులుకుగుబ్బలు పైఁట • వెలసి బింబిసలాడ, నలఁతి చెమ్మట చేత • నంకురింప

తే. నారకేయూరకటకర • త్నాంగుళీయ, కారవమ్ములు తద్దయు • హాయి పూనఁ
గదిసి దిక్కులఁ బంచుచుఁ • గొమ్మ కాంచఁ, దనిఁ బరింపుచుచుండెను • ప్వననగరున. 13

తే. మేఘమధ్యంబునందుఁ గ్రొ • మ్మెఱుఁగుదారి
వింతరాణింప నటుఁ బరి • యించుచుండె
నద్విధమ్మున నవ్వన • జాయతాక్షి
మెలఁగుచో శేఖ దొలఁగొంత • మించుచుండె. 14

## ——•నికుంద రాజచరిత్రము.•——

తే. అంత నామార్యరామాధ్వభ్రం • దైవలీల, బాహుపాత్రింద గ్రంథకీర్తి • బాహుబాగ్ర
గణ్యపుత్త్రింద నిమ్మల • భూర్యభుని ని,కుందుఁ దనిరూఢుపరపాల • కుంజరుండు. 15

ఉ. భూమిఁ దురగ్రతేజమున • భూవరభృందము విలాసలీల నై
శ్యానరుఁ దుగ్రరూపమున • దానవుఁ డాతతకీర్తిచే మహా
సేనుఁ దదగ్రవీర్యమున • శేషుఁడు వాగ్విభవంబునన్ రమా
జాని కృపాగుణంబునఁ ద • పోవ్యధి విస్తులకాంతి వైఖరిన్. 16

సీ. తనవిశిష్టలముతో • మదనబాణంబునకు శ్రీ, రమణీనిభుఁడు మను • ప్రతిమగాఁగఁ
దనమందలాగ్రబ్రో • తోపావలంబున, కరిరాజతతి ధృతిన్ • త్యరముగాఁగఁ
దనకీర్తివర్తి • తరుణీలలామకు, బ్రహ్మాండములు రంగ • భవనములుగఁ
దనదానవిభ్రాంతి • ఘనఘనాఘనమున, కఖిలార్థులును జాతి • కాపులుగ

తే. నలరె రఘువర భృగువర • నల దిలీప, సగర పురుకుత్స శిబి హరి • శ్చంద్ర నహుష
భరత శశిబిందు విధకుధ • ప్రాభవృందము, నజువిదుండు నికుండభూ • నాయకుండు. 17

తే. అష్టమహిషీమణి శంద్రి • యట్లు ప్రజలఁ, బ్రోదిసేయుచు నష్టత్రి • భోగలీలఁ
దీపరాపట్టణంబు నం • ప్రీతిఁ గొడ, సేవ్య దైవాళి నెమ్మది • నేలుచుండె. 18

సీ. వేదవేద్యుండు నం • తిమాధవస్వామి, దలఁగ శేషపురమున • నిలిచియుండె
విబుధానుకసంపత్రి • తిష్ఠితుండై కుక్కు, టేశ్వరుఁ డేపీట • నిరవుకొనియెఁ
బ్రాభవరాష్ట్రాదశ • పీఠంబులకుఁ బెద్ద, పురుహూతికాంబ యే • పోల్కి వెలసెఁ
బరమపావన మైన • పాదగయాక్షేత్ర, మే రాజధానియం • దేపుమీఱె
తే. పితృకాశీవప్రయాగాద్య • శేషదివ్య, తీర్థరాజంబులట్ల పవ్రి • తిష్ఠఁ గాంచె
నేమహాపట్టణం బది • యొప్పు నలరు, భువనసారంబు పీఠికా • పురవరంబు. 19

సీ. వివిధశాస్త్రపురాణ • వేదవేదాంతసం, విదులయి వెలసిన • విప్రవరులు
హయమతంగజశాస్త్ర • గారోహణాక్రియా, ప్రౌఢి గాంచినమేటి • బాహుజులును
ధనధాన్యవిఖ్యాతి • దానవిద్యాఖ్యాన, పారీణులైనట్టి • యూరుజులును
బాఁడిపంటలచేత • భాగ్యసంపన్నులై, సుస్థితి నలరొందు • శూద్రజనులు
తే. మఱియుఁ గొదలేనికులములఁ • గొఱలి వఱలు, నితరవర్ణజనంబులు • నతిశయముగఁ
గలిగి యేప్రొద్దు శుభలీలఁ • జెలఁగుచుండు, భూరివిభవంబు పీఠికా • పురవరంబు. 20

క. ఆనగరి కధీశ్వరుఁడై, పూనిక నిష్టోపభోగ • ములఁ దనియుచు ధా
త్రీనాథమణి నికుండుం, డానగరిపుకరణి శీవి • నలరుచు నుండెన్. 21

## శరద్వర్ణనము.

శా. అంతన్ భ్రాంతసరస్సముగ్రబిసనా • శాహారలీలాపరి
భ్రాంతానంతమరాళికానిచయము • న్రావ్యస్వనాకర్ణనా
క్రాంతాత్యంతకుతూహలోల్లసితభా • స్వచ్ఛాలిపాళీజన
స్వాంతం బై శరదాగమంబు దనరెన్ • సర్వంసహామండలిన్. 22

సీ. విమలపయోదపథం • బు దములు మింటఁ జరించె, కలమమంజరులెల్లఁ • దలలు వంచెఁ
గొలఁకుల నలినముల్ • గలువలు వికసించె, మదమరాళంబుల • రొదలు మించె
వృషభముల్ అంకెలు • వేయుచు చెదిరించె, శైవలినీతతుల్ • సన్నగించెఁ
[illegible] • [illegible] నాలించెఁ, బొసఁగఁ గ్రొవ్వలుదొరం • వులు నశించె

తే. విలసితంబుగఁ జైత్రుఁడు • విస్తరించె, సాంద్రచంద్రాతపంబు తే • జము వహించె
నధిపులను వెంటఁ దమి మది • సంతరించె, జనపతియు జైత్రయాత్ర • స్థిరము నందు. 23

## నిజుండరాజు మదవతి యున్న వనంబున కరిగి వేఁటాడుట.

వ. అనమయంబున నిక్షువాఁడు కందర్పసుందరుండును గదనశూరుండును శస్త్రవిద్యాప్రవీణుండును చతుర్దశవిద్యాపారీణుండును చతురుండును సంతతదానశౌండుండును సమగ్రలక్ష్మీకుండును సర్వాలంకారభూషితుండును సముద్రగంభీరుండును నగుని కుండ నరేంద్రచంద్రుండు మృగయావిహారలంపటస్వాంతుఁడై ఘనుఁడై తురగఖురపుటోద్ధూతవీథిధరావరాగం బంబరమాబంధుమండలంబు మాటుపడఁ జేయ ఋష్యశ్వరథద్విరదసంఘాతసంఘట్టనంబుల వసుంధరాభాగంబు సంచలింపఁ జతురంగబలాటోపతోమరభిండిపాలశరవాల ప్రముఖసాధనప్రకాశాలంబులు దూరమ్ముల మిణుమిట్లు గొలుప నమత్తంగతురంగహేషాఘోషంబులును గజబృంహితధ్వానంబులును కింకిణీటంకారవిరావంబులును రథాంగనిర్ఘరనినాదంబులును సుభటభటకటలోలాహలారావంబులును భేరీపటహకాహళనిస్వనంబులును దిగిభకర్ణపుటంబులం జెవుడుపడం జేయఁ గనకమయాందోళికారూఢుండై తరలి చని తద్వనాంతరంబు ప్రవేశించి యప్పుడు, 24

క. తమి మీఱఁ జారికోల్, శ్రమతురగము నెక్కి వారి • సైన్యము వదల
దుమికించి పరువుపైకయు, సమదంచితకేళి వెంటఁగొ • నమ జూచెనందున్. 25

ఆ. మృగయ నడవిఁ దూలి • మిగుల నగ్గలికాగ, సొరిదిఁ గూలె విసురుఁ • గోవ్రేటుదారుల
మృగకులంబు వెగడి • మెలఁగి బయలువెడలి ఘూ, కాంతమూలి వెంటఁ • గదియుటరయుట.

సీ. పందులఁ జెండుచు • పందులుగా మోది, దుప్పులఁ జోవిక • దునిమి త్రెవి
సారంగముల వీర • మారంగ నుగ్గాడి, శశములఁ బెదిరిచి • సముదయఁగొట్టి
కవఁదుల మన్నాడి • గరుడులఁ బారిగొని, రోదుల బలిదంపు • టేపు మాపి
తతిమి పెల్లనఁ గొంచ • గోతులఁ జక్కాడి, మనుఁబోతులను • పద • మదము సేసి
తే. కస్తురెల్లి వెమ్ముస్తుము • గారకోల్లఁ, బోలుగలఁ గోఁజ లాడియా • పులఁ గణగముల
మేటిగఁ జంపెఁ బరిగొని • వేఁటలాడి, చిత్త మిగుర్కొత్త నారాజ • శేఖరుండు. 27

ఉ. కొందఱు లేళ్ల దుప్పులను • గొందఱు కొందఱు మున్నఁ బిల్లలం
గొందఱు ఖడ్గకంబులను • గొందఱు వెబ్బులులన్ సివంగులం

కొందఱు కొండచొఱ్ఱెలను ◆ కొందఱు పందుల సేదుపందులన్
కొంద ఱఖండకోరములనుఁ ◆ గూల్చిరి బిట్టు కదంక మీఱఁగన్. 28

క. కుందేళ్లఁ గొండగోళ్లనుఁ, బందుల దుప్పులను లేడి ◆ పదువుల నిర్గం
ధంబులఁ బందులఁగ కుడి, బృందంబులు గూడి చంపెఁ ◆ బెల్లడలంగన్. 29

క. సేనాధిపు లాకొందఱు, శ్వానంబుల విడిచి రాజ ◆ సింహుఁడు మెచ్చన్
నానావిహంగోత్కరముల, పేనఁగఁ బరిమార్చి యార్చి ◆ చెలఁగిరి నెమ్మిన్. 30

## నికుందరాజు వనిం జనుచు సుదతిం గని వర్ణించుట.

సీ. అంతట మృగయావి ◆ హారంబుఁ జాలించి, వసుధాతలేంద్రుండు ◆ వలనుమీఱఁ
దత్తద్వామీకరో ◆ దర్శత్పరిష్కారన, మున్నతమేరుశృం ◆ గోపమంబు
వజ్రగోమేధిక ◆ వైడూర్యమరకత, హరినీలపుష్యరా ◆ గాబ్జరాగ
మౌక్తికప్రముఖాశ్మ ◆ మణిగణసములంకృ, తము నగుఘనరథం ◆ గమము డిగ్గి
తే. సూర్యసమతేజాలును మహా ◆ శూరు లనిల, వేగులును దివ్యభూషణా ◆ న్వితులునైన
వీరపురుషులతోఁ గూడి ◆ విపినవీథి, నెలమి దైవాఱ నందందు ◆ మెలఁగుచుండె. 31

సీ. హారీతశుకశారి ◆ కారవాక్రాంతంబు, పరభృతకూజిత ◆ భ్రాజితంబు
సరసగానకలాని ◆ ఝర్ఝరీమద్భ్రమరంబు, ప్రమదనృత్యన్మత్త ◆ బర్హిణంబు
నికటసరోహంస ◆ నిస్వనాకీర్ణంబు, సాంద్రపుష్పపరాగ ◆ సంకులంబు
ఫలభారకుసుమస్త ◆ బకలసమ్యాజంబు, మృదులమరందరఘు ◆ రీపరీత
తే. మతితరామోదమేదురా ◆ త్యంతశీత, లానిలకిశోరవారన ◆ మాదృతంబు
నైనయక్కాననంబు భూ ◆ జాని కపుడు, మోదమును గూర్చె గడితంపు ◆ సేదదీర్చి. 32

వ. అట్లు సంభావహం బగువన్వనంబున విహరించుచుం జని చని యొక్కచోట. 33

మ. కనియెన్ భూపకుమారమౌళి యొకతా ◆ శాచంద్రబింబాననం
గనకాంగిం గలకంఠకంఠిఁ గలికిం ◆ గస్తూరికాసౌరభం
గనదంభోజదళోపమాననయనన్ ◆ గంధేభకుంభస్థలిన్
ఘనసారాచ్ఛదరస్మితన్ ఘనకచం ◆ గాంతాజనగ్రామణిన్. 34

క. కని మెల్లన డాయం జని, వనజాయతనేత్రరూప ◆ వైభవములకున్
మనమున నద్భుత మొందుచు, జననాయకమౌళి దాని ◆ సౌరు నుతించెన్. 35

క. అద్దిర చీరయొయ్యారం, బద్దిరి జవ్వనపుహావములు • బహుముఖలతికా
ముద్దియలకు మానినికిల, ముద్దుగుమ్మలకుఁ గలదె • ముద్దుగోమలము. 36

చ. బలురతనంపుగోవ యని • పల్కెనుఁ దాపులు చిల్కు యుండెడి
న్నగుపుడుఁబసిండిబొమ్మ యని • కాంచినఁ బల్కులు శేర్చి యుండెదఁ గాం
చోలకరిమించుఁదీవ యని • తోఁచిన చిల్కుల గల్గి యుండెడి సీ
కలికి కడిందిజవ్వనము • కన్నులపండువ యయ్యె నద్దిరా. 37

సీ. చిన్నారిగోరువిల్లి • కెన్నెదనుమిడికున్న, మరునిబంగారు బొమ్మ చే • మంతిబంతి
తళుకుబంగరుబొమ్మ • తోలుకరికొమ్మియింపు, కులుకుమిటారి కై • కెన్నెలోటారు
తెలిముత్తియపుగోవ • పెలపెలనిమానికం, బలతికైకెన్నెలదిగ్గ • పల్కుఁజల్కు
కపురంపుబరణి చో • కృపునిల్వుటద్దంబు, జాదిగేదఁగిపువ్వు • తమ్మిపూలు
తే. నాఁగ గొనబారునిద్యోల్ల • నాఁగబాగు, నాగగంధర్వయక్షకి • న్నరవిలాస
గరుడఖచరాప్సరస్సిద్ధ • కామినులకుఁ, గలదె సరిసేయ మాఁదలోఁ • గమలముఖికి. 38

సీ. అలలు లేవెల విండ్లు • తిలపుష్ప ముత్పలు, దళములు ముగకాలు • తమ్మితెంపు
ముకురముల్ శ్రీకార • ముంబ దరంబు విశంబు, అద్దముల్ జక్కవ • లాకసంబు
భుజగంబు తరఁగలు • బొన్నపూ మదలంబు, పులినంబు అద్వైక్క • దళ మనంటి
కంబముల్ కాహాళుల్ • కద్యసంబులు తార, కలు పల్లవంబులు • కాంచనంబు
తే. కర్పూరము గూర్మి వరసిజ • గర్భుఁ డిట్లు, చేసెఁ గాఁబోలు విమ్ముద్దుఁ • జెలుపుఁబోఁడి
నట్లు గాకున్న నీభువ • నైకమోహ, నార్యుకాకార సైభవం • బడలఁ గలదె. 39

క. బంగారుబొమ్మ తెల్లఁగునఁ, బొంగారుచు మదికి నాసఁ • బొదలించెనుఁ బీ
శృంగారవతివిలాసం, బంగనాజుట్టంపురాణి • భావం గలదే 40

సీ. కరికుంభములతోడఁ • గలహంబు గావించి, మాళీతకుంస్థతో • మత్సరించి
శ్రీవ్యారపంక్తితోఁ • గోడుకక వాదించి, చకోరకుండలతోడఁ • బ్రతిఘటించి
గిరిశృంగములతోడ • మరలక రొమ్మదించి, బలుకొంగరాలతోఁ • బంతగించి
గజనిమ్మపండ్లతోఁ • గవగొని జగడించి, తమ్మిమొగ్గలతోడఁ • దారసించి
తే. ముద్దుజక్కవకవలతో • మొగ్గరించి, పొన్నకాయలతోఁ బగఁ • బుంద్రదగించి
యతితరం బైనచెలువున • నలరె నార, యబ్బురంబుగ దీనిద • స్తన్ములోయి. 41

సీ. కనకకుంభముతెంత • కాఁకచేఁ గెరఁగిన, దరము లేతెలుఁగున • మొనయుచున్నఁ
గరటికే తెంతనం • కరగా పొలంగినఁ, గమఁజక్కలయు తెంత • యమునకుచున్న

భుజగంబు కేరీతిఁ • బారద యూని పారలిన, మృగకులాధిపుఁ డెంత • తొంగిరిపడినఁ
గలికి కేం క్లింతరుం • కారంబుయాచిన, విూ తెంతపాల పెక్కు • మిట్టిపడిన
తే. నార యిుక్కొమ్మకుపకంధ • కోయకర్ణ
కోమువల్లివలెన్నకి • కోజవయన
మూల పెదుకొని యిుకొంత • గెలవఁగలవె
మదనికొంబుభృమలికి యది • య్యరిదికలికి. 42

వ. అని కొనియాడుచున్న నమయంబున. 43

## మదవతి నికుండరాజుం గని వలచి వర్ణించుట.

క. రాజానన గనుఁగొని యెవి, రాజన్యశిఖామణాభి • రామశరీరున్
రాజకుమారున్ జితమర, రాజకుమారేంద్రు రాజ • రాజకుమారున్. 44

క. వనజాతనయన యటువలెఁ, గనుఁగొని యెనకేనివలపు • గడలుకొనఁగ నా
తని చెలువమునకుఁ దన్మయుఁ, దనమదిలో నద్భుతంబు • దనరాగంగన్. 45

క. కంతుఁడో మఘునమంతుండో న, సంతుఁడో నలకూబరుండో • జలజాహితుఁడో
సంతన మరెయ్యొ నహో యి, క్కాంతాజనమోహనాంగుఁ • గనుఁగొన్నంతన్. 46

సీ. దరములఁ దఱుమని • ద్దంపుఁ గుత్తుకవాఁడు, హరినీలముల కేలు • కురులవాఁడు,
గజతుండముల మించు • భుజదండములవాఁడు, గురుకవాటముఁ బోలు • నురమువాఁడు
చిగురుటాకుల పెన్ను • తొగరువాతెరవాఁడు, గర్భిబింగము గెల్పు • గాసువాఁడు
తమ్మికేకులఁ బోలు • జిమ్ముకన్గవవాఁడు, మినుకుబంగరుఁ గేరు • మేనివాఁడు
తే. జాతిమగజాలఁ దెగడునల్ • నాల్వవాఁడు, చికిలికొమ్మించుటద్దంబుఁ • జిన్నపొచ్చు
వెక్కుఁ గవవాఁడు బిర యీ • క్షితివరుండ, టంచునాతనివాయగం • బెంచుచుండె.

క. అల్లు దాన్నపతనయని సై, జపలేక్షణాపై మరుండు • దమకుమశరముల్
శపథం బూని పారింబోరి, విపరీతముగాఁగఁ జేసి • వివశులఁ జేసెన్. 48

## నికుండరాజు మదవతిం దనపురికిఁ గొనిపోవుట.

వ. అప్పు దప్పుడమిఱేఁ డప్పేడియుం గనుంగొని యిట్లనియె. 49

ఉ. ఎక్కడిదాన పేవు కమ • లేక్షణ నీవు వసించునిక్కన
ట్టెక్కడ నీమనోరమణుఁ • డెవ్వఁడు నీతలిదండ్రు లెవ్వరీ

చక్కఁదనాలవాహిని • రాయంచల గేరడము సేయ గన్గొనఁగా
చక్కనె దిక్కుఁడను విడుము • యుండఁగఁ గాంగ సేయు సౌర్యుఁడా. 50

సీ. అనిన సవ్యాన యా • సంగనారావమం, తర్కుయుఁ గాన్చాడి • తన్వదేహా
లతికయు విన్నర • లజ్జావిమోచిత, సజ్జనయు నై మహీ • నాథు తారెఁ
గనఁగంటిమాపుఁ • గనుఁగొంచు నెంతయు, సౌర్యంబున మించి • సాదరంబు
గానకోర్కె నాయింక • కోమమ నాదల వాంచి, రమ్ముక్కంత మాటాడ • కూరకుండె
తే. నీతరాగుండు తన్వంగి • విదుఁడు విర్వలి, హాంసు నను నాదమఁ బ్రశ్న • నాలి రాగ
కామకల్పాధికత్వముల్ • గలిగి యుండె, నహహ దైవకృతం బెన్న • నద్భుతంబు. 51

వ. అని యుగస్తుతిందు నెండిరయు కోమలిన కిన్నవిము వ ల్లరియాంగణంబు కాంగనారత్నంబు
ముదమవిశ్వాలమూనన యుగు చెలింగి తామను మనసావిష్టుం డై స్వరూపంబు దాని
కిన్నవిదు. 52

తే. వనజముఖి నీవు కన్యక • వసుమ నుదిని
దోఁచు మున్నది యూవ న • ద్యుత మీదు
రూప మిటు వన్నెకింపు మా • రూపనాంచ
సఫల మగుఁ గాత్మ నీయుల • జవ్వనంబు. 53

సీ. కలహంస గామిని • కరటికుంభస్తని, కర్పూరగంధినాసి • కంబుకంఠి
కలకంఠకలవాణి • కామాళి కాముంబు, కప్లారదళనాసి • కమలవదన
కాసారవిభనాభి • కంతిరవమధ్య, కనకకోరకనాస • కైరవాక్షి
కస్తూరికాగంధి • కల్పవరరత్నాగ్ర, కార్ముకభ్రూవల్లి • కాంచనాంగి
తే. కదళికాస్తంభయుగళోరు • కాంచనయుగళ, కల్పభూజాతనవలతా • కలితబాహు
కాలకీయూరవికార • భువనమోహ, కామినీమణి నను నేలుఁ • గరుణ మెఱసి. 54

క. కొమ్మా నెమ్మది నాతో, రమ్మా మాపురికి సకల • రాజ్యంబును నీ
సొమ్ముగఁ జేసెద ననుఁ జే, కొమ్మా మురసేలి సేలు • కొమ్మా నెమ్మిన్. 55

తే. అనుచు నజ్ఞానిమొదటి మాట • లాలకించి
మిక్కిలి టూని యమ్మల • మిన్న కన్న.
నన్నుల నలంతినవ్వుల • నువ్వు తేలఁగు
నెన్న దైవాఱ పెటిగించి • మిన్నకుండె. 56

వ. అప్పు డమ్మహీశలవల్లభుండు దానికరంబు పట్టుకొని సుఖాసనంబునం గూర్చుండం
జేసి యమందానందకందళితహృదయారవిందుం డగుచు వరూథినీపరివృతుం డై దివ్య
తూర్యఘోషంబులు సెలంగ నిజపట్టణంబు ప్రవేశించి. 57

## నికుండుఁడు సుదతితో నిష్టోపభోగము లనుభవించుట.

తే. అంత నంతగిపురంబున ♦ కరిగి దివ్య
మందిరంబున నవ్వధూ ♦ మణిని నిలిపి
యిందుముఖిఁ గూడుకొన నెపు ♦ డెప్పు డంచు
సురతరామోదహృదయుఁ డై ♦ యుండె నంత. 58

సీ. తరణి పశ్చిమసము ♦ ద్రప్రాంతమునఁ గ్రుంకె, గడిశంపుసాంధ్యరా ♦ గంబు పర్వెఁ
గటికిచీఁకటులు ది ♦ క్తటముల గిఱికొనెఁ, దార లంబరవీథి ♦ దళముకొనియెఁ
గొలఁకులఁ దొగలును ♦ గలువలు వికసించె, జలజాతవిసరముల్ ♦ దలలు వాంచెఁ
గుముదబంధుఁడు తూర్పు ♦ గుబ్బలి నుదయించెఁ, గోకదంపతు లార్తిఁ ♦ గూరి పఱచెఁ
తే. జెలఁగి బలితంపుఁబండువె ♦ న్నెలలు గాసె, విటవిటీజను లెనలేని ♦ వేడ్క తోడఁ
దవిలి విహరింపఁ జాగి రు ♦ ద్దామలీల, నఖిలజంతుసుఖావహం ♦ బయ్యె నపుడు. 59

సీ. పవడంపుఁగోళ్లచ ♦ ప్పరపుమంచము హంస, తూలిక నించిన ♦ పూలపఱుపు
ప్రక్కదిం డ్లలఁతిపాళ్లం ♦ బట్టుతలాడ మా, నికపుఁగీల్బొమ్మలు ♦ నిలువుటద్ద
ములు తావిసురటీలు ♦ ముకమాలుచందువా, మేలిముత్యాలజా ♦ లీలు పసిఁడి
దివ్వెగంబములు కొప్పిం ♦ జవ్వాజివంకిణీ, లడపంబు గందంపు ♦ గుడిక లగరు
తే. కరపటంబులు కస్తురి ♦ బరణి తమ్మ
పడగ యత్తరుకుప్పెలు ♦ పైఁడిగద్దె
వీటికాపేటికలును బ ♦ న్నీటిగిండ్లుఁ
గలిగి వెలుఁగొందు కేళికా ♦ గారమునను. 60

క. కాంతారత్నముతో భూ, కాంతాగ్రేసరుఁడు ప్రేమ ♦ గడలుకొనంగాఁ
గంతుక్రీడావైభవ, సంతుష్టస్వాంతుఁ డగుచు ♦ సరవిఁ జెలంగెన్. 61

వ. మఱియును. 62

తే. రత్నశయ్యావితానవి ♦ రాజమాన
మందిరంబుల మణికుట్టి ♦ మస్థలములఁ

బుష్పవనములఁ బ్రాసాద ♦ ములఁ గడంక
నవిరయును దాను గ్రీడించు ♦ చున్నయంత. 63

క. ఆ కోడలఁ జెలియఁ గూరిమి, మీఱఁగ సుఖలీల నట్లు ♦ మెలఁగఁగ వరుసన్
నూఱుగురు సుతులు బుట్టిరి, తొఱనిగడితంపుఁగడిమిఁ ♦ దనరెడుబలిమిన్. 64

## సుదతిమగఁడును గొడుకులును యుద్ధములోఁ జచ్చుట.

వ. వా రందఱు నతితరసత్త్వసంపన్నులు నఖండవీరపరాక్రములు నపరిమితతేజోవిరాజితులు నభినవయౌవనారంభులు నశేషశస్త్రవిద్యావిశారదులు నై ప్రవర్తించుచున్న సమయంబున నొక్కనాఁడు. 65

సీ. అపరాబ్ధితీరంబు ♦ నందు రిపుంజయుఁ, డనురాజు దనరు న ♦ య్యర్థనామ
కుఁడు తదాత్మజులు ము ♦ గ్గురు పరంతప పరా, స్కందులు పరవిశో ♦ షముఁ డనంగ
వెలయుదు రమ్మహా ♦ వీరవర్యులు ప్రాక్ప, యోధిజిగీషఁ జ ♦ మూరుగణస
మేతులై వచ్చిన ♦ మీపధాత్రీభాగ, మున దండు విడియించి ♦ మొనయుటయును వి
తే. కుండనరపతి నిజపుత్త్రి ♦ కులును దాను, జేర్చి చతురంగబలసము ♦ పేతుఁ డగుచుఁ
దరలి మొనకట్టి ఘోరయు ♦ ద్ధంబుచేసె, నప్పు డుభయబలంబులు ♦ ననికిఁ దొడరి.

క. పరశు గదా పట్టిస ము, ద్గర తోమర భిందిపాల ♦ కౌక్షేయశర
చ్ఛురికాది సాధనంబులఁ, గర మరుదుగ భటులు దుమురు ♦ గావించి రొగిన్. 67

క. పృథుబలసంయుతులు జగ, త్ప్రథితమహాయుధులు ఘోర ♦ గర్వోద్ధతులుం
బ్రథనజయదర్పితులు నగు, రథికులు పోరాడి రధిక ♦ రభసం బెసఁగన్. 68

తే. చిత్రవైఖరి నిశితకౌ ♦ క్షేయకములు, పెఱికి జవఘోటకంబులఁ ♦ బఱపి బిట్టు
నఱకు లాడిరి రాహుత్తు ♦ లుఱక నిబిడ, రక్తధారాప్రవాహం బు ♦ రవడిఁ బర్వ.

క. గిరులును గిరులును దాఁకిన, కరణిన్ మదవారణములఁ ♦ గదనంబునకుం
బురికొల్పి వేటులాడిరి, కరివాహకు లపు డఖర్వ ♦ గర్వోద్ధతు లై. 70

వ. మఱియుం దురగఖురపుటాంచలోద్ధూతస్ఫీతధరాపరాగరింఛోళి చ్ఛాదితారుణాంశుమండలం బగునబ్బంధనంబు భూరిభేరీపటహనిస్సాణకాహళారవంబువలనను వీరభటోత్కటసింహనాదంబువలనను నిష్ఠురధనుష్టంకారంబువలనను మదోన్నిద్రభద్రదంతావళబృంహితంబువలనను సముత్తుంగతురంగహేషారవంబువలనను ననంఖ్యాశంఖనాదంబువలనను నభంగళతాంగనిర్ఘోషంబువలనను గ్రిందుకొని రోదోంతరాళంబు బధిరీకృతం

బె యుండెడి నందు ఘోరంబుగఁ బో రొనరించి కరితురగవీరభటనికాయంబులు కాయంబులం బాసి పడియున్న సంగరాంగణంబు పుష్పితపలాశారణ్యంబు తెఱంగునం బొలిచె రక్తధారాప్రవాహంబు లప్పాంగి యంబునిధికిం జాగి పాఱె నప్పుడు. 71

తే. రాజు లెదిరించి ఘనసమ ♦ రాజిరమున
నందఱును మృగ్గుటయు నికుం ♦ డాధిపతియుఁ
దారపిలి బిట్టు ఘోరయు ♦ ద్ధంబుచేసి
కొడుకుఁగుజ్జులతోఁ గూడి ♦ పుడమిఁ గూలె. 72

## చచ్చినమగనినిగుఱించియుఁ గొడుకులగుఱించియు సుదతి యేడ్చుట.

ఉ. అంత నికుండమానవధ ♦ రాగ్రణిచేడియ తత్ప్రకార మా
ద్యంతము వీనుల న్విని ర ♦ యంబున నాహవభూమి కెంతయు
న్వంత దలిర్ప నేఁగి కద ♦ నస్థలిఁ ద్రెళ్లినప్రాణనాయకుం
బంతిఁగఁ గూలియున్నసుత ♦ వర్గముఁ గన్గొని శోకమగ్న యై. 73.

క. హానాథ హామనోహర, హానిరుపమధర్మశీల ♦ యమితవిభోగా
హానరపాలశిఖామణి, దీనుని క్రియ నిట్లు ద్రెళ్లి ♦ తే కదనోర్విన్. 74.

తే. అమలమణిమయభర్మహ ♦ ర్మ్యాంతరమునఁ, దతమృదులహంసతూలికా ♦ తల్పమున సు
ఖించునీయొడ లీరణ♦క్షితిని బొరలు, చున్న దిపు డేమి సేయుదుఁ♦జెన్ను దఱిఁగి.75.

వ. అని కుమారవర్గంబు గనుంగొని పయింబడి ముంగురులు సెదరఁ గరంబుల నొదల మోఁదుకొనుచు నెలుం గెత్తి హాబిడ్డలారా యిట్టిఘోరదురవస్థం బొందితిరే యని వెక్కి వెక్కి యేడ్చుచుఁ బుడమిం బడి పొరలాడుచు నుస్సురనుచు నుమ్మలించుచు సొమ్మగొనుచు ధూళిధూసరశరీర యై పెద్దయుండడవు దుగిఖించి బడలి యడలుచు క్షుత్పిపాసాపరవశ యై యేమియుం దోఁపక వనంబునఁ ద్రిమ్మరుచున్నసమయంబున. 76

## సుదతి యాఁకలిగొని మామిడిపండు గోయంబూనిన నది యెట్లును నందకుండుట.

తే. సౌకుమార్యంబుఁ దేజంబు సౌష్ఠవంబు, సౌరభంబును గల్గి యా
నలుయ నొకచూతఫల మందుఁ♦గలుగఁజేసె, హరి యదియు నట్టు లాఁకటఁ♦దిరిగి తిరిగి,

క. చేరువ నమ్మామిడిపం, డారూఢిగఁ గొమ్మ నుండు ♦ నందినయటులే
తోరముగఁ గానిపించినఁ, గోరికఁ జే సాఁచి యందుఁ ♦ గొనఁబోవుటయున్ 78

తే. ఫల మొకించుక యెడఁ గనం ♦ బడి కరమున, కంద కుండిన నే నిక్కి ♦ యవ్వధూటి
కొక్కి నప్పుడు వెండియుఁ ♦ గోయఁబోవ, నటులె యెడఁ బాపి కేలికి ♦ నంద దయ్యె.

వ. అప్పు డప్పొలఁతి నితాంతజఠరానలసంతప్తసకలావయవ యగుచు సమీపంబునం
బడియున్న పుత్త్రికను నొక్కనిం దెచ్చి వైచి యెక్కి యందుకొనం బోయినఁ దత్ఫలం
బందక యంతరంబు గలిగి యుండె నట్లు క్రమక్రమంబునఁ బుత్త్రికశతంబు సోపానపద్ధ
తిఁ గావించి కోయంబోవుచున్న నది యొప్పటియట్ల యందకున్న నత్యంతదీనానన యై
కన్నుల నశ్రుకణంబు లురల నేమియుం దోఁపక చీకాకుపడి ఫలం బెగదిగం
జూచుచున్న సమయంబున. 80

## విష్ణువు వృద్ధవిప్రుఁడై వచ్చి సుదతికి మేలుచేసి యంతర్హితుం డగుట.

సీ. చినిఁగినకీర్కావి ♦ చిన్నదోవతియును, దట్టంపుఁదెలిజన్ని ♦ దములగుంపు
రదనహీనవిశాల ♦ వదనగహ్వరమును, రహిమించుదండంబు ♦ రాగిచెంబు
దళముగా నరసిన ♦ తలయు గడ్డంబును, జెప్పులు దావళి ♦ దుప్పటియును
మడతలఁ దేఱుచా ♦ మనిచాయనెమ్మేను, మందయానము జప ♦ మాలికయును
తే. గొనబుమీఱెడుగోపీచం ♦ దనమ్ము దూర్ధ్వ, పుండ్రమును గల్గి యప్పుడు ♦ భూసురోత్త
మాకృతి ధరించి చెచ్చెర ♦ నచ్చెరువుగ, వచ్చె నచ్చటి కిందిరా ♦ వల్లభుండు. 81

క. చనుదెంచి యశ్రుముఖియును, ఘనశోకాన్వితయు క్షుద్వి ♦ కారార్తయు నై
వనిఁ ద్రిమ్మరునమ్మానినిఁ, గని యావృద్ధద్విజుండు ♦ కరుణం బలికెన్. 82

క. ఏమిటి కేడ్చెద వివ్వన, భూమిం ద్రిమ్మరుచు ముగుద ♦ పొలఁతీ మూలం
బేమి యిటు లార్తి నడలఁగ, నీమదిఁ గలవగపుతెఱఁగు ♦ నిక్కము చెపుమా. 83

తే. అనుడు సతి పల్కె నీ వెందు ♦ నరుగఁగలవొ, పొమ్ము నాతోడ నీ కేల ♦ భూసురేంద్ర
యని తిరస్కారముగ వచిం ♦ చిన నతండు, హితవచోరాశి వెండియు ♦ నిట్టు లనియె.

తే. వనిత యిటు లొక్కతెవు నీవు ♦ వనములోన, నలమటించుచుఁ దిరుగుట ♦ యరసిచూచి
తెలిసికొని పోవు టుచితరీ ♦ తిగఁ దలంచి, వచ్చితి నెఱుంగఁ జెప్పు నీ ♦ వర్తనంబు.

సీ. అనవుడు నచ్చాన ♦ యతని కిట్లని పల్కె, విను భూసురేంద్ర నా ♦ విన్నపంబు
సూర్యోపమానతే ♦ జోనిధి యైనని, కుండధాత్రీనాథ ♦ కుంజరునకు

భార్య నై బహుభోగ ♦ భాగ్యంబు లారూఢి, ననుభవించుచు మనో ♦ జాకృతులును
శస్త్రాస్త్రవిద్యాధి ♦ శారదు లగుసూర్య, రాత్మజులను గాంచి ♦ యతిశరప్ర
తే. హర్షమునఁ గ్రాలుచో నిప్పు ♦ డాహవాంగ
ణమున మగఁడును గొడుకులు ♦ విమతవరుల
చేత హతు లైనఁ దద్వియో ♦ గాతతార్తి
దుఃఖమున నిందుఁ దిరిగెద ♦ దోసఁగు లెసఁగ. 86

తే. అంతకంటెను ఘనతరం ♦ బగుక్షుధార్తిఁ, దివిరి వనియెల్ల నెమకుచుఁ ♦ దిరిగితిరిగి
యక్కజంబుగఁ గొమ్మపై ♦ నొక్కమావి, పండు గనుఁగొంటిఁ గన్నుల ♦ పండువుగను.

క. ఆపండు గోయఁబోయిన, నేపగిదిఁ దొరకకున్న ♦ నెస ఱొదవనిసం
తాపమున బడలుచుండితిఁ, దాపసవర నాయవస్థ ♦ దైవం బెఱుఁగున్. 88
వ. అనిన నాద్విజపుంగవుం డంగనామణి కిట్లనియె. 89

తే. పతితనూజవియోగార్తి ♦ బడలుచుండి, యతితరం బైనక్షుద్బాధ ♦ వడలుచుండి
యశుచితో నుండి పండు గో ♦ యంగఁ జనిన, నబ్బునే బేల యిత్తెఱఁ ♦ గర్హ మగునె.

తే. సరసి కేతెంచి యందుల ♦ స్నాన మాడి, నిర్మలస్వాంత వై యున్న ♦ నీకు నపుడె
సకలదుఃఖాపహారి యా ♦ సత్ఫలంబు, కరతలాగత మగుఁజుమ్ము ♦ కమలవదన. 91
వ. అనిన నమ్మగువ యిట్లనియె. 92

క. దీనజనావన కరుణాం, భోనిధి నాతండ్రి నీకుఁ ♦ బుత్త్రిని నన్నీ
మానినియాఁకట బడలం, గా నీయక వేగ ప్రోదిఁ ♦ గావింపఁగదే. 93

తే. అనఘ స్నానంబువలన న ♦ య్యబ్బురంపు, ఫలము చేతికి నెట్లు రాఁ ♦ గలదు పుణ్య
సరసి యెచ్చోట నున్నది ♦ సరగ నాకుఁ, దెలుపవే యని మ్రొక్కి ప్రా ♦ ర్థించుటయును.

ఆ. బ్రాహ్మణుండు పలికెఁ ♦ బరమదయాళుఁడై, ముగుద యనతిదూర ♦ మున సమగ్ర
నిర్మలోదకముల ♦ నెరయుచు నొకకమ, లాకరంబు లీల ♦ వలరుచుండు. 95

తే. కుముదకహ్లారకువలయ ♦ కోకనదస, రోరుహేందీవరాకీర్ణ ♦ మై రణన్మ
దాళిసంకీర్ణమై క్రౌంచ ♦ హంసకోక, కంకులంబయి నెఱి నక్కొ ♦ లంకు దనరు. 96

సీ. కుంద చందన పిచు ♦ మంద వందక వట, మందార తిందుక ♦ సిందువార
గాల వాంకోల త ♦ క్కోల తమాల హిం, తాల తాల రసాల ♦ సాల తూల

కురువక మరువక • సరళ క్రముక పూర, కరవీర ఖదిరామ్ల • కా కరీర
సారంగ లికుచ ఖ • ర్జూర జంబీర హ, రీతకీ కేతకీ • మాతులుంగ
తే. పనస ఘనసార కదళికా • ప్రముఖవివిధ, ఫలకుసుమగుచ్ఛకిసలయ • భరనమత్ప్రి
కృష్టభూజాతజాల్మప • కీర్ణ మగుచు, వఱలుఁ దత్తీరమున నొక్క • వనము తరుణి.
మ. సరసీనిర్మలనీరబిందుకణముల్ • సమ్యగ్గతిం బూని వి
స్ఫారదారామలతాంతసౌరభరజశ్శ్రీ • పుంజంబుఁ గైకొంచు ని
ర్భరమందానిలశాబకప్రకరముల్ • పల్మాఱు నక్కోనలోఁ
దిరుగుం బాంథజనశ్రమాపహరణో • ద్వృత్తిం బ్రకాశించుచున్. 98

తే. తరుణి నీ వచ్చటికి నేఁగి • తత్తటాక, నీరముల స్నాన మొనరింప • నీకు ఫలము
చేతి కబ్బును బొమ్మంచుఁ • బ్రీతిఁ జెప్పి, యంత నంతర్హితుం డయ్యె • నాద్విజుండు. 99

వ. అని కుంభసంభవుండు శౌనకమునీంద్రునకుం జెప్పిన నతం డతని నవ్వలికథావిధానం
బెట్లని యడుగుటయును. 100

శా. పారావారవిహార హార హిమరు • క్స్ఫాటీర డిండీర మం
దార క్షీర తుషార పారద మరు • ద్దంతేభ తారా సుధా
పూ రేందూపల హీర సార శరదం • భో దాభ్రగంగాసదృ
గ్గౌరస్ఫారయశఃప్రసార హితసం • ఖ్యావత్కులోద్ధారకా. 101

క. శంఖార్బుదసంఖ్యాహిత, పుంఖప్రాణాపహరణ • భూరిరణాంచ
చ్ఛంఖగదాచక్రాయుధ, కంఖాణీకృతవరిష్ఠ • గరుడశ్రేష్ఠా. 102

మాలిని. కథితశుభచరిత్రా • కంజమిత్రాబ్జనేత్రా
మథితఖలసమాజా • మండితాఖండతేజా
పృథులగుణవిహారా • కృత్తమత్తారివీరా
ప్రథనవిగతశంకా • పక్షిరాజోజ్జ్వలాంకా. 103

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్షనిరీక్షణ సంలబ్ధసరసకవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్రి
సకల సంస్కృతాంధ్రలక్షణ కళాకౌశ లాభిరామ
తిమ్మకవిసార్వభౌమప్రణీతం బైనసర్పపురక్షేత్ర
మాహాత్మ్యం బనుపుణ్యచరిత్రంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీశారదాంబాయై నమః.

# సర్పపురమాహాత్మ్యము.

## తృతీయాశ్వాసము.

శ్రీ రుచిరగుణాభరణా
నారదమునివినుతచరణ ♦ నతజనశరణా
ఘోరాంహస్సంహరణా
భూరిజగద్భరణ సర్ప ♦ పురవరశరణా.

వ. అవధరింపుము శౌనకమహామునీంద్రున కగస్త్యుం డిట్లని చెప్పం దొడంగె నట్లయ్యాగంతుకాంగనారత్నంబు విప్రవాక్యప్రకారంబున నక్కాసారతీరంబు చేరి తజ్జలంబుల నవగాహనంబు చేసి. 2

### స్త్రీరూపమును విడిచి నారదుండు నిజపూర్వవృత్తముల నెన్నుట.

క. తటిదుపమానజటావలి, పటికపుజపమాల కరవి ♦ పంచియు ధవళో
త్కటతనువుఁ గలిగి మఱి యె, ప్పటినారదముని యగుచుఁ ♦ బటుగతి నిలిచెన్. 3

తే. జలధిలోపల వెడలిన ♦ శశియుఁబోలె, నిలిచి యత్యద్భుతం బాత్మ ♦ నిప్పటిల్ల
స్త్రీత్వసంపత్సుతాదివి ♦ స్తీర్ణపూర్వ, వర్తనం బెల్ల స్వప్నక ♦ ల్పముగఁ దలఁచె. 4

ఆ. తలఁచి కొలను వెడలి ♦ తత్తటాంతికవన, భూమి నెక్కపుష్ప ♦ భూరుహంబు
క్రిందఁ గూరుచుండి ♦ సందేహవివశిత, స్వాంతుఁ డగుచు మఱియు ♦ నాత్మలోన.

ఆ. ఏమియద్భుతం బి ♦ దేమియాశ్చర్య మి, దేమి విస్మయం బి ♦ దేమిచిత్ర
మేమిచోద్య మిది య ♦ హో మును పెన్నఁడు, విననికననిదొడ్డ ♦ వింత వుట్టె. 6

సీ. కలఁ గంటిఁ గాఁబోలు ♦ గణుతించి చూచినఁ, గల యనిద్రున కెట్లు ♦ గలుగ నేర్చు
విభ్రాంతి కాఁబోలు ♦ వివరింప నది వస్తు, దర్శనంబునఁ గాని ♦ తవులుకొనదు

మోహంబు కాఁబోలు ♦ నూహింప దానిచే, నూరక తెలివి లే ♦ కుండవలయు
నైంద్రజాలిక మేమొ ♦ యరసి చూడఁగ నట్లు, నైన నిందుఁ బ్రయో ♦ క్త గానిపింపఁ
తే. దహహ కలయును భ్రమయు మో ♦ హంబు నైంద్ర
జాలకంబును గాదు ని ♦ శ్చయ మి దేమి
యద్భుతం బంచుఁ బలుమఱు ♦ నాత్మలోన
నెంచుచు నొకింతతడవు చిం ♦ తించుచుండె. 7

వ. అంత, 8

సీ. అంగనామణిరూప ♦ మబ్బుటయును మఱి, జాతొర్తియు నికుంఠ ♦ జనవరునకుఁ
ప్రియపత్ని యగుటయు ♦ బిడ్డల నార్వురఁ, గనుటయు వారు సం ♦ గ్రామభూమిఁ
బడుటయు క్షుద్బాధ ♦ బడలుటయును శవ, సోపానసరణియు ♦ నూరివరుని
వచనప్రకారంబు ♦ వరుసతో స్మరియించి, మదిలోనఁ జాల వి ♦ స్మయముఁ బొంది
తే. యహహ యిదియెన్న విష్ణుమా ♦ యాప్రభావ, మంచు మానసమున నిశ్చ ♦ యించి మున్ను
బ్రహ్మసభలోన నేను గ ♦ ర్వమునఁ బలికి, నట్టిఫల మిప్పు డనుభవం ♦ బయ్యె నిజము. 9

## నారదుండు విష్ణుప్రభావము నెంచి విష్ణువును ధ్యానించుట.

వ. అని విచారించుచుండె నని యగస్త్యుండు శౌనకున కెఱింగించిన నతం డతనికిఁ గ్రమ్మఱ
నిట్లనియె. 10

తే. ప్రవిమలాత్మక కుంభసం ♦ భవ మహర్షి, యట్లు వర్తించుచో నిజం ♦ బరయ నెంత
కాల మయ్యె నెఱింగింపు ♦ కౌతుకంబు, మఱి మఱియు హెచ్చుచున్నది ♦ మానసమున.

క. అనిన నగస్త్యుఁడు పలికెన్, విను మొకత్రుటిమాత్ర మయ్యె ♦ వివరింపఁగ న
య్యనఘుఁడు మెలఁగినకాలము, మునివర విష్ణుప్రభావ ♦ ము గడిందిగదా. 12

వ. అనిన శౌనకుం డంతట నారదుం డెట్లు మెలంగె నెఱిఁగింపు మనినఁ గలశభవుం
డిట్లనియె. 13

క. విను మునినాయక యిత్తెఱఁగున సురముని తెలివి దెచ్చు ♦ కొని యామోహం
బును ఘనశక్తియుఁ దనరఁగఁ, దనమది నఖిలేశు నిట్లు ♦ ధ్యానముచేసెన్. 14

క. ఎవ్వనిచే సృష్టం బగు, నివ్విశ్వము ప్రోదిసేయు ♦ నెవ్వాఁడు జగం
బెవ్వనియం దడఁగు న్మఱి, యవ్విభునకు నేను బ్రణతు ♦ లర్థి నొనర్తున్. 15

తే. అట్టిచో నీ చరాచరాత్మకం ♦ బైనయట్టి, యీజగంబు సమస్తంబు ♦ నెవ్వఁ డయ్యె
నట్టిజగదీశునకుఁ బర ♦ మాత్మునకును, జిరకృపానిధి కే నమ ♦ స్కృతు లొనర్తు. 16

తే. సర్వభూతాంతరాత్ముని ♦ సర్వవిదుని, సర్వకారణభూతుని ♦ సర్వమయుని
సర్వదురితౌఘహరణుని ♦ సర్వహితుని, సర్వభువనైకనాయకు ♦ సంస్తుతింతు. 17

క. కమలావిభు నారాయణుఁ, గమలభవేశానజనకుఁ ♦ గమలాక్షు నరిం
దము శంఖచక్రయుతకర, కమలుఁ భజియింతు హృదయ ♦ కమలమునందున్. 18

తే. శేషపర్యంకశాయి యై ♦ క్షీరజలధి, యందు లక్ష్మీసమేతుఁ డై ♦ యలరువాని
నంతరిక్షంబు కైవడి ♦ నఖిలజగము, నిండుకొనియుండువాని నే ♦ నెఱిఁ దలంతు. 19

తే. ఆదిమధ్యాంతరహితుఁ డై ♦ యలరువాని, నాదిమధ్యాంతకారణుం ♦ డైనవాని
నఖిలకర్మచయాభోక్త ♦ యైనవాని, నఖిలసుఖభోక్తయగువాని ♦ నభినుతింతు. 20

సీ. ఏవిభు పదపద్మ ♦ మింద్రాదిసురశిరో, భృతపద్మరాగదీ ♦ ధితులఁ బెంచు
నేఘనునామంబు ♦ నిచ్చలైన వచింపఁ, గైవల్యనగరసౌ ♦ ఖ్యంబుఁ గూర్చు
నేదేవుమూర్తి యరో ♦ గింద్రమానసపద్మ, కర్ణికాంతరములఁ ♦ గలసి మెఱయు
నేప్రభుకరుణావ ♦ రీక్షణం బార్యుని, సకలకల్యాణభా ♦ జనముఁ జేయు
తే. మహిమ నెవ్వనిచారిత్రి ♦ మహనహంబు, బ్రహ్మహత్యాదిఘోరపా ♦ పము లడంచు
నయ్యనంతు రమాకాంతు ♦ నధికశాంతు, నిరుపమస్వాంతు భగవంతు ♦ నే భజింతు. 21

ఉ. కిన్నరసిద్ధసాధ్యసుర ♦ ఖేచరయక్షభుజంగముఖ్యు ల
త్యున్నతభక్తిఁ దన్ గొలుచు ♦ చుండిన వారల కెల్ల నెన్నఁడున్
బన్నము లంట నీయక కృ ♦ పామతి నెవ్వఁడు బ్రోదిసేయు న
ప్పన్నగరాజశాయిని బ్ర ♦ పన్నగణాభయదాయిఁ గొల్చెదన్. 22

తే. అనలుఁ డొకఁ డయ్యు జగతిపై ♦ నన్నిరొదల
స్థూలమాత్రాకృతులఁ దన ♦ ర్చుచు వెలుంగు
నట్లు దా సర్వభూతాంత ♦ రాత్ముఁ డగుచు
నలరుపరమాత్ము నెప్పుడు ♦ నాశ్రయింతు. 23

తే. నటుని తెఱఁగున బహురూప ♦ నామభేద, ముల మెలంగుచు నేమహా ♦ త్ముఁ డచరాచ
రం బగుప్రపంచ మెల్ల ని ♦ రంతరముగ, నిండుకొనియుండు నవ్విశ్వ ♦ నిలయుఁ గొల్తు.

తే. అజసహస్రాక్షముఖనిఖి ♦ లామరులును, మఱియు సనకాదికాశేష ♦ మౌనివరుల
మానసంబుల నెవ్వాని ♦ మాయఁ దవిలి, భ్రాంతి వహియింతు రమ్మహా ♦ ప్రభు నుతింతు.

క. నీరజగర్భాండోదరు, నారాయణు నఖిలమునిజ ♦ నత్రాణకళా
పారీణు సకలజగదా, ధారు ననాధారు మదిని ♦ దలఁతుఁ జా భక్తిన్. 26

తే. నిఖిలకల్యాణగుణపయో ♦ నిధి కృపాబ్ధి, శంఖచక్రగదాధర ♦ సర్వఫలద
దేవదేవేశ పరమేశ ♦ దీనజనక, నిగమవేద్య ప్రసన్నుఁడ ♦ వగుము నాకు. 27

తే. అజ్ఞుఁడ జడుండ ని న్నెట్లు ♦ లభినుతింప, నేర్తు నజ్ఞానమునఁ జేసి ♦ నేను విష్ణు
మాయఁ గడచితి నన్నట్టి ♦ మాటతప్పు, క్షమ యొనర్చి రయంబ నన్ ♦ గావు మభవ.

తే. స్వామి భవదంఘ్రియుగసమా ♦ శ్రయణగౌర, వమున మూఢుఁడ నై నేన ♦ పల్కినట్టి
తప్పు సహియించి ప్రోవు మా ♦ ధవ ముకుంద, పుండరీకాక్ష హరి సర్వ ♦ భువనరక్ష. 29

## నారదునకు విష్ణువు ప్రత్యక్ష మవుట.

సీ. సర్వలోకేశ్వర ♦ సర్వశరణ్య యా, శ్రితజనవత్సల ♦ శ్రీనివాస
పద్మాక్ష మద్భావ ♦ పరిశోధక కృపాబ్ధి, నారాయణ ముకుంద ♦ వారణేంద్ర
వరద గోవింద భ ♦ వత్కటాక్షామృతా, చితజలంబుల నభి ♦ షిక్తుఁ జేసి
నన్ను రక్షింపు మ ♦ నాథనాథ యటంచు, దృఢభక్తిమైఁ బ్రస్తు ♦ తించుటయును
తే. నతనిభక్తికిఁ బ్రముదిత ♦ స్వాంతుఁ డగుచు, భావనారాయణస్వామి ♦ పతగరాజ
వాహనుండును గరుణావి ♦ వర్ధనుండు, నగుచు నమ్మౌని మ్రోలఁ బ్ర ♦ త్యక్ష మయ్యె. 30

వ. అప్పు డచింత్యాద్భుతరూపలావణ్యయౌవనామృతసముద్రుండును, దరుణారుణాంశు
మండలమండితానర్ఘ్యమణిగణకిరణసంఘాతదేదీప్యమానకిరీటాన్వితోత్తమాంగుండును,
పురందరనీలనికాశకేశపాశుండును, సుప్రకాశుండును, శుచిస్మిత సుధా పరిపూర్ణ
పూర్ణిమాచంద్రబింబోపమానవదనుండును, జగత్ప్రదనుండును, మకరకేతననూతన
ధనుర్లతాసదృశసవిభ్రమభ్రూయుగళుండును, గంబుకంఠుండును, బ్రభాతసమయ
సముద్దీప్తసహస్రకిరణతరుణమయూఖౌఘప్రభిన్నసితాంభోజలోచనుండును, గలుష
మోచనుండును, గించిదున్మీలితలాలిత చాంపేయముకుళాభిరామసునాసుండును,
మహోల్లాసుండును, ధాళధళ్యప్రభాపూరహారిహీరకళికోపమాన రదనసముదయుం
డును, సువ్యాదయుండును, వసంతావసరలసితనవకిసలయాంభోజరాగసమానమానిత
శోణాధరుండును, శ్రీధరుండును, మకరకుండలమణి ఘృణివిరాజమానశ్రీకారరేఖా

తులిత కలితశబ్దగ్రీవుండును, దుష్టనిగ్రహుండును, నవీనకందర్పదర్పణప్రతీకాశ ధగద్ధగాయమానగండభాగుండును, మహాభాగుండును, కనక కేయూర సరోరుహ మాలికారుచిరదిక్కరీంద్ర శుండాలదండసదృక్పీన వృత్తాజాను చతుర్బాహుండును, ప్రసన్న చాతకాంబువాహుండును, నిరుపమమాణిక్యఖచిత శుచితరకనకకంకణా క్షుద్రముద్రికాకీర్ణ నిర్ణిద్రకోకనదచ్ఛవిచ్ఛటాభాసమానకరాంభోజుండును, దివ్యతేజుండును, శ్రీవత్స కౌస్తుభాస్తోకముక్తాహార వనమాలికాసహితమహోరః ప్రదేశుండును, నిరీశుండును, యమునాతరంగరంగత్త్రిభంగుండును, నభంగుండును, సురుచిరరత్న సంస్థాపితకాంచనకౌశేయవసనావృతకటిస్థలుండును, నిస్తులుండును, సమున్నతకలభ కరనిభోరుకాండుండును, మహాప్రభుండును, ప్రత్యగ్రముక్తాఫలవిమలనఖరాంకుర ప్రకరుండును, సుకరుండును, హల కులిశ జలచర శంఖ చక్ర ముఖలాంఛనాభిశోభిత సమదఝణత్కారనూపురాలంకృతచరణారవిందుండును, సదానందుండును, సజలజల దాభిరామశ్యామలకోమలదివ్యమంగళగాత్రుండును, ధాత్రీకళత్రుండును, నరిదరగదా ఖడ్గశార్ఙ్గోపేతుండును, బ్రహ్మాండభాండపిచండుండును, నఖండసచ్చిదానందవిగ్రహుం డును, నాదిమధ్యాంతరహితుండును, నఖిలభువనజనకుండును, ననంతసహస్రార్బుదమా ర్తాండతేజోవిరాజమానుండును, నభంగవీరపరాక్రముండును, నపవర్గలక్ష్మీప్రదుండును, ననేకాద్భుతదివ్యలీలావతారుండును, నపారకృపారసపేశలుండును, నాశ్రితరక్షాధురీ ణుండును, నార్తజనశరణ్యుండును, నాగమాంతవేద్యుండును, నభేద్యుండును, నజే యుండును, నప్రమేయుండును, నక్షరుండును, నాత్మమయుండును, ననంతుండును, నద్వయుండును, నభవుండును, నగు నయ్యాదినారాయణుం బొడగని సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి యమందానందకందళిత హృదయారవిందుం డగుచుఁ గరకమలంబులు మొగిడ్చి నారదుం డిట్లని వినుతింపఁదొడంగె. 31

## విష్ణువును నారదుండు వినుతించుట.

సీ. సనకాదిమునిమన ♦ స్సరసిజభ్రమరాయ, వారణేంద్రవిపన్ని ♦ వారణాయ
శతమఖప్రముఖని ♦ ర్జరగణప్రణుతాయ, ఘోరసంసారాబ్ధి ♦ తారణాయ
నలినగర్భాండమ ♦ ణ్డలబృహజ్జఠరాయ, క్రూరదైతేయవి ♦ దారణాయ
కమలావధూముఖ ♦ కమలాబ్జమిత్రాయ, దరసుదర్శనశార్ఙ్గ ♦ ధారణాయ
తే. ఘనతరాశేషభువనైక ♦ కారణాయ, సతతపాలితమునిసిద్ధ ♦ చారణాయ
సర్పనగరానవరతప్ర ♦ చారణాయ, భావనారాయణాయ తు ♦ భ్యం నమోఽస్తు.

దండకము. శ్రీమత్పయోరాశి కన్యాకుచద్వన్ద్వసంలిప్త కస్తూరికాగన్ధసారాఙ్కితస్ఫార
దోరన్తరాళాయ విధ్వస్తసంసారకాసారమాద్యన్మరాళాయ నీళాపరీరమ్భసమ్భోగ
కేళీవిహారా నిత్యాన్తసన్తుష్టచేతోరవిన్దాయ సంరక్షితామర్త్యబృన్దాయ కన్దర్పకో
టీస్ఫురద్దివ్యసౌన్దర్యరేఖాపరిభ్రాజమానాయ నానాయతీన్ద్రాజిరాజత్సన్నిధానాయ
కారుణ్యమేధానసనాథాయ వేధోమరుత్వద్గిరినాధీశకీనాశ ధేశాన లాహీశ ముఖ్యామర
స్తోమమస్తస్థలన్యస్తసౌవర్ణకోటీరకోటీరతామ్భోజరాగప్రభాపూరనీరాజితాఙ్ఘ్ర్యత్పదే
ధోరితోగ్రాపదే శౌనకాగస్త్య వల్మీకజ వ్యాస వాసిష్ఠ కణ్వాత్రి గాధేయ కౌణ్డిన్య
శాణ్డిల్యమాణ్డవ్య ముఖ్యాఖిలర్షిప్రసంస్తూయమాన స్థిరోదారభాస్వచ్చరిత్రాయ మి
త్రేన్దునేత్రాయ మీనాద్యనన్తావతారాయ ధీరాయ ఘోరాఘసఙ్ఘాతకుష్మాటవీ
హవ్యవాహాయ మానప్రకృష్టోరునామ్నే సముద్యన్మహిమ్నే పదాఙ్గుష్ఠ నిష్ఠ్యూత
గఙ్గాసరిన్నిరధారావళీక్షాళితాశేషదోషాయ నిత్యప్రతోషాయ దోషాచరాదభ్రకా
లాభ్రఝఞ్ఝాసమీరాయ వీరాదివీరాయ క్షీరార్ణవాక్రాన్తలీలా విహారాయ
పుణ్యప్రచారాయ జామ్బూనదస్ఫీతపీతామ్బరాలఙ్కృతాఙ్ఘ్రిత్కటీరాయ శూరాయ
గమ్భీరనీరాన్తరాళోగ్రకుమ్భీరసంరుద్ధకుమ్భీన్ద్రసంరక్షణాదభ్రసంరమ్భ సమ్భావసమా
నాయ సమ్మోదితాశేషదీనాయ నీరేజగర్భాణ్డభాణ్డచ్ఛటా పూరితోద్యత్పిచణ్డాయ
సఙ్గ్రామకేళీప్రచణ్డాయ సృష్టిస్థితిధ్వంసనప్రక్రియాహేతవే పక్షిరాట్కేతవే పద్మ
నాభాయ ప్రావృడ్ఘనాభాయ సద్భక్తసంరక్షణామోఘవిద్యాప్రవీణాయ వేదప్రమా
ణాయ సంసారదుర్వ్యాధివైద్యాయ వేదాన్తవేద్యాయ నిర్వాణసామ్రాజ్యలక్ష్మీప్రదా
త్రే ప్రజానాథపిత్రే నమో విష్ణవే భాగ్యవర్ధిష్ణవే కృష్ణరూపాయ విశ్వస్వరూపాయ
తుభ్యం నమశ్శఙ్ఖచక్రాసి కౌమోదకీ శార్ఙ్గహస్తాయ లోకప్రశస్తాయ తుభ్యం నమ
స్సర్వకామార్థ సంస్థాయినే సర్వభూతాన్తరస్థాయినే సర్వపూర్వాభవ నారాయణ
స్వామినే సిన్ధుజాకామినే సర్వలోకైకకర్త్రే నమస్సర్వహర్త్రే నమో వాసుదేవాయ
దేవాదిదేవాయ తుభ్యం నమస్తే నమస్తే నమః. 33

మ. పురుహూతప్రముఖాఖిలామరశిరో • భూషాగ్రరత్నచ్ఛటా
నిరవద్యానుపమప్రభోత్కరముహు • ర్నీరాజితాంఘ్రిద్వయుఁ
శరణం బొందెద నిన్ను నన్ను నెపుడుఁ • సంప్రీతి రక్షింపు సు
స్థిరకారుణ్యకటాక్ష సర్వనగర • శ్రీభావనారాయణా. 34

క. శతధృతిశతమఖముఖులకు, శ్రుతులుం గొనియాడలేని ♦ చో నే నిన్నున్
నుతియింప నెంతవాఁడను, నతరక్షణదీక్ష సర్ప ♦ నగరాధ్యక్షా. 35

క. ఏ మనియెద నాభాగ్యము, నీముఖచంద్రోదయమున ♦ నెఱి నుప్పొంగెన్
నామానసార్ణవం బిపు, డో మహనీయప్రభావ ♦ యోగిశరణ్యా. 36

వ. మహాత్మా భవదాలోకన ప్రసారణ దవానలంబున మదీయ పూర్వ జన్మ సంభృతకిల్బిషారణ్యంబు దగ్ధం బయ్యె భవదీయకృపాపూరప్రసారణంబున నఘానలతప్తంబులగు నింద్రియంబులు ప్లావితంబు లయ్యె నింక మదజ్ఞానఘనధ్వాంతవిభాకరుండ వగునిన్ను నెప్పుడు ధ్యానం బొనర్చెద నీయనంతకల్యాణగుణానీకం బనవరతంబుం గీర్తించెద భవద్భక్తపదాంభోజదర్శనమనోరథుండ నై మూఁడులోకంబుల సంచరించెద నని ప్రార్థించుచున్న నారదునకు భగవంతుం డిట్లనియె. 37

## నారదునకు విష్ణు వనుగ్రహంబుఁ జూపుట.

సీ. నీయభిప్రాయంబు ♦ నే నెఱుంగుదు వత్స, సకలభూతాంతరా ♦ త్మకుఁడ నైన
నా కెద్దియును గాన ♦ రాకుండునది లేదు, నామాయఁ దరియింప ♦ నాకులకు మ
హర్షుల కైన శ ♦ క్యంబుగా దిట్లు లోకుల కిది దెలుపుట ♦ కొఱకుఁ బూని
యేను నీచేతఁ జే ♦ యించితి నింక నీ, వఱుకక స్థైర్యంబు ♦ గలిగియుండు

తే. ధరణి నీపేర నీసరో ♦ వర మశేష, పాతకవ్రాతనాశక ♦ మై తనర్చు
విజ్జలంబుల మునిఁగిన ♦ సజ్జనుండు, పొసఁగ నఖిలశుభంబులఁ ♦ బొందుఁజుమ్మి. 38

తే. అమితకలుషాకరం బగు ♦ నట్టి స్త్రీత్వ, మాగతం బయ్యె నిత్తటా ♦ కావగాహ
నమున నటు లైన నిది భవ ♦ న్నామకమున, వఱలుఁబో నీవు మద్భక్త ♦ వరుఁడ వగుట.

తే. ఇత్తటాకంబు మది స్మరి ♦ యించుజనుల, కఖిలకలుషాపహరణంబు ♦ యతికులేంద్ర
సంతసంబున మునిఁగెడు ♦ స్నాతజనుల, కెల్ల నిది పుత్త్రసంపత్స ♦ మృద్ధిదంబు. 40

క. వినుము మత్సంకల్పంబున, మునివల్లభ నీకు స్త్రీత్వ ♦ ము ఘటిల్లె నటుల్
జనులున్ మత్సంకల్పం, బునఁ గడుశుభసంతతులను ♦ బొందుదురుసుమీ. 41

తే. మునికులోత్తంస యద్భుతం ♦ బుగను నీకు, సంగనాత్వవినిర్ముక్తి ♦ యయ్యెఁ గాన
నది ధరిత్రీస్థలిఁ బ్రసిద్ధ ♦ మగుచు నెపుడు, ముక్తికాసార మను పేర ♦ మొనసియుండు.

క. ఇచ్చెఱువున మునిఁగినజనుఁ, డచ్చెరువుగ దురితరహితుఁ ♦ డై శుభఫలముల్
గ్రచ్చుకొని యనుభవించుచు, విచ్చలవిడిఁ బుత్త్రపౌత్త్ర ♦ వృద్ధిఁ జెలంగున్, 43

క. ఇది మొదలుగ నీవరసిక్క, ముదమునఁ గ్రుంకు లిడుజనులఁదుం ♦ ముక్తుండై ప
త్పదమునకు నరుగుఁ గొదుకక, తుది భవబంధములఁ బాసి ♦ ద్రుహిణతనూజా. 44

తే. సిద్ధముగ ముక్తికాసార ♦ జీవనావ
గాహన జనాఘనిచయ మె ♦ క్కటను మార్పు
లార్చుచును రోదనంబు సే ♦ యుచును జాల
నద్భుతముగఁ బలాయితం ♦ బగుచు నుండు. 45

తే. గణుతి యొనరింప మూఁడులో ♦ కములయందుఁ, బావనము లైనతీర్థంబు ♦ లేవి గలవ
వన్నియును నిందు వసియించు ♦ నహరహంబు, నమరమునిచంద్రవినుతంశ ♦ యంబు లేదు.

తే. అవని మానవుఁ డిచ్చ లే ♦ కైన నీవ, రోవరోదక మింపుక ♦ గ్రోలె నేని
యాక్షణంబున వెనఁ బలా ♦ యనము నందు, బ్రహ్మహత్యాదికము లైన ♦ పాతకములు.

తే. ముక్తికాసార మను పేరు ♦ మొనసి మనుజుఁ, డాత్మలోపల స్మరియించు ♦ నంతమాత్ర
మున నశేషాఘభవబంధ ♦ ములను బాయు, స్నానఫల మేమిచెప్పుదు ♦ నంయమీంద్ర.

తే. గ్రహణవేళల విషువసం ♦ క్రాంతితిథుల, నయనములయందు మూలాన్వి ♦ తాహములను
దవిలి స్నానం బొనర్చిన ♦ ధన్యుఁ డొందు, నశ్వమేధసహస్రన ♦ మ్యక్ఫలంబు. 49

తే. పూషుఁడు మకరస్థుం డైన ♦ పుడును మాఘ, మాసములయందు నాదిత్య ♦ వాసరముల
హరిదినంబుల స్నాన మం ♦ దాచరించు, ఫలము వాక్రువ్వ నజునకు ♦ నలవిగాదు.

సీ. ఇమ్ముక్తిసరసీత ♦ టమ్మున వినులోద, కములచేత వివాహ ♦ కరణ మాచ
రించుటవలనఁ బి ♦ తృశ్రేణులకు ముక్తి, కరతలస్థం బయి ♦ పరఁగు జహ్ను
తనయాదిపుణ్యతీ ♦ ర్థములవివాహాంబ, ులచేత నయ్యెడు ♦ ఫలము జనుల
కిచ్చట సిద్ధించు ♦ నెన్నంగ గంగాది, పుణ్యతీర్థము లెన్ని ♦ భువిని గలుగు
తే. నన్నియును నిందు వసియించు ♦ నహరహంబు, ఘనతరంబుగ నాదునం ♦ కల్పమునను
బితరులకు నెవ్వఁ డిచ్చోటఁ ♦ బిండ మొసఁగు, నతఁడు తరియింపఁజేయున్వ ♦ పితృజనులను.

క. వటవిటపిక్రింద గయలోఁ, బటుమతిఁ బిండంబు విష్ణు ♦ పదమున నిడుమేల్
ఘటియించు ముక్తిసరసీ, తటమునఁ బిండం బొసంగు ♦ ధన్యాత్ములకున్. 52

ఆ. అఖిలయజ్ఞభోక్త ♦ యైనసే నిచ్చట, నధివసించి జనుల ♦ కఖిలఫలము
లొసఁగుచుండు వినుము ♦ యోగికులోత్తమ, మహిమ విస్తరిల్ల ♦ నహరహంబు. 53

క. నీయీఁది ప్రేమమున నిం, దో మునివర నిలిచియుండు ♦ సర్వ జనులచే
సేమముగఁ బూజగొనుచు ను, తే మిఁక దుర్లభము జనుల ♦ కిలఁ గల దరయన్. 54

క. నారద యిమ్ముక్తినర, స్తిరంబునఁ జేయుజప ము ♦ చితదానంబుం
జేసిన నచ్చోట జనులకు, సారం బైనట్టిఫలము ♦ సమకూర్చుఁ జుమీ. 55

సీ. విను మింక మాటలు ♦ వేయు నేల మునీంద్ర, గురుతల్పగను రాప ♦ గోఘ్నమాతృ
హంతులఁ బరదారర ♦ తులు భ్రూణహంతను బ్ర, హ్మఘ్నులఁ గనకాప ♦ హరణు లాది
గలమహాపాతకు ♦ లెలమి నీవసనీవ్వ, యంబున స్నానంబు ♦ లాడిరేని
యప్పుడే వారు ఘో ♦ రాఘనిర్ముక్తు లై, మరుచిరైశ్వర్యంబు ♦ సంతసమృద్ధి
తే. యాయురారోగ్యసంపద ♦ యతిశయిల్ల, నంత్యమున విష్ణులోకసౌ ♦ ఖ్యానుభవని
రంతరామోదమేదుర ♦ స్వాంతు లగుచు, నలరుచుందురనుమ్ము త ♦ థ్యంబుగాఁగ.

వ. అని యిట్లు భగవంతుం డానతిచ్చిన నారదుం డమ్మహానుభావున కిట్లని విన్నవించె.

తే. అథవ మద్భావమాలిన్య ♦ మపహరించు, కొఱకు నీ విలఁ బ్రఖ్యాతి ♦ మెఱయునిందు
భావనారాయణస్వామి ♦ వై వసించి, యున్నవాఁడవు గద భువ ♦ నోపకృతిగ. 58

తే. రమ్యపాదపనివహవి ♦ రాజితంబు, పావనం బైనయీనర్గో ♦ వగతటమున
రూఢి మీఱంగ నర్చాస్వ ♦ రూపమునను, వనజలోచన నీ వుండ ♦ వలయుఁ జుమ్మి.

వ. అయిన నిన్నుఁ బ్రతిష్ఠాపితుం జేసెదనని యుత్సహించెద దానంజేసి నాకు నిర్దోషంబు
పరిహారం బగు భవత్కటాక్షవిక్షేపంబునఁ బ్రసిద్ధుండ నగుదుఁగదా యని విన్నవించిన
జనార్దనుండు వెండియు నతని కిట్లనియె. 60

తే. మున్న చెప్పితిఁ బన్నగ ♦ ముఖ్యుఁ డైన, యయ్యనంతుని కిమ్మాట ♦ నెయ్య మలర
నట్లుగావున నిచ్చోట ♦ నధివసింతు, నట్టె కావింపు మిఁక మునీం ♦ ద్రాగ్రగణ్య. 61

వ. అని యాశ్రితాధీనవర్తనుం డగుగరుడధ్వజుం డానతిచ్చిన లోకానందకరం బైనవాక్యం
బఖిలంబు నాకర్ణించి పరితుష్టుఁ డగుచు నమ్మునిశ్రేష్ఠుండు ప్రతిష్ఠావిధానంబుఁ బ్రయ
త్నంబు సేసె నని శౌనకున కగస్త్యుం డెఱింగించినఁ గ్రమ్మఱ నతం డతని కిట్లనియె. 62

## నారదుఁడు భావనారాయణునిఁ బ్రతిష్ఠ సేయుట

క. ఆరయ నఖిలజ్ఞుం డగు, నారదమునివరుఁడు భావ ♦ నారాయణు ల
క్ష్మీరమణీరమణునిఁ దా, నేరతిఁ బ్రతిష్ఠసేసె ♦ నెఱిఁగింపఁగదే. 63

వ. విస్మయానందకారణం బగు ప్రతిష్ఠావైభవంబు నాకుం దెలుపు మనినఁ గలశోద్భవుం డిట్లనియె. 64

క. శంభుండు జంభవిరోధియు, నంభోజభవుండు శశియు ♦ నర్యముఁడు దివిజుల్
రంభాదులుమునులుఁ గ నం, రంభంబున వచ్చి రపుడు ♦ రహి న చ్చటికిన్. 65

వ. అప్పు డజాండు నభోమాసంబున శుక్లపక్షంబున గురువాసరంబున సింహలగ్నంబునఁ గనత్కనకప్రాకారసంవృతంబును రత్నగోపురవిరాజితంబును జిరత్నరత్నఖచితవితర్దికాసోపానమండపకుట్టిమద్వార బంధబంధురంబును మణిస్తంభసహస్రభాసితంబును విశ్వకర్మనిర్మితంబు నగుమహనీయప్రాసాదాంతరంబున సముత్తుంగభద్రసింహాసనంబున శ్రీమద్భావనారాయణదేవు లక్ష్మీసమేతు విధ్యుక్తప్రకారంబున సంస్థాపితుం జేసె నయ్యవసరంబున. 66

సీ. దేవదుందుభిమహా ♦ రావంబు లెసఁగఁ గం, ధర్వకిన్నరులు గీ ♦ తములు వాడి
రప్సరోభామిను ♦ లద నొప్ప నాడిరి, జలదముల్ పుష్పవ ♦ ర్షంబు గురిసె
మునులు సామామ్నాయ ♦ ముల వినుతించిరి, మనుజోని శుభతూర్య ♦ ములు సెలంగ
ననిమిషుల్ జయజయ ♦ ధ్వనులతోఁ గీర్తించి, రమకూలగంధవా ♦ హములు వీచె
తే. నంత బ్రహ్మపురందరా ♦ ద్యమరవరులు, నారదాదిమహాముని ♦ నాయకులును
భావనారాయణస్వామి ♦ దేవదేవుఁ, బ్రీతిఁ బొగడిరి మంగళ ♦ గీతములను. 67

వ. వెండియు నద్దేవు నిట్లని వినుతించిరి, 68

## దివిజమునిముఖ్యులు స్వామిని నుతించుట.

తే. దేవదేవ జనార్దన ♦ దివిజవినుత, యఖిలలోకైకకారణ ♦ యప్రమేయ
భూతభవ్యభవన్నాథ ♦ భువనవంద్య, వేదవేద్య రమాధీశ ♦ విశ్వనిలయ. 69

సీ. దివి మస్తకము చంద్ర ♦ దినకరుల్ కన్నులు
వహ్ని ముఖంబు దే ♦ వతలు భుజము
లవని యంఘ్రులు విహా ♦ యసము పొక్కిలి దిశల్
శ్రవణంబు లామ్నాయ ♦ సమితి వాక్కు
లనిలుఁడు ప్రాణంబు ♦ యముఁడు మానసము నా
కంబు కంధరమును ♦ గచభరంబు
భారతి నాలుక ♦ పాథోనిధులు కుక్షి
క్రతుభుక్చికిత్సకుల్ ♦ కటితలంబు

తే. గాఁగ విశ్వస్వరూపి వై • శరము వెంబడియు, చుండు నీమేన వలినగ • ర్భాండభాండ
మండలు లుదుంబరఫలోప • మానము లయి, వెలయుచుండుఁగదా జగ • ద్వినుతచరిత.

వ. అనంతబ్రహ్మాండసంఘాతంబు లెవ్వనినిశ్వాసోచ్ఛ్వాసద్వయంబున విడువం బడుచు
నాహరింపంబడుచుండు నెవ్వనినిమేషోన్మేషంబుల నఖిలలోకసముదయం బడఁగుచుం
బొడముచుండు నట్టియఖిలలోకశరణ్యుండ వగునట్టి నీకు నమస్కారంబు. 71

తే. అమరవరులకు నైన మ • హర్షిజనుల, కైన నీమాయఁ గడవ శ • క్యంబు గాదు
హీనమతు లగువారి కిం • కేమి చెప్ప, భక్తవత్సల జగదీశ • పరమపురుష. 72

తే. మునిజనవంద్య మమ్ము నీ • మాయవలన, దాఁటఁగాఁ జేయు మేతద • ర్థంబు నిన్ను
శరణుఁ గంటిమి నీపాద • జలజయుగము, కన్న మా కన్యసాధనం • బెన్నఁ గలదె.

క. శరణాగతజనభయసం, హరణాయ నమస్తమునిజ • నార్చితశుభకృ
చ్చరణాయ నిత్యనిర్మల, కరుణాయ సుధీనుతప్ర • కరణాయ నమః. 74

వ. అని యిట్లు బహుప్రకారంబుల సర్వదేవుం బ్రణుతించి మఱియు శ్రీమహాలక్ష్మి నిట్లని
వినుతించిరి, 75

## దివిజమునిముఖ్యులు లక్ష్మిని నుతించుట.

క. కమలా బుధజననుతపద, కమలా కరధృతనవీన • కమలా విలస
త్కమలావాసిని మము నీ, విమలకృపాలోకనమున • వీక్షింపఁగదే. 76

తే. మణిమయస్వర్ణపూర్ణకుం • భములుపూని, తవిలి యిరుగడఁ గరికులేం • ద్రములు గొల్వఁ
జామరంబులు పూని ని • ర్జరవధూటు, లెలమి భజియింప నలరు నిను • గొలుతు మంబ.

ఉ. నీకరుణావిలోకనము • నిల్చినచోఁ గులహీనుఁడుఁ గా హయా
నేకపహేమచామరమ • ణీరమణీయవిభూషణాదికా
స్తోకవిభూతిఁ జెంది పరి • శుద్ధకులుం డన మించు లేనిచో
నాకనివాసుఁడుఁ గా వెతల • నందుఁగదమ్మ జగత్కుటుంబినీ. 78

చ. ఉవిద లనంగుఁ డంచు విబు • ధోత్తము లర్కతనూజుఁ డంచు శా
త్రవులు కిరీటి యంచు వసు • ధాజనులెల్లఁ బ్రభుం డటంచు బాం
ధవులు సముద్రుఁ డంచు వినె • తంబుగ నెన్నుదు రట్టిదుర్జన
ప్రవరుని నైన నీకరుణ • పర్వినవాని సరోజగేహినీ. 79

మ. పురజి ద్ధ్యానవతి త్వదాశ్రవ రాం ♦ భోధీశ యక్షాధిపా
శరరా ద్వహ్ని పరేతరాజ మరుదీ ♦ శానాదికం బైనయీ
సురబృందంబు భవత్కృపాగరిమ న ♦ త్యుగ్రప్రభావంబుతో
నిరవొందుంగద కేశపాశజితమ ♦ త్తేందిందిరా యిందిరా. 80

క. ఓజనని నీవు గలచో, నేజాతివిహీను నైన ♦ నిలఁ గొలతురుగా
రాజులఁ గవిరాజులు బుధ, రాజులు గమికట్టి కదలి ♦ రాయనిపట్టీ. 81

చ. మతి మఱి బ్రూను సున్నరను ♦ మందతఁ జెందుఁ గృశించు మాటికిన్
వెతపడు నీచవర్తనుల ♦ వేఁడఁగఁ జాచు విధిన్ నశించు లో
ధృతి చెడి క్రుంగుఁ జెంగగొను ♦ నెట్టిమహాత్ముఁ డైన నీజగ
ద్ధితకరుణారసస్ఫురతని ♦ రీక్షణ మబ్బనివేళ శ్రీసతీ. 82

చ. అతితర వేదశాస్త్రనిగ ♦ మాంతపురాణకథావిధానవి
శ్రుతుని దరిద్రుఁ జేయుదువు ♦ చూడ నికృష్టుఁ బ్రకృష్టభాగ్యసం
యుతునిఁగఁ జేయుచుందుదు వ ♦ హో పరికింప జగంబులందు న
ద్భుతముగదమ్మ నీమహిమ ♦ తోయజనాభవిలాసినీమణీ. 83

సీ. కదసి ని న్నిల్లాలిఁ ♦ గాఁ జేసికొనిగదా, హరి పురుషోత్తముం ♦ డనఁగఁ బరఁగెఁ
దివిరి నీతోడ ను ♦ ద్భవము నొందుటఁగదా, శశికి రాజత్వంబు ♦ సంభవించెఁ
గోరి ని న్గారాపుఁ ♦ గూఁతుఁ గాంచుటఁగదా, వనరాశి రత్నాధి ♦ వాస మయ్యెఁ
దర్శింపఁ నీకు నం ♦ దనుఁ డౌటచేఁగదా, మారుండు మోహనా ♦ కారుఁ డయ్యె
తే. నహహ భవదీయదివ్యమా ♦ హాత్మ్య మెన్న, నలవి గాదుగదమ్మ శే ♦ షాహికైనఁ
గలితశుభగాత్రి పరచిత ♦ కాళరాత్రి, సకలలోకైకజనయిత్రి ♦ జలధిపుత్రి. 84

వ. అని వినుతించుదివిజమహర్షివరులం గనుంగొని యానందోత్ఫుల్లమానసుం డగుచుఁ
బితామహుం డిట్లనియె. 85

## బ్రహ్మ దేవాదులకు హితంబు బోధించుట.

క. సురలార పరమసంయమి, వరులార సమస్తభువన ♦ వంద్యం దగునీ
హరి నీక్షింపుఁడు మీకుం, జిరతరశుభఫలము లిపుడె ♦ చేతికి వచ్చున్. 86

క. కనుఁగొనుఁ డిద్దేవుని లో, చనములఁ గలఫలము పూజ ♦ సలుపుఁడు కరముల్
దనరుటకు ఫలము జిహ్వక, దొనరుటకు ఫలంబు పొగడుఁ ♦ డురగశయానున్.

తే. శ్రుతులు గలఫల మిమ్మహా ♦ త్మునికథలు
వినుఁడు చరణద్వయంబు గ ♦ ల్గినఫలంబు
పాయక ప్రదక్షిణంబులు ♦ సేయుఁ డుత్త
మాంగము గలందులకు మ్రొక్కుఁ ♦ డచ్యుతునకు. 88

తే. వినుఁడు సురలార మునులార ♦ వీను లలర, భావనారాయణునకు న ♦ ద్భక్తితోడ
ధరణిఁ జాఁగిలి మ్రొక్కిన ♦ ధన్యతముఁడు, నిఖిలలోకైకపూజ్యుఁ డై ♦ నివ్వటిల్లు.

క. ముద మొందవఁగ నీస్వామికిఁ, గదసి ప్రదక్షిణము భక్తిఁ ♦ గావించుమహా
నవమలతరమానసులకుఁ, బదపదమున నశ్వమేధ ♦ ఫలము లభించున్. 90

తే. భృగుదినంబున నీజగ ♦ ద్విభుని నెవ్వఁ, డవిరళంబుగ నభిషేక ♦ మాచరించు
వాఁడు నిస్తులశాశ్వతై ♦ శ్వర్యధుర్యుఁ, డగుచు ధాత్రీతలంబున ♦ నతిశయిల్లు. 91

తే. అవని నెవ్వండు భావనా ♦ రాయణునకుఁ
గుసుమ మాలిక లర్పించుఁ ♦ గోర్కి మీఱ
నతఁ డదభ్రసుఖావహం ♦ బైనయట్టి
దివ్యదేహంబు దాల్చి వ ♦ ర్తించు దివిని. 92

తే. భావనారాయణాహ్వయ ♦ స్వామిమ్రోలఁ
గడఁగి మంగళదీప మే ♦ ఘనుఁడు నిలుపు
నతనిఘోరాఘనిచయంబు ♦ లళికె యుఱుకుఁ
గమలమిత్రోదయమునఁ జీఁ ♦ కటులువ్రాలె. 93

తే. గుడపయోఘృతమిశ్ర మై ♦ గుబులుకొను హ
విష్య మెవ్వాఁడు స్వామి క ♦ ర్పించు భక్తి
వితతముగ నాతఁడు పునరా ♦ వృత్తిరహిత
శాశ్వతబ్రహ్మలోకైక ♦ సౌఖ్య మొందు. 94

క. ఇద్ధరణిధరుప్రసాదము, శుద్ధాత్ముం డగుచు ముదము ♦ సొం పెసలారన్
సిద్ధార్థమాత్ర మెవ్వఁడు, సిద్ధంబుగ మెసఁగు నతఁడు ♦ సిద్ధార్థుఁ డగున్. 95

వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 96

సీ. భావనారాయణ ♦ దేవుని సేవింపఁ, దప్పక యేఁటేఁటఁ ♦ దవిలి యేను
సంతసంబున ధను ♦ స్సంక్రమణంబుల, వాణీయుతుండనై ♦ వచ్చుచుందు

మీరను దప్పక ♦ దారసమేతు లై, వారెంబు నిచటికి ♦ వచ్చుచుండి
యిద్దేవు దర్శించి ♦ యెలమిఁ బ్రదక్షిణ, నతినుతిపూజాభి ♦ రతుల నలరఁ
తే. జేయుచుండుఁడు పూజ్యతఁ ♦ జెంది కడుఁ గృ
తార్థు లయ్యెద రెవ్వఁ డీ ♦ హరికి ధన్య
మానమున నించుక హవిస్స ♦ మర్పణంబు
చేసె నేని యతం డొందు ♦ సిద్ధపదము. 97

తే. ఒనర నుత్తరఫల్గునీ ♦ యుక్త మైన
హరిదినంబున వృషభంబు ♦ నందు నినుఁడు
మలయునప్పుడు వైశాఖ ♦ మాసమునను
రండు మీ రిందు మరలఁ బెం ♦ బండువుగను. 98

సీ. వచ్చి మీ రందఱు ♦ వైశాఖమునఁ బార, సిలి యర్ఘ్యపాద్యాభి ♦ షేచనములఁ
జందనాగరుఘన ♦ సార కాశ్మీరక, ద్రవధూపదీపనీ ♦ రాజనముల
మందార కేతకీ ♦ మల్లికా చంపక, నవతులసీదళ ♦ నివహములను
బనస రసాల రం ♦ భా నారికేళ ఖ, ర్జూరకాదికఫల ♦ స్తోమములను
తే. భక్తి దైవాఱఁ బానీయ ♦ భక్ష్యభోజ్య, లేహ్యచోష్యాదికముల నా ♦ లీకనేత్రు
భావనారాయణుని మహా ♦ ప్రభునిఁ దృప్తిఁ, జేసి తత్కృప వడయుఁడీ ♦ ప్సితము లొదవు.

తే. భావనారాయణార్పిత ♦ పావనప్రి, సాదములు గొని చనుఁడు మీ ♦ స్థానములకు
నివ్విభునను జ్ఞ వడసి యేఁ ♦ టేఁట నిట్లు, వచ్చుచుండుఁడు నియమంబు ♦ వాటిలంగ.

తే. భావనారాయణుని మహా ♦ ప్రభుని నీకు, భాసురం బగు వైశాఖ ♦ మాసమునను
గనుచుఁ బొగడుచు నుతుల న ♦ ర్చనల నిడుచు, జనుఁ డభీష్టఫలంబుల ♦ నెనయుఁ జెండి.

వ. అని తెలుపుచున్నయప్పద్మసంభవునకు దివిజమహర్షిపుంగవు లిట్లని విన్నవించిరి. 102

సీ. అఖిలాండనాయక ♦ యబ్జగర్భ సమస్త, నిర్జరనాథ వా ♦ ణీసహాయ
భావనారాయణ ♦ దేవుని సేవించి, సంతుష్టుఁ జేయ మే ♦ మెంతవార
మీవె సమర్థుఁడ ♦ వీక్షణధ్యానన, న్నుతినపర్యానమ ♦ స్కృతులయందు
నైన నీయాజ్ఞ గా ♦ దనక ప్రత్యబ్దంబు, వారెంబు నిచటికి ♦ వచ్చి దేవ
తే. దేవ బ్రహ్మాండనాయకు ♦ దివిజవంద్యు, నిందిరాధీశు సనకస ♦ నందనాది
పరమమునిగేయు బుధజన ♦ భాగధేయుఁ, గరము భజియించెదము భక్త ♦ వరదుఁ డనఘు.

వ. మఱియు నుత్ఫుల్లగండస్థలయుగళుండును బుండరీకదళాయతేక్షణుండును దరస్మిత
చంద్రికాలికాపసారితకలుషాంధకారుండును శంఖచక్రగదాధయపరిదర్శకభుజో

జ్జ్వాలుండును దమనమన్యుండును శ్రీవత్సకౌస్తుభాంభోధితనయావాసితవక్షుండును జగ
జ్జనధరుండును లీలాకేశవుండును శారదాంభోజనీకాశపదద్వయరాజితుండును
సర్వప్రభుండును నగు శ్రీమద్భావనారాయణమహాప్రభుసేవార్థంబు కళత్రబాంధవ్రా
తేతుల నై ధనుర్మాసవైశాఖమాసంబుల నీవెంబడి వచ్చుచుండెద మని విన్నవించు
చున్న సమయంబున శంభుండు భావనారాయణస్వామి నిట్లని వినుతించె. 104

## శంభుఁడు భావనారాయణస్వామిని నుతించుట.

తే. మహియు సలిలంబుఁ దేజంబు • మారుతాభ్ర
ములు మనోబుద్ధ్యహంకార • ములను భిన్న
వరణ లయ్యు నభిన్నతఁ • బరఁగి యేమ
హామహానిరూప మయ్యె న • య్యనఘుఁ గొలుతు. 105

వ. మఱియు నాబ్రహ్మస్తంబపర్యంతంబు స్థావరజంగమాత్మకం బగుజగం బెవ్వనిలీలాపరి
కరం బట్టినీకు నమస్కారంబు సేసెద. చతుర్ముఖసోమసూర్యపురందరాదిసమస్తదేవత
లు నెవ్వనితనుభూతంబుల పైతి మట్టినీకు నమస్కారం బీశ్వరత్వాభిమానుల మగు
మము బోంట్లఁ బ్రతిబోధించుటకై నారదునకు స్త్రీత్వంబును బురుషసంసర్గంబును బుత్త్రి
కతోదయంబును దత్పంచత్వంబున నత్యంతదుఃఖంబును గల్పించి క్షణమాత్రంబునఁ
బ్రమ్మఱ మహర్షిం జేసి పరతంత్రుండ వై పరఁగుచున్న నీమహత్త్వంబు దెలియ నెవ్వం
డర్హుండు నీవు నా కిట్టినిశ్చలబుద్ధి యొసంగు మని ప్రార్థించుచున్న సమయంబున
నారదుండు హరి కిట్లనియె. 106

## నారదుండు హరిని వేఁడుకొనుట.

తే. భావనారాయణ కృపాబ్ధి • దేవదేవ, నిఖిలలోకశరణ్య నే • నిన్ను శరణ
మందుదు నవారతంబు నా • యందుఁ గలుగు, వత్సలత నిందు నీ వుండ • వలయుఁ జుమ్మి.

సీ. పూజ్యమానసు లైన • పురుషులచేత నా, రాధ్యమానుండ వై • రహిని వారొ
నంగుత త్తత్కాల • సముచితారాధనం, బులఁ దృప్తిఁ బొందుచు • నలర వారి
కీప్సితార్థఫలంబు • లిడుచు శ్రీదేవియుఁ, భూదేవి నీళయు • భుజగవిభుఁడుఁ
బతగేంద్ర సేనేశ • పరివారములుఁ గొల్వ, వైకుంఠమున నుండు • వల నెసంగఁ
తే. చిరతరంబుగ నిమ్మహా • క్షేత్రమున వ, సించి యాశ్రితజనుల ర • క్షించుచుండు
సర్వసురవారభువనర • క్షణవిలాస, భావనారాయణ మహాను • భావ దేవ. 108

క. మంగళము నీకు శ్రితజన, మంగళదాయక మునీంద్ర • మానసవిలస
ద్భృంగాయమానవిగ్రహ, మంగళ మఖిలాండకోటి • మహితపిచండా. 109

సీ. మఙ్గళ మస్తు ర ♦ మాముఖాబ్జపతఙ్గ, మఙ్గళ మస్తు భు ♦ జఙ్గశయన
మఙ్గళ మస్తు సా ♦ మజరాజపరిపాల, మఙ్గళ మస్తు వి ♦ హఙ్గగమన
మఙ్గళ మస్తు మ ♦ న్మథసున్దరాకార, మఙ్గళ మస్తు క ♦ ల్మషవిభఙ్గ
మఙ్గళ మస్తు కో ♦ మలదివ్యవిగ్రహ, మఙ్గళ మస్తు ర ♦ థాఙ్గహస్త.
తే. మఙ్గళం తే కమలజాణ్డ ♦ మహితజఠర, సర్వపురవాస భక్తర ♦ క్షణవిలాస
భావనారాయణప్రభు ♦ వర సమస్త, మఙ్గళాని భవన్తు తే ♦ మదనజనక. 110

ఉ. మంగళ మిందిరావిమల ♦ మానసవర్యసరోరుహాళికిన్
మంగ మాశ్రితావన ♦ మగ్రకళావిలసద్గుణాళికిన్
మంగళ ముగ్రదానవత ♦ మస్సముదాయకరాళహేళికిన్
మంగళ మండజప్రవర ♦ మంజులపాలికి దేవమౌళికిన్. 111

వ. అని యనేకప్రకారంబులఁ బ్రార్థించుచున్న నారదమునీంద్రునకు భగవంతుండు మేఘ
గంభీరవాక్యంబుల నిట్లనియె. 112

## భగవంతుండు నారదునియెడఁ బ్రీతుఁ డగుట.

సీ. నారద యిందు ర ♦ మారమణీ భూవ్యథూ నీళలను వేడ్కఁ ♦ దోడఁ గూడి
మానితచ్ఛత్రచా ♦ మరపాణు లగుదివ్య, సూరిజనుల్ గొల్వ ♦ సుభగలీల
నాశ్రితావళి కిప్సి ♦ తార్థము లొసఁగుచు, నరువైభవంబున ♦ నుండువాఁడ
భువి మదీయక్షేత్ర ♦ ములు నూటయెన్మిది, గల వందు సర్వన ♦ గరముహాప్ర
తే. భావ మెంతయు నధిక మై ♦ పరఁగు దీని, రైదుకోసుల నుండుచ ♦ రాచరములు
మత్స్వరూపంబులునిజంబు ♦ మది నెఱుంగు, వినుతగుణగణ్య నారద ♦ మునివరేణ్య.
ఆ. మూఁడుదినము లిందు ♦ ముద మొప్ప నెవ్వాఁడు, నిలిచియుండు భక్తి ♦ నివ్వటిల్ల
నజ్జనుండు శతస ♦ హస్రాశ్వమేధఫ, లంబుఁ జెందు నిశ్చ ♦ యంబుగాఁగ. 114
క. జనుఁ డీక్షేత్రము దర్శిం, చినఁ బుణ్యం బొదవుఁ బ్రీణితిఁ ♦ జేసినఘనపు
ణ్యున కపవర్గము కరతల, మునకున్ వచ్చును నిజంబు ♦ మునివరతిలకా. 115
క. నరుఁ డంత్యమునందుఁ గశే, బర మిచ్చట విడిచె నేని ♦ భవముక్తుం డై
పరమపదప్రాప్తుం డగు, పరియొదవనికీవి నార్య ♦ జనులు నుతింపన్. 116

## గ్రంథ ఫలాదిస్తుతి.

వ. అని యిట్లు భగవంతుండు నారదునకుం జెప్పి దివిజర్షి వరులకు యథాస్థానంబులకుం బోవ
నాజ్ఞ యొసంగిన నంత బ్రహ్మాదిదేవతలును నారదాదిమహర్షులును భావనారాయణ

స్వామికి నమస్కారంబు లొనంగి చనిరి ముక్తికాసారనీరంబుల మునింగి భావనారాయణదేవుని దర్శించినవరుండు శుభసంతతులఁ బొంది పునర్జన్మరహితుం డగు నీక్షేత్రమాహాత్మ్యంబు వినిన వినిపించినఁ బఠించిన లిఖించిన సజ్జనుండు విష్ణులోకప్రాప్తుం డగు నని కుంభసంభవుండు శౌనకునకుం జెప్పిన విని వసిష్ఠుం డంబరీషున కెఱింగించిన నతం డత్యంతసంతుష్టాంతరంగుం డయ్యె. 117

సీ. వల నొప్ప బ్రహ్మాక్తి • వర్తపురాణోక్త, మై సర్పనగరమా • హాత్మ్య మలరు
నది యేను శాలివా • హనశకాబ్దంబులు, పాటింప వేయునా • ర్నూటడెబ్బ
దా ఱగుభావమ • హావత్సరంబున, భావనారాయణ • దేవ దేవు
నానతివలన ని • ట్లాంధ్రీం బొనర్చి యా, స్వామికి దేవతా • చక్రవర్తి
తే. కర్పణం బొనరించితి • నధికభక్తి, నిమ్మహాపుణ్యచారిత్ర • మిద్ధరిత్రి
నామధాకరతారార్క • మగుచు నజ్ఞ, నోత్తములయింట్ల నేప్రొద్దు • నుండుఁగాత.

చ. పరమకృపాలవాల నిజ • భక్తజనావనశీల యోగిహృ
త్సరసనరోమరాళ దివి • షన్మునిసంస్తుతిలోల దీనమం
దిరసురసాల సుప్రథిత • నిర్మలకీర్తివిశాల యక్ష కి
న్నర నర సాధ్య ముఖ్యనుమ • నస్సుముదాయనితాంతపాలనా. 119

క. అక్షుద్రభుజపరాక్రమ, శిక్షితదైతేయ నిఖిల • శిష్టవిధేయా
చక్షుగికర్ణకదంబా, ధ్యక్షాంగశయాన బుధవి • తాననిధానా. 120

తరలము. దర సుదర్శన శార్ఙ్గ నందక • ధారణా శుభకారణా
హరిహయప్రముఖాఖిలత్రిద • శావనా మునిపావనా
సురవిరోధివరూథినీపరి • శోషణా నతపోషణా
వరశకుంతకులాధినాయక • వాహనా నవమోహనా. 121

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వరకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితా
సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి
గంగనామాత్యపుత్త్ర సకలసంస్కృతాంధ్రలక్షణకళా కౌశలాభిరామ
తిమ్మకవిసార్వభౌమప్రణీతం బైనసర్పపురక్షేత్రమాహాత్మ్యం
బనుపుణ్యచరిత్రంబునందు సర్వంబును
దృతీయాశ్వాసము.

శ్రీశారదాంబాయై నమః.

# నీలాసుందరీపరిణయము.

అచ్చతెనుఁగుగబ్బము

## ప్రథమాశ్వాసము.

శ్రీలమరఁ దానకం బగుచుఁ ♦ జెన్నలరారెడు వెండికొండపై
మేలికడానిడాల్ పొలయు ♦ మిన్నెఱుజాబిలితాలమేనలో
వేలుపుటేఁడు నల్వాయును ♦ వెన్నుఁడుఁ గొల్వఁగ మంచుఁగొండరా
చూలిని గూడి వేడుకలఁ ♦ జొక్కెడు రేనెలతాల్పుఁ గొల్చెదన్.

## ఇష్టదేవతాదిప్రార్థనము.

సీ. అలరుపెంగడిమితోఁ ♦ టల నాడుపూఁబోఁడి, పూపవెన్నెలతేనిఁ ♦ బూనుచాన
కోరి యేనుఁగుమోముఁ ♦ గొడుకుఁ గాంచినతల్లి, చిలువతాలుపువేల్పు ♦ వలపుటింతి
తెలిబొబ్బమెకపుమే ♦ ల్తేజి నెక్కెడిదంట, చెడుగురక్కసిమూఁకఁ ♦ జిదుముదిట్ట
తొలుపల్కుగిల్కుటం ♦ చెలు గలయొలనాఁగ, యెల్లమేల్టెంకి యై ♦ యెనఁగుచాన
తే. యొనరఁ జెఱగంటి తెఱవల ♦ యుడిగములకు,నడరి యుడిపూనిబలుసిరు ♦ లిడెడునట్టి
గట్టుదొరపట్టి యొనలేని ♦ కనికరమునఁ, బొదలుచును మమ్ము ననయంబుఁ ♦ బ్రోచుఁగాత.

సీ. కొఱమాలి వినమిన్న ♦ కఱకురక్కసిఁ జెండి, పఱపుమీఁ జెనుబండి ♦ విఱుఁగఁ ద్రొక్కి
వెఱఁ గొప్ప ప్రేతల ♦ మొఱఁగి వెన్నలు మెక్కి, తఱి నూచి మద్దులు ♦ పెఱికి వైచి
యఱచేతఁ గొండఁ జా ♦ పఱు వొగడఁగఁ బూని, నెరిగిబ్బతొలువేల్పు ♦ మురి యడంచి
చిఱుతపాయపుగొల్ల ♦ తెఱవల వలపించి, మఱవక పసులఁ బ ♦ ల్మఱును గాచి
తే. వెఱ పెఱుంగక మదువునఁ ♦ నఱికి కడిమి, మొఱయుఁ దక్కరివినదారి ♦ బిఱునఁ దఱిమి
మఱియుఁ జేరగుతులువల ♦ నఱుము సేసి, వఱలుకఱివేల్పు నెద నెంతు ♦ గుఱి దలిర్ప.

ఉ. కమ్మనితెమ్మెరమ్మెరలు ♦ గ్రమ్మఁగ నిమ్మగుతమ్మిమేడలోఁ
దుమ్మెదకొమ్మ లెమ్మెలను ♦ దూకొని నీటుగఁ బాటఁ బాడఁగాఁ
గొమ్మని పూవుఁదేనియలఁ ♦ గూరిమి నామెత లిచ్చి నిచ్చలున్
నెమ్మది నందుపాల్కడలి ♦ నెయ్యపుఁగూఁతురు మమ్ముఁ బ్రోచుతన్. 4

క. తద్దయుఁ బొగడెద వేలుపుఁ, బెద్ద యనన్ జగములెల్లఁ ♦ బెంచుచుఁ బల్కు
మ్మద్దియతో నెఱతామర, గద్దియఁ గొలు వుండునల్లొ ♦ గంబులఁబ్రోడన్. 5

చ. బలుతెలిపుల్గువారువము ♦ బంగరువీణెయు మిన్కుటందెలుం
జిలుకతుటారిబోటియును ♦ జిందపుచన్నియమేనుఁ బొత్తముం
జెలువపుఁదెల్లదమ్మివిరి ♦ సింగపుగద్దెయుఁ గల్గి యొప్పున
ప్పలుకులచాన జా నలరు ♦ వల్కు లొసంగెడుఁగాత నిచ్చలున్ 6

ఉ. మ్రొక్కు లొనర్తుఁ గేలుఁగవ ♦ మోడిచి చొక్కపుఁగొక్కుజక్కిపై
నెక్కెడుబల్వజీరునకు ♦ నిమ్ముగ నమ్మినవారిమేల్పనుల్
చక్కఁగఁ జేయుదేవరకుఁ ♦ జక్కెర కొబ్బెరపండు లుండ్రముల్
మెక్కెడుపాఁపజందెముల ♦ మేటికి బత్తిని మాటిమాటికిన్. 7

ఆ. పుట్టఁ బుట్టినట్టి ♦ దిట్టయు దీవిని, బొడమినట్టిపున్నె ♦ ములగనియును
మొదలుగాఁగఁ గబ్బ ♦ ములు వేల్పుబాసను, గూర్చినట్టివారిఁ ♦ గోరి తలఁతు. 8

ఉ. మున్ను దెనుంగుఁగబ్బములు ♦ ముజ్జగముల్ పొగడంగఁ గూర్చి పే
రెన్నికఁ గన్నబల్లిదుల ♦ నిమ్మగుడెందపుఁదమ్మిలోపలం
బన్నుగ నిల్పి నిచ్చలును ♦ బాయక కూరిమితోఁ దలంచెదన్
నన్నయభట్టుఁ దిక్కనను ♦ నాచనసోముని నెఱ్ఱపెగ్గడన్. 9

క. ఎదఁ గుదు రగుబత్తిని గొ, ల్చెదఁ బలుపుట్టువులఁ గూరి ♦ చినదోసంబుల్
చిదుమంగా వేడుకపెం, ల్లిద మొదవెడుదెందులూరి ♦ లింగయగురునిన్. 10

ఆ. అనుచు నెల్లవేల్పు ♦ లను గొల్చి మును కబ్బ, ములను గన్నగాళ్ళ ♦ కులను దలఁచి
గురుని బత్తి నెంచి ♦ కోరి యచ్చతెనుంగుఁ, గబ్బ మే నొనర్పఁ ♦ గడఁగుతఱిని 11

## కవి కైనస్వప్నంబువృత్తాంతము.

సీ. ఏవేల్పు గుడితొల్పు ♦ తీవంచమోముల, తులువల బలుఁగొవ్వు ♦ దొలఁగ మీసె
నేసామి సామేన ♦ నేపొద్దు వలిగట్టు, దొరపట్టి నర్మిలి ♦ తోడఁ బూనె

నేఁ డేఁడు పనిమీఱ ♦ నీరేడుజగములఁ, బ్రోడయై యనయంబుఁ ♦ బ్రోవఁ జూచె
నేరాయఁ డెవఁడేని ♦ గారాపు టూడెంపు, జడదారులకు ముక్తి ♦ వడి నొసంగ
తే. మన్ను గేస్తుఁడు నగ్గియు ♦ మిన్ను నీరుఁ, బొద్దునెలగాడ్పు లివ్వాని ♦ రూపు లయ్యె
నట్టితెలిగట్టు మన్నీఁడ ♦ యైనదిట్ట, యొఱపు రాణింపఁ గలలోన ♦ నెక్కొనాఁడు. 12

సీ. పసిడిదిండిమెకపుర ♦ క్కపితోలు మొలఁ జుట్టి, కేల ముమ్మొనవాలు ♦ గీలుకొలిపి
చిన్నివెన్నెలకోవి ♦ సికపువ్వుగాఁ బూని, పెనుఁజంక నెకజింక ♦ పిల్ల నిలిపి
జడలలోఁ దెలినీటి ♦ చదలేటిజాల్వాఁటి, జాబొంద వెలిబూది ♦ మేన నలఁది
తోరంపుఁజిల్వరా ♦ తొడవు లిమ్ముగఁ దాల్చి, యెదఁ బుక్కపరములు ♦ కుదురుపఱిచి
తే. మోముఁదమ్మిని జిఱునవ్వు ♦ మొలక లెత్త, గుబ్బలుల కోనిగారాపుఁ ♦ గూఁతుతోడ
నుక్కు మిగిలిన బలుగిబ్బ ♦ నెక్కి నెక్కి, కొమరు దళుకొత్త మోలిఁ గ ♦ న్గొనఁగ నయ్యె.

క. అటువలెఁ గనఁబడి యెద మి, క్కుటమగు నక్కటిక మొదవ ♦ గుబ్బలిదొరయి
ల్లటపల్లుఁడు నను గన్గొని, దిటముగ నవు డిట్టు లనుచుఁ ♦ దెలియం బలికెన్. 14

సీ. నీతండ్రి గంగన ♦ నిచ్చ నిచ్చలు మమ్ముఁ, బూజించె నపరంజి ♦ పూలచేత
నీతల్లి లచ్చమ ♦ నే సంతసిలఁగ నో, ములు నోఁచెఁ బడమివే ♦ ల్పులకు నెల్ల
నీపినతండ్రు లె ♦ న్నికలు గాంచిరి జగ్గ, నయు సింగనయు నర్స ♦ నయును మిగిలి
నీతమ్ము లెలమి నెం ♦ దించిరి మమ్ము సిం, గనయు సూరనయుం జ ♦ గ్గనయుఁ జెలఁగి
తే. నీయనుఁగురాణి బుచ్చమ ♦ నెలఁత లెల్ల, మేలనఁ దనర్చె గట్టురా ♦ చూలిఁ గొలిచి
మానికంబవుగద కూచి ♦ మంచికొలము, నందరయఁ దిమ్మకవిరాయ ♦ యలర నీవు.

మ. మును శబ్దంబుల నెల్లఁ జెప్పి యెలమిం ♦ బొల్పొందుచు న్నాకు న
ప్పనముల్ చేసినవాఁడ వీ విపుడు గూ ♦ ర్పం బూను నీయచ్చపుం
దెనుఁగుంగబ్బము నిమ్ము నిచ్చలపుబ ♦ త్తి న్మెత్తియున్ బుత్తియున్
నెన రొప్ప న్సమకూర్చు చెప్పెడును నే ♦ నీయొద్దనే యుండెదన్. 16

క. అని నుడువుచు నద్దేవర, కనుమొఱఁగిన నపుడు మేలు ♦ గాంచి యెదను బా
యని వేడ్కఁ లాదవ నతనికిఁ, బని యొనరఁగ మ్రొక్కు లొనఁగి ♦ బత్తి దలిర్పన్.

## షష్ఠ్యంతములు.

క. లిబ్బులదొరచెలికానికి, గుబ్బలియెకిమీనికనుఁగుఁ ♦ గూఁతుమగనికిన్
బెబ్బులిరేడ్కిమ్మరితో, ల్చిబ్బిననతమిఁ గప్పుకొన్న ♦ బలువేల్పునకున్. 18

క. చుఱుకు గలయొక్క కోలను, గుఱిగాఁ దిగఁ బ్రోల్ల నేలఁ ♦ గూలిచి కడిమిన్
మెఱయుచు జేజేగములకుఁ, దఱుఁగని మే లిడినగిబ్బ ♦ తత్తడిదొరకున్. 19

క. తలఁచు నిరాహారులచి, క్కులు దొలఁగఁగఁ జేసి మనుచు ♦ గొనములఁ గనికిం
దులువతొలువేల్పుఁ గూటువ, బలితపుఁ బెన్నెగులుఁ జాలుఁ ♦ బయ్యరకుఁ దగన్,

క. నెలతాలఁ బోలునిద్దపుఁ, జెలిడాల్గలమేనిమేటి ♦ దేవర కెపుడుం
గొలిచినబంటులకోర్కులు, పొలు పొదవఁగఁ బిదుకు వేలు ♦ పున్మెదవునకున్. 21

క. పితరదొర కేట్రతాటన్, జతనంబునఁ దివియ మిగుల ♦ జడుపున నెదలో
వెత కుడుచుతపసిబిడ్డని, బ్రతికించి యనంబు గన్న ♦ బల్లిదున కొగిన్. 22

తే. అప్పనంబుగ నెలమితో ♦ నచ్చతెనుఁగు, బానచే నిప్పు డే నొన ♦ ర్పఁగఁ దొడఁగిన
నీల యనుపేరఁ దేజాన ♦ నిప్పటిల్లు, నింతిపెండిలికత తెఱఁ ♦ గెట్టు లనిన. 23

## కథాప్రస్తావన.

క. మును నైమిశ మనునడవిని, మొనసి నిరాహారిసింగ ♦ ములు పెక్కుకతల్
వినుమండి రోమహర్షణు, ననుఁగుంగొడుకునకు నిట్టు ♦ లని రిం పొదవన్. 24

క. జడదారిరాయ మాకుం, గడు నెలమిగ లచ్చిమగని ♦ కత యొక్కటి యే
ర్పడఁ దెల్పు మనుచు వేఁడినఁ, దొడరి యతం డపుడు వారి ♦ తో నిట్లనియెన్. 25

## మిథిలవర్ణనము.

తే. వినుఁడు బల్లిదులార మీ ♦ వీను లలర, నిచ్చలంబుగఁ దెల్పెద ♦ దచ్చికడల
నెన్నఁదగి వన్నియల కెల్ల ♦ నిక్కయగుచుఁ, బుడమిలోపల మిథిలనాఁ ♦ బ్రోలు వెలయు.

సీ. వెలలేనివలుఁదక్రొ ♦ న్నెలతాలమాడువు, లద్దంపుఁదరఁగమె ♦ త్తములు గాఁగ
రంగుబంగరువుమె ♦ ఱుంగుటరంగులు, నిద్దంపుటీనుకతి ♦ న్నియలు గాఁగఁ
గులుకుఁబాయపురాచ ♦ తలిరాకుఁబోఁడులు, పగడంపుఁదీవజొం ♦ పములు గాఁగ
మేటిపఁగ్గొమ్ముల ♦ మెకపురాతుటుములు, బలితంపుఁబఱపుగు ♦ బ్బలులు గాఁగ
తే. వన్నియలుమీఱిచెలువారు ♦ వారువములు, కొమరుదలుకొత్తుబలుమాని ♦ కములు గాఁగఁ
బొంకముగ నెల్లసిరులకుఁ ♦ డెంకి యగుచుఁ, బాలమున్నీటిపగిది నా ♦ ప్రోలు దనరు,

ఉ. పున్నమచందురుం దెగడు ♦ పొంకపుమోములరాచకన్నియల్
గ్రొన్నెలతాలమేలిపని ♦ కొప్రపుమేడల నాటలాడ నా

యన్నులకుల్కులేనగవు ♦ లచ్చపువెన్నెల లంచుఁ ద్రిమ్మరున్
వెన్నెలపుల్గుమొత్తములు ♦ వేడుక నబ్బలుఁబీట మాటికిన్. 28

చ. మినుకుఁగడానిబంగరువు ♦ మేడలసోరణగండ్లవెంట లేల్
చనియెడిరిక్కమొత్తమును ♦ జక్కఁగఁ జూచి మెఱుంగుఁబోఁడు లి
చ్చను బిడికిళ్లఁ బట్టి యవి ♦ జాతి చనం దమగోళ్ల చుక్కలం
చును నెడ నిల్చి చే వదలి ♦ చూచుచు నుబ్బరపోదు రందులన్. 29

చ. పగడపుఁగంబముల్ నిలిపి ♦ పన్నినముత్యపుఁజప్పరంబులన్
నిగనిగ లాడుకుందనపు ♦ నిద్దపుగోడల నాఁడెమైనము
త్తిగరతనంపుజల్లుఁబని ♦ తిన్నియలున్ బలుదమ్మికెంపుటా
జిగితలుపు ల్గడు న్నెఱయుఁ ♦ జెన్ను దలిర్పఁగఁ బ్రోల నెల్లెడన్. 30

తే. ఇగురుఁబోండ్ల కగడ్తలో ♦ నీఁదుచిలున, చెలువ లిడుతమ్మికెంపులుఁ ♦ జెలఁగికోట
కొమ్మలం దాడుతెఱగంటి ♦ కొమ్మ లిడెడు, వేల్పుదొరమానికములు న ♦ వ్వీటఁ దనరు.

తే. ప్రోలిపగ్గోటకొమ్మలఁ ♦ బులుఁగుటాలు, గతిక యని డాసి చెంతఁ జే ♦ క్కడపుసింగ
ములను గన్గొని వడుచక్కిఁ ♦ బోవ వెఱచి, ప్రాగ్దుతేజీలు బలువడిఁ ♦ బోవుఁ గడల. 32

క. పన్నుగ నందలియేనుఁగు, గున్నలపై మావటీండ్రు ♦ కోరిక లడరన్
మిన్నేటిపసిఁడితామర, క్రొన్ననలను వన్నె మీఱఁ ♦ గోయుదు రెపుడున్. 33

తే. పొడుపుమలనుండి పడమటి ♦ కడలి కరుగఁ, బవలునలుజాములును బట్టుఁ ♦ దొవలసూడు
తత్తడుల కని మాటలో ♦ దచ్చికడలఁ, బఱచి క్రమ్మఱు నచటిబా ♦ బాతుటుములు.

క. నలుమొగములఁ దా నాలుగు, తొలుపలుకులు నదువు లేమి ♦ దొడ్డని నలువం
బలికి కలచదువు లెల్లను, బలుకుదు రొక్కొక్కనోరఁ ♦ బాఱులు వీటన్. 35

చ. కలిన నెదిర్చినేనిఁ దిగ ♦ కన్నులవేలుపు నైన మార్కొనం
దలఁపుదు రెద్ది వేఁడిన నె ♦ దం గని మానక జన్నిగట్టుఁబె
ద్దలకును వేదసాదులకుఁ ♦ దద్దయు నిత్తురు ప్రోల నెప్పుడుం
బొలుపు దలిర్ప రేవెలుఁగు ♦ ప్రొద్దుకొలంబులరాచసింగముల్. 36

ఆ. తోలుదాల్పునుఁగు ♦ తొమ్మిదిపాఁతిఱల్, రొక్క మున్న దనుచు ♦ నిక్కఁగాని
లెక్క కెక్కుడైన ♦ రొక్కంబుఁ దఱుఁగని, కొలుచుఁ గలదు ప్రోలి ♦ కోమటులకు

తరలము. మొలకఁ జెల్లనిబట్ట లేకయు ♦ ముచ్చటం గలు ద్రావుచుం
బొలము దున్నఁగ నోడి నాఁగలి ♦ పూని త్రిమ్మరు నంచు ని
చ్చలును బల్కుచు నుందు రాకతె ♦ సామియన్నను దట్టపుం
గలుముల న్వెలుఁగొందె యచ్చటి ♦ కాఁపుఁబెద్దలు తద్దయున్. 38

చ. కలుకమిటారిగుబ్బలును ♦ గ్రొమ్ముడులు న్నిగిగొనులుం బిఱుం
దులుఁ గదలంగఁ జిల్కలను ♦ దోలు నెపంబున నెల్లి లెత్తి గా
జులు గలుగల్లనం జుఱుకుఁ ♦ జూపులచేఁ దెరువర్లడెందముల్
గలఁపుదు రందులం బొలము ♦ కాపరికాఁపుఁదుటారికత్తియల్. 39

చ. పగడపుఁదీఁగఁలో తళుకు ♦ బంగరుబొమ్మలొ క్రొమ్మెఱుంగులో
తొగచెలితున్కలో మరుని ♦ తూపులొ బల్ రతిసంపుఁబేటలో
సొగసులదీవులో యనుచుఁ ♦ జూపఱు లువ్విళు లూర నందులం
బొగడికఁ జెంది యందములఁ ♦ బొల్తురు నీటుగ నాటచేడియల్. 40

## ధర్మఁ డనుతేనివర్ణనము.

క. అర్వి డేలు క్షే లని, దవ్వులదొర లెన్న మిగుల ♦ ధర్మఁడు దనతోఁ
జివ్వకు నెదురై నిలిచిన, ముప్వరువేలుపుల నైన ♦ మొనసి కలంచున్. 41

సీ. వెడవింటిబలుదంటఁ ♦ బోడనూపఁగా నీక, తోలుదాలువు నెక్క ♦ శూల కనిచి
తోలుమొగుల్తుటుముల ♦ దూదియ ట్లవియించి, కలువలచెలికాని ♦ వెలి యొనర్చి
గాలిమేఁతరి కేనిఁ ♦ గా లూనఁగా నీక, కడలి నెల్లప్పుడు ♦ నడలఁజేసి
వెడఁదమోము మెకంబు ♦ నడవుల డాఁగించి, గట్టులయొకిమీనిఁ ♦ గడకుఁ ద్రోచి
తే. చక్కఁదనమున వాసిని ♦ జాగమునను, జిగిని మాటల లోఁతున ♦ మగతనమున
నిచ్చలంబునఁ గడలఁ దా ♦ నెచ్చుగాంచి, పొగడికలఁజెందు నెపుడున ♦ ప్పడమి కోఁడు.

సీ. ఎనలేనిమగఁటిమి ♦ నెనఁగువాఁ డగుటకుఁ, బొం చుండి కోఁతిని ♦ ద్రుంచెఁ జేని
కోర్కు లెల్లను సవు ♦ కూర్చువాఁ డగుట కూ, రక చుప్పనాక మ ♦ రల్పఁ జేని
కనికరంబుల కెల్ల ♦ నునికిప ట్టగుటకుఁ, బొలదిండ్లఁ బొలియింపఁ ♦ దలఁపఁ జేని
యుడివ్రానికలుముల ♦ నడరు చుండుటకుఁ గా, ఱడవుల దుంపలు ♦ గుదువఁ జేని
తే. బంతితేరులపంటవ ♦ లంతి కేని, కొడుకు దొర యగు నతనికిఁ ♦ గడిమి నీగిఁ
గనికరంబున సిరి నంచుఁ ♦ గడఁగి పెద్ద, లెన్న నారాచజాబిలి ♦ నెన్నుమీఱు. 43

క. పిడికిటనంబున జలమును, గొఱకొఱ యీలెనిగొనము ♦ గుఱి దప్పటరయం
దుఱుతును బిగియును గల్లరు, సెలుఁగఁ దళం డించు కయిన ♦ సెల్లెవలందున్.

సీ. జగడంపుటోరెంపు ♦ జడదారి కడ కేఁగి, చదలేటి తెలినీట ♦ జలక మాడి
తెఱగంటిదొరయింటి ♦ తెలిమ్రాఁకు లెగఁ బ్రాఁకి, పల మెప్పఁ దలిరీవి ♦ కెలవ మెలఁగి
పలుచందములఁ జింద ♦ ములఁ గ్రిందు పడఁ జేసి, సెలతొల్పు బలు వేల్పు ♦ చెలువు వన్నె
చల మూని యలరేనుఁ ♦ గులమూడు దిగవాడి, వగతాలఱిగి సెలఁ ♦ దగుచుఁ దగడి
తే. ముత్తియంబుల నురువుల ♦ మొల్లవిరుల, మంచుసోనలఁ జొక్కులి ♦ వంచగముల
సెంచి కొంచక తనయనం ♦ బెల్లకడల, వెలుఁగ వెలుఁగొందు నారాచ ♦ వేల్పు కోఁదు.

క. వెంగలియుఁ బిటికివాఁడును, దొంగయుఁ గొండీఁడుఁ బేద ♦ తులువయు ననికిన్
లొంగినవాఁడును లేఁ దర, యంగా మందునకు నైన ♦ నద్దొరపుడమిన్ 46

## కుంభకుఁ డనుగొల్లదొరకత.

క. ఆరామానిక మెప్పడు, గారవమునఁ బెనుప నందుఁ ♦ గదలనిసిరులం
గేరుచుఁ గుంభకుఁ డనియెడి, పేరిటిగొల్లదొర యొకఁడు ♦ పేర్మిఁ జెలంగున్. 47

తే. వేలుపుల కోఁడు దన కొక ♦ వెల్లమొదవె
గల దనుచు నిక్కు నింతియు ♦ కాని యిట్లు
గలవె పలువన్నియలగిడ్డి ♦ కదుపు లంచు
నెంచుచుండు నతం డెందుఁ ♦ గొంచు లేక. 48

సీ. అడిగినఁ గాదుకక ♦ పుడమివేల్పులకు ని, చ్చులుఁ బాఁడిమొదవులఁ ♦ జాల నెనఁగుఁ
బేదగేస్తులఁ జేరఁ ♦ బిల్చి కోరినయన్ని, దుక్కిటెద్దులఁ బల్మి ♦ తోడ నిచ్చు
మురువన్నెఁ గరఁకమై ♦ వెదకి తా రావించి, నెమ్మిఁ గగ్గొని రోగి ♦ రమ్ము వెట్టు
వెడపక గిముడ ♦ కేతెంచువిందుల, కెలమి పల్యాలును సా ♦ మ్ములు నొసంగుఁ
తే. జెలిమికాండ్రను బెద్దలఁ ♦ గొలమువారిఁ, గూరిమి దలిర్ప సారెకు ♦ గారవించు
నొరయురు దగుఁ బుడమిపై ♦ నరసి చూడ, గొల్లరొకిమీని నాఁడెంపు ♦ గొనము లెల్ల.

తే. చుక్కలను వానచినుకుల ♦ నిక్కువముగ
లెక్క యిడవచ్చుఁ గాని పెం ♦ పెక్కు యెపుడుఁ
బుడమి యీనినతెఱఁగున ♦ నడరునతని
తొడుకులం దల్లుగ లెక్క ♦ యిడఁగ రాదు. 50

క. అమ్మేటిగేస్తునకుఁ గడు, నెమ్మి యొనర్చుచును నిచ్చ ♦ నివ్వలు బలుపు
స్సొమ్ముల ధర్మ్యద యనియెడు, కొమ్మ దనరు నెల్లమేలి ♦ గొనములప్రోవై. 51

సీ. అనయమ్ముఁ బెఱయిమ్ము ♦ లను ద్రిమ్మరుచు నుండు
చలివెలుంగునునుంగుఁ ♦ జెలియ లెవరొ
పెనుజాఁగ లై ప్రోఁగు ♦ చును మోనలకు వేఁగు
నలుమొగంబులవేల్పు ♦ చెలువ దొరయె
జగమ్ముఁ దగుదొడ్డ ♦ నత్తి గానై బెదరించు
గట్టుల రొకిమీని ♦ పట్టి జతయె
పలుకోఁడులకు సూడు ♦ బలియించి పొలియించి
లలిఁ గేరుపంటవ ♦ లంతి సరియె

తే. యివ్వెలందుక కని తన ♦ యీడుచేడె, లందఱును డెందముల నుబ్బి ♦ యాడుకొనఁగఁ
జెలఁగి నాఁడెపుఁబుడమిజే ♦ జేలగములఁ, బ్రోదిసేయుచు నెపుడు న♦ప్పొలఁతి యలరు.

క. ఉడివ్రానిసిరుల నిటువలెఁ, దడవెడునయ్యాల్మగల్లఁ ♦ దనియింతురు సొం
పడర సిరిదామఁ దనునొక, కొడుకును మఱి నీల యనెడు ♦ కూఁతు రొకర్తున్.

## నీలవర్ణనము.

క. అచ్చిన్నికన్నెసోయగ, మచ్చెలువుంజిల్వచెల్వ ♦ లందును మఱి య
య్యచ్చరచేడియలందును, నిచ్చలుఁ బరికింపఁ గలుగ ♦ నేర దొకప్డున్. 54

క. చన్నులు జక్కవగిబ్బలు, కన్నులు చెన్నలరునల్ల ♦ కలువలు పిఱుఁదుల్
దిన్నెలు వన్నెలగని య, య్యన్నులతలమానికంబు ♦ నలవియె పొగడన్. 55

సీ. గొన బారునూగారు ♦ కొదమతుమ్మెదబారు, బలుగుబ్బపాలిండ్లు ♦ పసిఁడిగిండ్లు
నునుఁగావిజిగిమోవి ♦ ననతేనియలబావి, దొరమించుమైరంగు ♦ తొల్మెఱుంగు
నాఁడెంపుజప పెంపు ♦ నాఁచుతీవలగుంపు, కలికికన్గవడాలు ♦ గండుమీలు
పొగడొందుమొగ మెందుఁ ♦ దొగలగాదిలివిందు, జిగి లేఁగవునుఁదీవ ♦ మొగులుత్రోవ

తే. తఱులు తరఁగలు చేతులు ♦ తమ్మివిరులు, తొడ లనంటులు పిక్కలు ♦ దొనలు తళుకుఁ
జెక్కుటద్దంబు లడుగులు ♦ చెంగలువలు, బొమలు సింగిణు లమ్మించుఁ ♦ బోఁడి కరయ.

ఉ. చిందమునందముం దఱుముఁ ♦ జేడియకుత్తుక క్రొత్తకప్రపుం
గందముచందముం దెగడుఁ ♦ గన్నియ నెమ్మెయితావిపిండు లేఁ

చెందొవవిందువన్నియని ♦ నీ యనుఁ బైదలి నెన్నెవల్ బళీ
కుందన మెందుఁ గల్ దొరయు ♦ కొమ్మని గారవుమేనిచాయకున్. 57

క. సెలఁతుక చిఱునగవులు వె, న్నెలలం గని నవ్వు లేవు ♦ నిద్దపుఁగులుకుం
బలుకులు చిలుకల పలుకఁగఁ, బలుకుం బలుకులుగ ఫ్రాలు ♦ బలుమగఱాలన్. 58

తే. అట్లు తేజప్పనమ్ము సౌ ♦ యగముఁ గల్గి, చెన్ను మీఱుచు నున్నయ ♦ య్యన్నుమిన్నఁ
గాంచి తలిదండ్రు లెంతయు ♦ గారవమున, నుల్లమున నుబ్బుచున్న చో ♦ నొక్కనాఁడు.

## కుంభకునిపాలి కొక బ్రాహ్మణుఁడు వచ్చుట.

సీ. తిగరేక లేర్పడ ♦ దిద్దిన నొసలిను, న్వాలిబూదిబొట్టురం ♦ గులు సెలంగ
సరవిఁ జిచ్చఱకంటి ♦ దొరకంటిపేరింటి, పేరులు పేరెదఁ ♦ బెంపు మీఱ
మొలఁ బింజె వట్టి చెం ♦ గులు మాటి కట్టిన, వలిపనీర్కావిడో ♦ వతి సెలంగఁ
బైఁ గప్పుకొన్నహొ ♦ బట్టుదుప్పటి మెఱుం, గులు నల్గడలఁ గ్రమ్ము ♦ కొని వెలుంగఁ
తే. బొత్తములు మేల్కొకాయి పల్ ♦ ముత్తియంపుఁ
బోఁగులును జాల జన్నిదం ♦ బులును గొడుగు
గిండి చెంబును గల్గి ముం ♦ గిటికి వచ్చి
నిలిచె నడి నొక్కనాఁడెంపు ♦ నేలవేల్పు. 60

చ. నిలిచినఁ జూచి గొల్లదొర ♦ నిండినబత్తిని గేలు మోడ్చి య
బ్బలియుఁ డొసంగుదీవనలఁ ♦ బల్మఱుఁ గైకొని గొప్పతమ్మికెం
పులు గదియించినట్టి జిగి ♦ పుత్తడిముక్కాలిపీఁటమీఁద ని
వ్వలముగ నుంచి పూజ లిడి ♦ చయ్యన నాతనితోడ నిట్లనున్. 61

తే. పుడమిదయ్యమ యొందుండి ♦ వెడలి వచ్చి, తిటకు రాఁగల్గ మేమి మా ♦ కెఱుఁగఁజేయు
మెచ్చుమిముబోఁటిపెద్దలు ♦ వచ్చు టెల్లఁ, దోడుతోడనె మేలు చే ♦ కూడఁగాదె.

తే. అనుడు నగ్గొల్లతేనిఁ గ ♦ న్గొని కరంబు, సంతసంబున నలరి య ♦ జ్జన్నిగట్టుఁ
గొలముతలమానికము తన ♦ వలఁతితనము, గనఁబడఁగ నిట్టులని తెల్పఁ ♦ గాఁ దొడంగె.

## బ్రాహ్మణుఁడు కృష్ణుని లీలలం దెల్పుట.

క. విను నీకు బావ యగునం, దునిచెంగటనుండి యొమ్మె ♦ తో నీకడకుం
జనుదెంచితి నబ్బల్లిదుఁ, డనుపఁగ మీసేమ మెల్ల ♦ నారయుకొఱకున్. 64

క. కడు నిడుమలఁ బడి వా రి, ప్పుడు మునుపటినెలవు వదలి ♦ పోఁకు మిగులఁగం
దొడుకులకు బృంద యనియెడు, నడవికిఁ గాఁపురము వచ్చి ♦ రలజడి మీఱన్. 65

క. మిగులఁ గడగండ్లఁ బడియుం, డెగకయ వారెల్ల నిపుడు ♦ నీమేనల్లుం
డగుకతివేలుపుకతమున, నెగి మనుజులతోడ నిల్చి ♦ యున్నారుసుమీ. 66

తే. అతఁడు గావించుకర్జంబు ♦ లరయ నెక్కు, మోము గలిగినమానిసి ♦ యేమి దెలుపు
మీఱఁగా నాలుగైదాఱు ♦ నూఱుపదులు, నోళ్లు గలవారికిని బూని ♦ నుడువరాదు.

క. విను సిరిమంతుఁడు కడువేఁ, గున నడరెడుపుడమిపడఁతి ♦ కోఱికను జేజేల్
మను వేఁడుకొనిన మానిసి, తనము గనినవెన్నుఁ డతఁడె ♦ దం బరికింపన్. 68

క. ఆచంద మెల్ల దిటముగ, నీచెవులకుఁ దనివి దీఱ ♦ నే నెఱిఁగింతున్
రాచపను లిపుడె తలఁపం, జూచుకొనక యాలకింపు ♦ ప్రసుక్కని తెలివిన్. 69

సీ. మును సోఁకుమూఁకల ♦ మోవ నోపక నేల, చేడియ దలఁకి జే ♦ జేలఁ గూడి
చదువులవేలుపు ♦ మొదలు వెన్నునిచెంత, కరిగి చాఁగిలి మ్రొక్కి ♦ నరగ లేచి
యాయన కత్తెఱం ♦ గంతయు నెఱిఁగించి, జియ్య యిప్పని జాగు ♦ సేయఁ బోక
కావింపవే యని ♦ కడు వేఁడుకొనిన న, వ్వేల్పుల కవ్వేల్పు ♦ వెఱపు దీఱ
తే. నిప్పని యొనర్తుఁ బొండు మీ ♦ రిండ్ల కనుచు
ననిచి ననిచినకూర్మితో ♦ నపుడు తొగల
యనుఁగుకోలమున వసుదేవుఁ ♦ డనెడుదొరకుఁ
గొమరుఁడై పుట్టె నెంతయుఁ ♦ గొమరు మిగుల. 70

ఆ. పుట్టి కంసుఁ డనెడు ♦ నట్టిరాకాసుల, కునివలన నూడు ♦ తోనె పూని
నందునింటఁ జేరె ♦ నందునియిల్లుటా,లగుయశోద పాపఁ ♦ డనుచుఁ బెనుప. 71

తే. అత్తెఱంగునఁ బెనుచు చు ♦ న్నంత నెక్కు,మొడను బూతన యనుపేర ♦ నడరుపెరసు
వల్లద్రావుడుఁబడఁతి మ ♦ త్తిల్లి చేరి,వినవుఁబాలిడఁ గనిదాని ♦ యుసులు గొనియె.

ఆ. దండఁ గొండపోల్కి ♦ నుండుచో నెండెడ, దండితనము మీఱ ♦ నండగొనక
పిండిపిండిగాఁగ ♦ రెండుకాళులఁ దాఁచి, దండిబండిపాలను ♦ దిండిఁ జెండె. 73

క. దొరఁకొని తనుఁ బొదివి కడున్, నరగను జదలికిని నెగిని ♦ జనుచేరజపుం
గరువలిబలుతోలుజేజే, నరుదుగ గుదెతాల్పువీటి ♦ కనిచెం గడమిన్,

సీ. బుడుతకల్వలవిందుఁ • బోలు నెన్నొసలిపైఁ, జెలువంపు రారేక • చిందులాడ
మొలఁ బట్టుదిండుపైఁ • జెలువొందుగంటలు, బంగారు మొలత్రాడు • రంగు లీన
నెదఁ గ్రొత్తపులిగోరు • లొదవినపతకంబు, బలుముత్తియపుసరం • బులుసు బాగలఁ
జేతుల రతనంపు • జిలుఁగుటుంగరములు, మురువులు వెనలేని • మురువు సూప
తే. మెట్టదమ్ముల నందియల్ • బిట్టు మొరయ, దిట్టతనమునఁ జెలరేఁగి • పట్టపగలె
నెట్టుకొని యొల్లవ్రేతల • నట్టులందు, గుట్టు లరయుచు మెలఁగు న • ప్పట్టి మఱియు,

సీ. తలిరుఁబాయపుముద్దుఁ • జెలువలఁ గనుఁగొంటి, వలరాచపనులకు • వలసి పిలుచుఁ
జల్ల లమ్మఁగఁబోవు • గొల్లకొమ్మల నడ్డు, కొని పిగ్గ లెసలించి • యొనసి కేరు
మగలతో నిదురించు • మగువల మఱపించి, మగచెయ్వు లొనరింప • మదిఁ దలంచు
నారాటమునఁ బొంగి • నీరాటరేవులఁ, గాచి కన్నెల బల్మిఁ • గవయఁ జూచుఁ
తే. జిన్నిపాపలఁ గూడి బ • ల్మున్నరకల, నన్నిగీముల నన్నక • నన్నఁ దూఱి
యున్నమీఁగడ పెరుఁగుపా • ల్వెన్న జున్ను, లన్నియును గొల్లవాను న • వ్వన్నెలాఁడు.

సీ. పెనుమిన్కుఁగొనత్రోవ • లను మెలంగెడు కోఁడు
చెలఁగి వ్రేతలయింట్ల • మెలఁగుచుండుఁ
గోరి నిరాబారు • లారసి కనలేని
బలియుండు గొల్లలఁ • బాయ కుండుఁ
గడఁగి జన్నపుఁదిండ్లు • దొడరఁ ద్రిమ్మరుప్రోడ
కుఱ్ఱలగమితోడఁ • గూడి యాడుఁ
గలిమిపూఁబోఁడితోఁ • గదిసి కేరెడుమేటి
గొల్లకన్నియలతోఁ • గూడి కేరు
తే. లెక్క లిడరాని రాయంచ • జక్కిజోదు, గ్రుడ్డుఁబనఁటులు నింపారు • గొప్పబొజ్జఁ
బూను పెనుదంట వ్రేపల్లె • లోనఁ గల్గు, జున్ను పెరుఁగులు మ్రుచ్చిలి • జుఱ్ఱుచుండు.

వ. అంత. 78

క. బిట్టలిగి వ్రేత లాగిఁ దన, రట్టడిచందములఁ దెల్పి • రాయిడి వెట్టం
గట్టలుకఁ దల్లి ఱోలం, గట్టిన వడి నేఁగి మద్ది • కవ పెకలించెన్. 79

ఆ. అట్టియావడులకు • బిట్టు గాసిలి గొల్ల, లెల్ల బృందలోని • కిపుడు సేరి
రందు విసపుమ్రాఁకు • లై యున్న చెడుగురే, ద్రిమ్మరుల నడంచి • తమ్మికంటి. 80

సీ. బంగారుఁదగటుదు ♦ ప్పటి బిగ్గ మొలఁ జుట్టి, కేలఁ జొక్కపుఁబిల్లఁ ♦ గ్రోలు పట్టి
పెంపారుబలునెమ్మి ♦ పించె మాదలఁ బూని, చెవిని జేఁకటిక్రమాని ♦ చివురు దుఱిమి
సోగముగా నొసలఁ గ ♦ స్తురిబొట్టు సవరించి, క్రొన్ననసరము ల ♦ క్కున నమర్చి
గురివెందపూసపే ♦ రోరయ సందిటఁ గట్టి, సన్నంపుసెలగోల ♦ చంక నిఱికి
తే. చెలిమికాండ్రను గూడి ని ♦ చ్చలము మీఱఁ
గడఁకతో నాలకదుపులఁ ♦ గాచుకొనుచుఁ
గొమరు దళుకొత్త ననయంబు ♦ జమునపొంత
మెలఁగు నెనలేనిపహొయల న ♦ మ్మేటివేల్పు. 81

తే. మరుని ఱేఁని జేజేల ♦ దొరకొమరునిఁ, బూపనెలతొల్పు చెలిపట్టిఁ ♦ బోలఁజాలు
వానిచెలువంబు నడువుల ♦ ఱేని కైనఁ, బూని దిటముగ వ్రాయవ్వఁ ♦ బోల దెందు.

సీ. తెలిదమ్మిఱేకులఁ ♦ దెగడుకన్నులవాఁడు
తొగలనెచ్చెలి నేలు ♦ మొగమువాఁడు
మించునందము మించు ♦ మెఱుఁగుఁజెక్కులవాఁడు
కొదమతేఁటులఁ గేరు ♦ కురులవాఁడు
మెట్టదమ్ములపొల్పు ♦ మెట్టుమెట్టులవాఁడు
తరఁగచాలు నదల్చు ♦ తఱులవాఁడు
వలుఁదచిందము నెగ్గు ♦ వలుకుకుత్తుకవాఁడు
జడలమెకంబుఁ బో ♦ ల్నడుమువాఁడు
తే. మొల్లమొగ్గల నెనయుప ♦ ల్వానలవాఁడు
పొదలుచిగురాకు దొరయుకెం ♦ బెదవివాఁడు
తొలుమొగుల్ వేగ తఱుముమై ♦ చెలువువాఁడు
చెన్నుగలవాఁడు వలఱేనిఁ ♦ గన్నవాఁడు. 83

## కుంభకునికనుసన్న చే నీల బ్రాహ్మణునకు మ్రొక్కుట.

క. అని యుత్తెఱఁగునఁ బాఱుఁడు, వినిపించిన గొల్లఱేఁడు ♦ వేడ్కలు మదిలో
నన లెత్తఁగఁ దవ్రమోలం, గనుపట్టుననుంగుఁబట్టిఁ ♦ గనుఁగొల్పుటయున్. 84

సీ. కొదమతుమ్మెదదిమ్ము ♦ నదలించు ముంగురు, ల్మొనలిపై ముసరి తుం ♦ పెసలుగూయ
జిలుఁగుఁబయ్యెదలోనఁ ♦ దులకించుకొండెచ, న్నుబ్బగడలు డాఁగురు ♦ మూఁతలాడ

గొప్పపిఱుందుఁ బ్రేఁ • గునఁ దడఁబడుచడల్, గుడుగుడుగుంచ మిం • పడర నాడ
మురిపంపునగవులు • ముద్దులేఁజెక్కులఁ, బొదలుచు వెన్నెల • ప్రోవు లాడ
తే. గొనములకు నెల్ల నాటప • ట్టనఁగఁ జాలి, జాళువాబొమ్మపోల్కి న • న్నెలవెల్గు
జెంకతాలుపుచెంగటఁ • జేరి యడుగుఁ, దమ్ములకు మ్రొక్కి లిడి యున్న • కొమ్మఁ జూచి.

క. పలుతెఱఁగులదీవన లిడి, వలనుగ నత్తమ్మిచూలి • వంగడపుంజా
బిలి యలతేనిం గని యి, ట్లాలి యెవ్వరిపడుచు తెలియఁ • జెప్పుము దీనిన్. 86

నీలకుఁ దగినవరునిగుఱించి బ్రాహ్మణుఁడును గుంభకుఁడును మాటాడుట.

క. అరచేతివ్రాలు చూచిన, దొర యెందును లేనిదొడ్డ • దొరఁ జేకొని బల్
సిరుల నిరవందఁగల దీ, విరిఁబోఁడి జగంబులెల్ల • విరివిగఁ బొగడన్. 87

తే. గొప్పకన్నులు నిడువాలుఁ • గురులుఁ జెలఁగు
కొనుఁ గెంజాయ నలరుకే • ల్గవయు నడుగు
లును మొన ల్గలపలుచాలు • పును దనర్చుఁ
గన్నియలమిన్న కివియె మే • ల్చిన్నెవన్నె. 88

చ. అనుటయు బాఁపనయ్య కతఁ • డర్మిలి నిట్లని పల్కె దేవరా
విను మిది నాదుపట్టి కడు • వేడుక నెప్పుడు నీల యంచు నీ
గొనముల ప్రోకఁ బిల్తు మిది • గో నిపు డీననఁబోఁడి కంద మా
పెనిమిటిఁ గూర్చి సొం పలరఁ • బెండ్లి యొనర్ప మదిం దలంచెదన్. 89

క. ఈకన్నియకుం దగునొక, రాకొమరుని నరసి నిబ్బ • రంబుగ నిపుడే
మా కెఱిఁగింపుఁడు తెలియ, న్నీకుం గనరాని దొకటి • నేలం గలదే. 90

క. నందుఁడు మాకున్ గాదిలి, బందుగుఁ డాతనికి నెజ్జ • బాఁపఁడ వగుటన్
డెందమునకు నీపలుకులు, పొందుగఁ బ్రాఁబల్కునుడువు • పోలికనుమ్మీ. 91

చ. కొలమును గల్మి తాల్మియును • గూర్మియుఁ దెంపును జవ్వనంబునుం
జెలువము విద్దెయున్ గొనముఁ • జేవయుఁ బ్రోడతనంబుఁ దల్చియుం
గలిగినపిన్నపాపనికిఁ • గన్నె నిడందగు నంచుఁ దీర్పరు
ల్పలుకుదు రట్లుగావున వ • లంతికి నీ కిఁకఁ జెప్ప నేటికిన్. 92

తే. అనిన నతఁ డాతనికి నిట్టు • లనుచుఁ బలికె, వినుము నాయఁడ నామాట • వీను లలరఁ
జేర్మి నీకన్నియకుఁ దగు • పెండ్లికొడుకు, వెన్నతెక్కలికాఁ డైన • వేల్పునుమ్ము. 93

క. వానికి నెనయగువాఁ డెం, దైన న్గలఁడె పుడమి ♦ నటుగాకయు నీ
మేనల్లుం డతనికి ని, చ్చానం బెండిలి యొనర్పఁ ♦ జను నరయంగన్. 94

మ. వెదఁగుంజూడలఁ బోక నాపలుకు నీ ♦ వీన్ద్రాయి కెం పైనఁ డెం
పడగ న్వెన్నుని కిమ్ము కన్నియను నె ♦ య్యం బొప్ప నీచొప్పుగా
నుడువు ల్వేయయు నిఁ కేల డెందమునఁ గ ♦ న్గొం మ్మెన్న నీ కిప్పు డా
నుడివాల్గాలుపుకన్న వేఱు కలరే ♦ చుట్టంబు లేవంకలన్. 95

క. కావునఁ గొదుకక కతిమై, దేవర కీక న్నె నిమ్ము ♦ తిర మగుమదితో
నావుడు వాతం డట్టుల, కావించెదఁ జొమ్ము వేష్క ♦ గడలుకొనంగన్. 96

తే. నేలవేలుప నందుని ♦ పోర్మిలి కరిగి, యన్నితెఱఁగుల నతనికి ♦ వెన్నునికిని
గన్నెలాగెల్ల నెఱిఁగించి ♦ కర్జ మీవు, నేర్పు మెఱయంగ వడి సమ ♦ కూర్పవయ్య.

క. నీకుం జెప్పెడిదే మిఁక, నీకర్జపుఁబ్రవేఁగుఁ బూని ♦ యేఁగుము మఱి మా
రేకద మముబోఁటులకుం, దైకొని మేల్పనులు గూర్పఁ ♦ గాఁ దగువారల్. 98

తే. అనుచుఁ బెనుమానికములు దా ♦ పినవెడంద
పతకమును దావళంబును ♦ బసిఁడియుంగ
రములుఁ బ్రోఁగులుఁ బట్టుఁ బు ♦ ట్టములు మొదలు
గలుగుతొడవులు గడు నడు ♦ గర లొసంగి. 99

చ. పనిచినఁ దద్దయుం బొదలి ♦ పాఱెడువేడ్కలవెల్లిఁ బెల్లుగా
మునుఁగుచు నేలవేల్పు తల ♦ ముందరిపల్లియ కేఁగె గొల్లఁడున్
గొనకొని ముద్దుఁగన్నియకుఁ ♦ గోరినయట్టిమగండు గల్గె నం
చును దనయాలుఁ దాను నెదఁ ♦ జొక్కుచు నుండె నెంతయున్. 100

## నీల కృష్ణునియందు వలపుగొని తనలోఁ దలపోసికొనుట.

తే. అంత నీలయుఁ దనతండ్రి ♦ చెంత మిగుల, సంతసంబునఁ బంటవ ♦ లంతివేల్పు
దొంతరగ నన్నకటివేల్పు ♦ వింతలెల్ల, మంతనంబునఁ దలఁచుచు ♦ నంతఁ బొగిలి. 101

ఉ. ఎన్నఁడు సూతు ముజ్జగము ♦ లేలెడువేలుపుమోముఁదమ్మి నిం
కెన్నఁడు విందు వీనుఁగవ ♦ కింపుగ వెన్నునిముద్దుఁబల్కు లా
వన్నెలప్రోకయాదలను ♦ వావిరిఁ బత్తెలిముత్తియంపుఁబ్రా
లెన్నఁడు నింతు నింతు లపు ♦ డెంతయు నెమ్మిని సంతసిల్లఁగన్. 102

సీ. వెన్నునిచిఱునవ్వు ♦ వెన్నెలల్ పర్వక, వలపుఁ జెంజీఁకటుల్ ♦ దొలఁగఁ గలదె
గుడుసుఁగైదువుజోదు ♦ సుడివాన గురియక, కడువిరాలపుటగ్గి ♦ యడఁగఁ గలదె
కటివేల్పుచూడ్కి జ ♦ క్కెర లుబ్బి పాఱక, బలుగ్రచ్చుఁ బైరులు ♦ పండఁ గలదె
మలతాల్పుమెయిచాయ ♦ మబ్బులు గ్రమ్మక, యెదకాఁకపెన్నెండ ♦ వదలఁ గలదె
తే. సోఁకుమూఁకలగొంగ మె ♦ చ్చుగను దాళి
బొట్టు మూసికతోఁ గూర్చి ♦ పానఁగ వఱుతఁ
ద్రాడు గట్టక సాగసెల్లఁ ♦ దఱిమి యొడల
వ్రేలువలరాచబలుబూచి ♦ వీడఁ గలదె. 103

క. తొలుమోములమే లిప్పుడు, వలనుగఁ జేకూడవలదె ♦ వన్నెలగనివై
యలరెడువలమురితొలువు, చెలిమి వెనం గలిగి యెల్ల ♦ చెలులుం బొగడన్. 104

సీ. పులుఁగుడాల్వేల్పుకెం ♦ దలిరువాతెఱతేని, యలు గ్రోల నెన్నఁడు ♦ గలుగునొక్కొ
తమ్మిపొక్కిటిమేటి ♦ యొమ్మునఁ గులుకుగు, బ్బలు చేర్ప నెన్నఁడు ♦ గలుగునొక్కొ
చుట్టుఁగైదువుజోదు ♦ మొట్టదమ్ములఁ గేలుఁ, గవ నొత్త నెన్నఁడు ♦ గలుగునొక్కొ
చిలువపానుపువాని ♦ తళుకుఁజెక్కులముద్దు, గైకొన నెన్నఁడు ♦ గలుగునొక్కొ
తే. వలపుగులుకంగఁ బసిఁడిదు ♦ వ్వలువతాల్పు, మేనగొజ్జఁగపూనీటి ♦ మెఱపుటింపుఁ
గప్పురంబు జవాదియుఁ ♦ గలిపియిడ్డ, కలప మలఁదఁగ నెన్నఁడు ♦ గలుగునొక్కొ.

ఉ. వెన్నునిచెంతనప్పడమి ♦ వేలుపుమానిక మేమి సల్పెనో
చెన్నుగ నన్నియుం దెలిసి ♦ చెల్వుఁడు దా నెటుగాఁ దలంచునో
కొన్నెలతాల్పుముద్దియను ♦ గూర్చి యొనర్చిననోము లిప్పు డే
వన్నెను బండునో నలువ ♦ వ్రాఁతతెఱం గిఁక నెట్టు లుండునో. 106

క. చెలువమును జవ్వనంబును, జెలిమియు నెఱజాణతనము ♦ సింగారంబుం
దలఁపున మెలఁగెడుగోనమును, గలమగఁ డెనలేనితోడవు ♦ గద తొయ్యలికిన్. 107

చ. ఎడపక రేయియుం బగలు ♦ నెమ్మెలనమ్మలతాల్పుఁ గూడి పూ
వడిదపుజోదునిబ్బరపు ♦ టాలమునం దమి హెచ్చ నొచ్చె మె
య్యెడలను లేనిబల్హాయలు ♦ నిమ్ముగఁ గోరుచుఁ జాలఁ బ్రోడలై
యడరెడుగొల్లకన్నె లహ ♦ హా తొలుబాముల నేమి నోఁచిరో. 108

సీ. తెలిదమ్మికంటివా ♦ తెఱ యాన ముం దెంత, పెనువంతఁ గుందెనో ♦ పిల్లఁగ్రోవి
రక్కసిగొంగపే ♦ రక్కున వ్రాలునం, దుల కేమి నోఁచెనో ♦ తొలవిఫేరు

సిరికోనినిద్దంపుఁ • జెక్కు లబ్బఁగ నెంత, గొలిచెనో మును గొండ • గోఁగుఁబువ్వు
లాలకాపరిమేన • నలరంగ నేమేలు, వలిపెనో పహొంబట్టు • వన్నెసాలు
తే. దుక్కివాల్దాల్పవసుఁగుపై • దోడుఁ బ్రోలఁ
దొడరి యవయంబు నాడంగఁ • బడసినట్టి
పురిపులుఁగు మొత్త మెనలేని • పున్నియంబు
లేమి చేసెనొ సెగకంటి • సామిఁ గూర్చి. 109

చ. దిట మగు చెల్వముల్ గొనముఁ • దేజును గల్గినముద్దుగుమ్మకుం
దటుకున నెక్కుపాలసునిఁ • దారిచి బిగ్గర నంటఁ గట్టి చొ
క్కట మగు నేపువాని కొక • గ్రద్దఱిజాపలచేడెఁ గూరుచుం
గటకట తమ్మిచూలికొఱ • గాములు బాములుగాఁ దలంచెదన్, 110

సీ. మునిఁడిమ్రాఁకునఁ బండ్లు • పస మీఱఁ గల్గించి, యించున కేల పు • ట్టించఁ దయ్యెఁ
బిల్లిగజ్జకుఁ దావి • పెల్లుగా నొనగూర్చి, కుందనంబున కేల • కూర్పఁ దయ్యెఁ
బందిపెంటికి నైదు • పదియుఁ గూనల నిచ్చి, పానఁగ నేనిక కేల • యొసఁగఁ దయ్యెఁ
గాకిపిట్టకుఁ జాలఁ • గడలేని బ్రదు కిడి, చిలుకకుఁ దడ వేల • చేయఁ దయ్యెఁ
తే. గొలముకొఱఁత గరాసుల • కలవిగాని, దొరతనము గూర్చి కడుబల్లి • దుల క దేల
తిరివ మెత్తంగఁ జేసెన • ద్దిర కరంబు, వింత లయ్యెను జదువుల • వేల్పుపనులు. 111
వ. అని మఱియును. 112

తే. పాలమున్నీటిగారాపుఁ • బట్టిమగఁడు, వేడుకలు మీఱ ననుఁ బెండ్లి • యాడ నేని
గొప్పచింబోతు కడుపులఁ • గూర్చి నీకుఁ, గావువెట్టింతుఁ జుమ్మి యో • గంగనమ్మ. 113
తే. పూని యాదలఁ దలఁబ్రాలు • వోసి తాళి, బొట్టు మరుతండ్రి తనమెడఁ • గట్టె నేని
వెండిపువ్వుల నపరంజి • విరులచేతఁ, జెలఁగ నించెదఁ గోరి యో • చిలువతాల్ప. 114
క. తనతలపై వడి బల్లిదుఁ, డను వ్రేప్పఁగఁ గ్రొత్తముత్తి • యపుఁ దలఁబ్రా లో
సినఁ దఱుఁగని యుండ్రంబులు, వెనకయ్యా నీకొసఁగుదుఁ • బ్రిదులనిబత్తిన్. 115

క. అని యొడ యొడవనికోర్కుల, మునుఁగుచు నిలువేలుపులకు • మ్రొక్కుచు నాశ్రో
న్ననఁబోఁడి పలుతెఱంగులఁ, దనలోనం దానె యపుడు • దలఁచుచు నుండెన్. 116
తే. అనుచు నుగ్రశ్రవసుఁడింపు • వొనర నెల్ల, తపసిఱేండ్లకు నెఱిఁగింపఁ • దనివి సనక
వారలప్పలికతయును • వలను మీఱఁ, దెలుపవే యని సద్దతోఁ • బలుకుటయును,

ఆ. మత్తగిల్లుపత్తు • గిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి నత్తి • నత్తి బత్తిఁ
బత్తి రిడిన ముత్తి • బుత్తులు రెండును, నెత్తిగుత్తగట్టు • చుండు జేఁడ 118

ఉత్సాహ. మొలను దోలుఁ గలను జాలు • మొనలవాలు విండువె
న్నెలలఁ బోలు నొడలిడాలు • నీటుదేలు చిల్కమైఁ
జెలఁగునాలు మలను బ్రోలుఁ • జెవని మేలుఁ గల్గి ని
చ్చలును సోలుకొనుచుఁ గ్రాలు • జగము నేలు వేలుపా. 119

గద్యము. ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి
గంగనామాత్యపుత్త్రి బుధజనవిధేయ తిమ్మయనామధేయ
ప్రణీతం బైన నీలాసుందరీపరిణయం బను
నచ్చతెనుఁగు ప్రబంధంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీశారదాంబాయై నమః,

# నీలాసుందరీపరిణయము.

అచ్చతెనుఁగుఁగబ్బము

## ద్వితీయాశ్వాసము.

క. సిరుల నిరవొందుగట్టుల, దొరకూరిమిపట్టిఁ గూడి ✦ తోరపుహొయలం
దిర మగు నెమ్మిం జెలఁగుచు, నరిమీఱినవన్నెకాఁడ ✦ జగముల ఱేఁడా.

తే. విను నిరాబారిఱేండ్లక ✦ వ్వెట్టచెవుల, తపసిరాయఁడు దనదుడెం ✦ దంపుఁదమ్మిఁ
గ్రమ్ముకొనువేడ్క నవ్వలి ✦ కతయుఁ జాల, నెలమి నెఱిఁగింపఁగాఁ బూని ✦ యిట్టు లనియె.

### బ్రాహ్మణుఁడు నందునితో వివాహవార్తను మాటాడుట.

ఉ. బల్లిదులార నందుఁ డను ✦ పన్నును వెల్లినజన్నిగట్టు ప్రే
పల్లెకు నంతనంబు మఱిఁ ✦ బర్వఁగఁ గ్రమ్మఱఁ బోయి వేగ యా
గొల్లకొలంపుఁబాల్కడలి ✦ క్రొన్నెలఁ గన్గొని వాని కెంతయుం
దెల్లమిగాఁగ నిట్లనుచుఁ ✦ దెల్పఁ దొడంగెను నేర్పుపెంపునన్. 3

క. ఒడయుండ నీదుపంపునఁ, గడువడిఁ జని నీమఱందిఁ ✦ గనుఁగొని యతఁడ
య్యెడ నిడుపూజల నెంతయు, నడరఁగఁ గైకొని కరంబు ✦ నర్మిలి మీఱన్. 4

ఆ. అతనిసేమ మెల్ల ✦ నరసినపిదప మీ, సేమ మతని కెఱుఁగఁ ✦ జెప్పి మేలి
రతనములఁ దనర్చు ✦ రవణమ్ములను బట్టుఁ, బుట్టములును మిగులఁ ✦ బుడుకు లంది. 5

క. వచ్చునెడం దనకన్నియఁ, దెచ్చి యతం డెదుట నిలిపి ✦ దీనికి నెనయై
మెచ్చు గను పెండ్లికొడుకును, నిచ్చలముగఁ దెల్పు మనుచు ✦ నెఱిఁ బల్కుటయున్.

తే. నీకు మేనల్లుఁ డగువెన్ను ✦ నికి నొసంగు, చాన నని పల్క నతఁ డంత ✦ నంతసిల్ల
వేయుదెఱఁగుల మీ కిది ✦ విన్నవించి, కర్జ మొనగూర్పు మని కోర్కి ✦ గదురఁ బల్కె.

క. కుందనపుబొమ్మపోలిక, నందంబుల కెల్ల నిక్క ♦ యగునమ్ముద్దుం
గెందలిరుఁబోఁడిఁ బెండిలిఁ, బొందుగ నొనఁగూర్పు పసిఁడి ♦ పుట్టముదొరకున్ 8

తే. తడయఁ బని లేదు మేల్పని ♦ తగినచోటఁ, దగిన నొనరింపు మనుచుఁ బె ♦ ద్దలు గడంగి
యాడుచుందురు గావున ♦ నతనితోడ, వియ్య మందంగఁదగుఁజుమ్ము ♦ వేయు నేల.

క. అని బాఁపనయ్య యిత్తెఱఁ, గున నేర్పున విన్నవింప ♦ గొల్లలఱేఁ డ
ప్పని కియ్యకొని కరంబును, దనమదిఁ గడలేని వేడ్కఁ ♦ దనరుచు నుండెన్. 10

## కృష్ణునికి బ్రాహ్మణుఁడు నీలను వర్ణించి తెల్పుట.

తే. పాఱుఁ డప్పు డెదఁ గడుఁ బెంపు ♦ మీఱ నెలమి, నాలకాపరికడకు డా ♦ యంగఁ జేరి
సంతసంబున నతనితో ♦ నంత కంత, కింపు దళుకొత్త మెల్లన ♦ నిట్టు లనియె. 11

సీ. విను సామి నీతండ్రి ♦ పనుపున నీమామ, యగుకుంభకునియింటి ♦ కరుగుదెంచి
యతనిసేమం బెల్ల ♦ నారసి మీసేమ, మెలమితో నతనికిఁ ♦ దెలియఁ జెప్పి
యమ్మేటి యినుమాని ♦ కమ్ములు సొమ్ములు, వలువలుఁ గైకొని ♦ వచ్చునెడను
దనముద్దుఁబట్టి నీ ♦ లను దోడితెచ్చి యెం, తయు నెమ్మి దీనికిఁ ♦ దగినపెండ్లి

తే. కొడుకుఁ దెల్పు మటంచు నన్ ♦ గూర్మి నడిగి
మిమ్ముఁ జెప్పిన నతఁ డపు ♦ డెమ్మె నలరి
నందునకు మీకు నెఱిఁగించి ♦ పొందు మీఱ
నయ్య యిప్పని యొడఁగూర్పు ♦ మనుచు వేఁడె. 12

తే. జాను మీఱినచానయు ♦ మేనమామ
కూఁతురును లేఁతపరువంపు ♦ గుబ్బెతయును
నెనరు గగిసిన దగుటను ♦ నీకు దాని
కోర్కె లివురొత్తఁ దవులుకోఁ ♦ గూడు నెపుడు. 13

క. ఆకన్నియసోయగ మో, రాకానులనూడ్చ పాఁప ♦ రాకొమ్మలయుం
దేకడ నరసిన లేదుసు, మీ కడమ యిఁ కేల తెల్ప ♦ మీకడ మఱియున్ 14

ఆ. చామమోముగోము ♦ చందమామను గెల్వఁ, జాలు మేలుతేనె ♦ జాలుఁ బోలుఁ
గలికికులుకుఁబలుకు ♦ లలవెలందుకగొన, బారునారు లేఁటి ♦ బారుఁ గేరు. 15

ఉ. చిందము చందమామ నుడి ◆ సింగము రక్కలు నువ్వుఁ బువ్వు మేల్
చెందొవ లద్దముల్ చివురు ◆ చిల్వ మొగు ల్తరఁగ ల్దొన ల్నన
ల్కుందన మంచబోదలును ◆ గుబ్బలులు న్మగటాలతిన్నెలుం
బొందుగఁ గూర్చి యమ్మెఱుఁగుఁ ◆ బోఁడిని నల్వ యొనర్పఁబోలుఁబో. 16

సీ. అడుగులు చెందొవ ◆ లాను తుమ్మెదబారు, కన్నులు వాలిక ◆ గండుమీలు
కుత్తుక చిందంబు ◆ గుబ్బలు జక్కవ, ల్నెమ్మోము విరిదమ్మి ◆ నెఱులు నాఁచు
నగవులు మరువులు ◆ నడలు రాయంచలు, ప్రుక్కులు తరఁగలు ◆ పొక్కిలి సుడి
మీఁగాళ్లు తాఁబేళ్లు ◆ మెఱుఁగుఁజేతులు తూండ్లు, చెన్నారుపిఱుఁదులు ◆ దిన్నియలును
తే. గాఁగ ననయుంబుఁ బలుసోయ ◆ గంపుఁగోలఁకు
నాఁగ నలువొందునయ్యేల ◆ నాఁగబాగుఁ
బొగడ నలవియె పలుకుల ◆ పొలఁతి కైనఁ
జిలువదొర కైన మఱియు వ ◆ న్నలువ కయిన. 17

ఆ. కెంపుఁబెం పడంప ◆ సొం పగు వాతెఱ, మిన్నుఁజెన్ను నెన్నుఁ ◆ గన్నెనడుము
మీల నేలఁజాలు ◆ వాలుఁగన్నుంగవ, తేఁటిదాఁటు మీటు ◆ బోటికురులు. 18

చ. పలుకులఁ దేనె లూరు మెయి ◆ బంగరునిగ్గులు దేఱుఁ జూపులం
దళుకులు మీఱుఁ జెక్కులను ◆ దద్దయు ముద్దులు గాఱు మోమున
న్వల పలరారుఁ గ్రొమ్ముగులు ◆ వన్నియఁ గేరును గొప్పతీరహా
చిలుకలకొల్కి సౌరు నెఱెఁ ◆ జెప్పఁగ నల్వకు నైనఁ దీరునే. 19

సీ. ఎలనాఁగతుఱుమున ◆ కెనగాక తుమ్మెద, కొదమకూటువులు ప ◆ ల్వ్యాదలు దూఱెఁ
జానకేనలితోడ ◆ సరిగాక యొడలిచూ, పులదొరరతనముల్ ◆ పూరిఁ గఱచె
ననఁబోఁడినునుఁగొప్వ ◆ నకు దీటుగాక ని, చ్చలును జీఁకటులు మూ ◆ లలను డాఁగెఁ
గడుముద్దుగుమ్మక్రొ ◆ మ్ముడితోడ దొరగాక, తొలుమబ్బుతుటుములు ◆ మలలఁబట్టెఁ
తే. జూపఱకుఁ గొలఁదికి మీఱు ◆ సొంపు నింపుఁ, బెంపుఁ గలయలచెలిచెలు ◆ వంపు నెఱుల
గుంపునకు జోకగాక ని ◆ ద్దంపునాఁచు, జొంపములు నీటఁ బడుఁ గడుఁ ◆ దెంపు చేసి.

తే. మగువమొగమున కెనగాక ◆ మిగులఁ బొగిలి
తొగలచెలికాఁడు పదియాఱు ◆ తునియ లయ్యె
సిరుల కిర వగు నెత్తమ్మి ◆ విరి దలంకి
యొయ్యనొయ్యన వేమాఱు ◆ వ్రయ్య నయ్యె 21

క. పగడము మంకెనవిరియును, జిగురాకును దొండపండుఁ ♦ జెందిరమును సొం
పగు తమ్మికెంపుగుంపును, ముగుదనిగారంపుఁదొగరు ♦ మోవికి దొరయే. 22

ఉ. పట్టకముండె క్రొన్ననల ♦ బంతులు గందును గోరు నాటఁగ
గట్టిగ నుండుఁ గొండలును ♦ గైకొన నబ్బక పోవు జక్కవల్
పట్టుగ రానినం గరఁగి ♦ పాఱెడు మేలిపసిండిగిండ్లు నిం
కెట్టుగ నీ పనం బొనఁగు ♦ నింతిమిటారపుగుబ్బదోయికిన్. 23

క. కొండల మెండును మాఱెటి, పండులపోయగము జక్క ♦ వలకూడిక పూఁ
జెండులపనయును బంగరు, కుండలమెఱుఁగు న్వెలంది ♦ గుబ్బల కడఁగున్ 24

తే. అలరుపొక్కిటిపొన్నపూ ♦ వలన వెసలి, కులుకుఁజన్గుబ్బతమ్మిమొ ♦ గ్గలకు సొగు
జమిలిముక్కాలి కొదమపెం ♦ జా లనంగ, నలరుఁబోఁడికి మెఱుఁగారు ♦ నారు దనరు.

ఉ. దానిపిఱుందునందమును ♦ దానిమిటారపుటారుసౌరునున్
దానివెడందపెందుఱుము ♦ దానిచొకారపుగబ్బిగుబ్బలున్
దానిజగానిగారమును ♦ దానియొయారపుఁదళ్కుఁజూపులున్
దానిమొగంబుఁ గన్న జడ ♦ దారుల కైన విరాళి మొత్తదే. 26

సీ. వలపులదీవి కెం ♦ దలిరుజొంపముమావి, మరునిపూఁదూపు చే ♦ మంతిబంతి
యన్నులతలమిన్న ♦ యాణిముత్తెపుఁగ్రోవ, పండువెన్నెలనిగ్గు ♦ పలుకుఁజిలుక
కపురంపుబరణి ని ♦ ల్కడఁ గన్నక్రొమ్మించు, పగడపుఁదీవ మే ♦ ల్పసిఁడిబొమ్మ
కొదమరాయంచ కు ♦ ల్కుమిటారి వన్నెల, గని చొకారపుమాని ♦ కములమూట
తే. యాముకేనఁగుగున్న యౌ ♦ య్యారములకుఁ, దీరు కస్తురిలప్ప సొం ♦ పారుపికిలి
చెండు నాఁగఁ దనర్చి య ♦ చ్చెరువుమీఱఁ, దద్దయుఁ జెలంగుఁజుమ్మ య ♦ మ్ముద్దుగుమ్మ

మ. పలుకు ల్వేయును నిఁ కేల యాచెలువ యా ♦ బంగారుకీల్బొమ్మ యా
కులుకుంబాయపుఁగల్కి యావలఁతి యా ♦ గొజ్జెంగపూబంతి యా
యలరుంబోఁడులమిన్న యాముగుద యా ♦ యందంపురాచిల్క యా
వలపుంగ్రప్పుదీవి యామగువ యా ♦ వాల్గంటి నీకే తగున్. 28

తే. చక్కఁదనమును గొనమును ♦ జవ్వనంబు, మక్కువయుఁ బ్రోడతనమును ♦ నిక్కవంబుఁ
దాలిమియుఁ గల్గునిల్లాలి ♦ నేలువాని, కారయఁగ వేల్పురాచప్రో ♦ ల్గోర నేల.

చెలువుఁడ నీయెడం జెవులు ♦ చిందఱఁ జెందఁగఁ బెక్కులాగులం
బలుకఁగ నేల నాతలిరుఁ ♦ బాయపుటన్నులమిన్న చెల్మి నీ
కలవడెనేని మేలిపది ♦ యాఱవవన్నెపసిండిలోడ వే
ల్పులహారమానికంపురవఁ ♦ బొందుగఁ గూర్చినచంద మౌఁజుమీ. 30

ప్రోడ వై చూడఁ దగుగొల్ల ♦ పూవుఁబోంట్ల, చెలిమి గల దని దానిపైఁ ♦ దలఁపుమాన
వలదుసుమి మంచి పనసపం ♦ డులమెసంగు, జాణలకు మావిపండులు ♦ చవియకావె. 31

కమ్మవిల్కానిచేతిపూఁ ♦ గొమ్మ ముద్దు, గుమ్మ నిద్దంపుజాళువా ♦ బొమ్మ వలపు
గ్రమ్మ ని మ్మగుకపురంపు ♦ దిమ్మె సుమ్ము, కొమ్మ నెమ్మె దలిర్పఁ గై ♦ కొమ్మ లెమ్ము. 32

## నీలయందలివలపును గృష్ణుఁడు విప్రునితోఁ జెప్పుట.

అని పంటవలఁతిజేజే, వినిపించిన నాలకించి ♦ ప్రేతలమేల్వాఁ
డెనలేనికోర్కె లెదలఁ, దనరెత్తఁగ నతనిఁ జూచి ♦ నగుచుం బలికెన్. 33

ముం దొకకర్జ మూని చని ♦ ముద్దులగుమ్మ నెకర్తె నక్కడం
బొందికసేసి రాసిరులు ♦ పూన్చుచు వేమఱు పీనుదోయికి
న్వ్యం దొనరించి తా మిగుల ♦ నేర్పున నోబలు నేలవేల్ప మే
ల్పొందఁగ మీకుఁ జెల్లుఁగద ♦ పొల్పుగ మేల్పను లెల్లఁ గూర్పఁగన్. 34

క. చెన్నొదవెడునన్నవలాఁ, గన్నారం గన్న లలరఁ ♦ గన్గొనియెడు మే
లెన్నఁడు గల్గునొకో యని, యెన్నొదఁ జొమ్మయ్య మిగుల ♦ నెదలో నెపుడున్. 35

సీ. కలికినెమ్మోముజా ♦ బిలిరంగు లొదవక, చెలువంపుఁగనుఁదోవల్ ♦ చెలఁగు టెట్లు
సకియనుంగెమ్మోవి ♦ చక్కెర ల్జుఱ్ఱక, వలకాఁకపెనుదప్పి ♦ వదలు టెట్లు
లెలనాఁగబిగికవుం ♦ గిలిజోడుఁ దొడుగక, యెద నంటుబలుతూపు ♦ లెడలు టెట్లు
కొమ్మసింగారంపుఁ ♦ గోలఁకునం దేలక, బలువిరాలపువేట్ల ♦ దొలఁగు టెట్లు
తే. మెలఁతుకలమిన్న నిద్దంపు ♦ మేల్పసిండి
గలుగ కుండిన మదిలోన ♦ గాట మగుచు
నిచ్చలును హెచ్చుకలఁక ♦ నిప్పచ్చరంబు
విడుచు టెటు లింకఁ బరికింపఁ ♦ బుడమివేల్ప. 36

తే. కులుకుఁబాయంపుముద్దుల ♦ గుమ్మ గలుగు
సొగసుకానికిఁ దెఱగంటి ♦ చిగురుఁబోండుఁ

బలుఁగురాచేడియలును జ • క్కులవెలఁదు
కలును వీనులకంటిచె • ల్వలు నిఁ కేల. 37

క. కన్నియలా గంతయు నిటు, విన్నప్పటినుండి తలఁపు • వేఱొకపనిపైఁ
జెన్నలర దన్నితెఱఁగుల, నన్నెలఁతుకఁ గూర్మిఁ బెండ్లి • యాడెదఁజుమ్మీ. 38

తే. జాళువాబొమ్మ కెన యనఁ • జాలువాలుఁ, గంటి నన్నన్న కన్నులఁ • గంటి నేని
వలవ కున్నను నీకు మే • ల్వలువ లిత్తు, నేలవేలుప యిఁక వేయు • నేల వినుము. 39

చ. అని తెలిదమ్మికంటి మది • వంటి పెనఁగొను కూర్మి నాడినం
గనుఁగొని జన్నిగట్లతల • కట్టపు డెంతయు నుబ్బి సామి నీ
కనికర మింతనాపయిని • గల్గినఁ జాలుఁ గొఱంత యేమి యుం
చును వెర వొప్ప నిట్టు లను • చుం బొగడంగఁ దొడంగె నద్దొరన్. 40

## కృష్ణుని విప్రుఁడు పొగడుట.

దండకము. సిరిమగఁడ నిన్నుం దిరం బొప్ప నప్పాఁపఱేఁ డట్టిరాయంచవార్యంబుఱో దైన సో రార నగ్గింపలే రన్నచోఁ బిన్నలె మ్మైన్నఁగాఁ జాలువా రెన్న మోయన్న ము న్గాళరాకాసిబల్కాటువ ల్గాఁవఁగాలేక పెన్ వ్రేఁగునన్ లోఁగునమ్మన్నుఁబూఁ బోఁడికై ప్రోవులై కూడి జేజేవొరల్ వేఁడఁగా వేసబం బొప్ప నివ్వేన మిట్లూని తా నీవు గావించుచెయ్వు ల్నెఱిం బూని వాక్రువ్వ నెవ్వారికిం దీరు ము న్నీనుమే నూని మున్నీరు సొత్తెంచి ప్రాఁబల్కుముచ్చు న్వడి న్వ్రచ్చి నెత్తమ్మి పూఁజూలి నుబ్బింపవా పెంపు రాణింపఁ దొల్వేల్పులు న్వేల్పులుంగూడి పాలేటి వే త్రచ్చు చో మేటితామేటిపై యెత్తి మవ్వంపుఁగవ్వంపుగ ట్టేపున న్వేఁపునం దాల్పవా నేలయెల్లం దగం గొంచుఁ బెంజివ్వరా కెంకికిం బాఱువాజాళువాకంటి రేద్రిమ్మరిన్ జన్నపుంబంది వై క్రుమ్మవా కన్నపట్టిన్ లలిం బట్టి కాఱించునవ్వేల్పునూడేలికం జక్కగా నుక్కుఁగంబంబునం బుట్టి చక్కాడవా గుజ్జురూ పూని మూఁ డంజల న్మజ్జగంబుల్ గరం బబ్బురం బొప్ప నాఁకట్టి చాగంపుబల్ రక్కసుం గ్రిందికిం ద్రొక్కవా గం డ్రగొడ్డంట ముయ్యేడుమాఱుల్ కడుం దిట్టవై గట్టిగా నేలఱేండ్లం బడంగొట్టవా గోతికై కోఁతు లాయెల్గులుం గొల్వఁగా నుప్పసంద్రంబుఁ బూఁదోఁటకాల్వన్ వలెన్ దాఁటి చాల్పొందలల్ గల్గురాకాసిఁ బోకార్పవా దుక్కివాల్ పూని పేరుక్కునన్ రేఁగవా మ్రాఁకులోఁ దూఱి తొల్వేల్పుఁబూఁబోండ్ల బల్ నోము లొక్కుమ్మడిన్ బన్న మొందింపవా దొడ్డగుఱ్ఱంబుపై నెక్కి యుప్పొంగుచుం దుల్వరా

పోఁజాలం దీర్చవా దేవరా నీవెకా వేలుపుం బెద్ద వై తద్దయున్ నేర్పుతో నిజ్జగం బెల్లఁ బుట్టించి వెన్నుండ వై నిచ్చలు న్మచ్చికం బ్రోచి యామీఁద ముక్కంటి వై తీర్త వెల్లప్పుడు న్నీవెయి న్నల్వ(గుడ్డుంగను ల్మేడిపండ్లున్నలెం బ్రోవు లై యుండు నీ బూటకం బెవ్వరు న్నేటుగా నారయన్ లేరుగా నిన్నుఁ బేర్కొన్నఁ గన్నన్న నీ బల్లిదంపుంగతల్ విన్న దోసంబులెల్ల న్వెసం బాయు నీమెట్టకెందామరం బుట్టి చె న్నారుమిన్నేటినీ రింత నై సోఁకఁ బున్నెంబు లెన్నేనియుం గల్గు నిన్బత్తితోఁ గొల్వఁగా లేక తాటోటు లై పెక్కురిల్లాండ్రునుం బండ్లునుం బుత్తడుల్ మేడలు న్మావులుం గోకలు న్రూకలు న్గొబ్బిలు న్బెబ్బిలు న్నేవలు న్గాసులుం జూచి వేసా రకే కాఁపురంబు ల్దిరం బంచు డెందంబుల న్నమ్మి తా రూరకే మేనులం బాసి యా మీఁదట న్దుంతబాబావజీరుండు గాత్రింప మీఱన్ దొసంగుల్ వెసం బొంద వారిం దగం జూచి బిట్టేమ్మ నందంబులన్ రోసి యి ల్వాసి తా రెల్లచెయ్యు ల్వ్యడం గోసి కారాకులు న్దుంపలు న్మెక్కి లోఁ జొక్కుమం బ్రాఁతపల్కుంగొన ల్వారెకుం గాంచి మే ల్దల్పితో లోనివెల్గుం గనుంగొంచు వేమాఱు మైసోల్మి రాబారు లెల్ల న్దిటం బొప్ప నిన్ గానఁగా నేర రెవ్వారికిం గీడు గావింపఁగా నోడి యేకొర్కులు న్వీడి నీపైఁ దలం పెప్పుడు న్నిల్పి లోఁ దాల్మి దైవాఱఁగాఁ జెయ్యు లేమైన నీ కప్పనం బంచుఁ బూఁట ల్వడిం ద్రోచునా బల్లిదు ల్నీకు విందు ల్గదా నీవు కూర్మిం గనుం గొన్నచోఁ గాక నే నిన్నుఁ గొండాడఁగా నెంతవాఁడ న్నిజం బొప్ప నన్నల్వవు న్నీవె వెన్నుండవు న్నీవె ముక్కంటివి న్నీవె జాబిల్లివిం బ్రొద్దవు న్గాడ్పవు న్నీవె ప్రాఁబల్కులు న్నీవె సంద్రంబులు న్నీవె గట్టుంగముల్ ప్రాఁకులు న్బాఁకలు న్నీవె కా నెంచి నిన్బత్తి నేప్రొద్దునుం గొల్చెదన్. 41

తే. అనుచుఁ గైవార మొనరించు ♦ నవ్వలంతి
మన్నువేలుపుమేల్బంతి ♦ మదికి మీఱి
వేడ్క లూనఁ గూర్చి పనిచి య ♦ వ్వెన్నుముచ్చు
చెలువచెలువంబె పలుమఱుఁ ♦ దలఁచు చుండె. 42

### కాలనేమికొడుకు లాఁబోతు లై పుట్టి జగములను గాసిఁబెట్టుట.

సీ. అంతట మిథిలలో ♦ నలకుంభకునియింట, మును కాలనేమికి ♦ ననుఁగుఁగొడుకు
లగుతుల్వరక్కసు ♦ లాఱునొక్కరు దొడ్డ, యాఁబోతు లై పుట్టి ♦ రచ్చెరువుగఁ
జుట్టువాల్దాలుపు ♦ నూడు లెంతయుఁ గ్రొవ్వి, యెనలేని లావున ♦ నెల్లకడల
మెలఁగుచు నసినెల్ల ♦ మేయుచు గోడలు, వెలుగులు పెండెము ♦ ల్వ్రయఁగఁ ద్రొక్కి

తే. దొడ్డిపట్టుల నిల్పక • త్రోవ నెవరి
సెదిరి కొమ్ములఁ గ్రుమ్ముచుఁ • గదిసి కోడె
తెఱవులను బొడ్చుచును వడిఁ • దవిలి ఱంకె
లిడుచుఁ బోగ రెక్కి యుక్కున • నదరి రెలమి. 43

క. బెబ్బులుల నైన మార్కొను, నబ్బురపుం జేవ గలిగి • యానతిగిబ్బల్
నిబ్బరముగ నాఁడెంపుం, గుబ్బలు లిటు లయ్యె నేమొ • కో యన నలరున్. 44

## ఆఁబోతులయుపద్రవమును బ్రజలు రాజుతోఁ జెప్పుట.

క. చెలరేఁగి యిట్టు లెల్లెడఁ, గలయం ద్రిమ్మరుచుఁ జాల • గాసి యొనర్పం
దలఁకి పజ లెల్ల నప్పుడ, గ్గల మగుకడగండ్లఁ జిక్కి • గములై పరగన్. 45

తే. పనసపండులు దబ్బపం • డ్లనఁటిపండు, లీడపండులు టెంకాయ • లిప్పపూలు
చెఱకుఁగోలలు దేనియ • ల్తెఱచుగాను, గొనుచుఁ బఱతెంచి రెకిమీని • కొలువునకును

తే. అరిగి మెల్లన గవనికా • పరులచేత, నేలికకుఁ దమరాకడ • యెఱుఁగఁ జెప్పి
యతని యానతి గైకొని • వెతలు మఱచి, నగుచు నందఱు గొబ్బున • నగరుసొచ్చి.

సీ. మగమానికములక్రొ • న్నిగనిగల్ దులకింపఁ, బలుతమ్మికెంపుమే • ల్పనలు నింప
రేరాచతాచాయ • క్రేవల నలరఁగఁ, బులుఁగుటాపచ్చరం • గులు పొసంగఁ
గఱిరతనంపుఁజొ • క్కపుసిరు ల్దళుకొత్తఁ, బగడంపుగుంపు కెం • జిగి యొనర్పఁ
వెలిక్రొత్తముత్తియం • బులడా ల్దువాళింప, వెలుఁగురాటాహారం • గులు వెలుంగ
తే. మఱియుఁ జేరగునాఁడెంపు • మానికంపు, గములనిద్దంపువన్నియ • ల్గడలుకొనఁగ
నందములకెల్ల నునికిప • ట్టనఁగఁ జాలు, మేలిపని సొంపుజాళువా • మేడలోన. 48

తే. దొరలు మన్నీలు చెలులు బం • దుగులు కెట్లు
బంట్లు కబ్బంపుఁగూర్పరు • ల్పాళిగాండ్రు
గడనచేడియ లాడిగీల్ • గాణ లొజ్జ
బాఁపనయ్యలు దీర్పరు • ల్బలసి కొలువ. 49

సీ. బంగారుఁదగటుదు • ప్పటిచెఱంగులరంగు, మేచాయ కొకక్రొత్త • మెఱుఁగు చూప
బలుముత్తియపుఁజౌక • టులజాలు నిద్దంపు, బవిరిగడ్డముమీఁదఁ • జవుకళింపఁ
బూపవెన్నెల తేనిఁ • బోలు నెన్నొసలిపై, జిలుఁగుఁగస్తురిబొట్టు • చెలువు మీఱ
సొగసుగా విరిసరుల్ • చుట్టి గట్టిగ నిడ్డ, సిగ వెంపు నాఁడెంపు • సిరుల నీన

తే. గొప్పరతనంపుఁ బతకము♦ల్గొలుసు లుంగ, రములు మురువులు సింగార♦ మమరఁ బూని
వేడ్కఁ జిగురొత్త రెండవ♦ వేల్పుఱేని, కరణిఁ గొలువున్న దొరఁ బొడ♦గాంచి యపుడు.

తే. తమరు గొనిచన్న సరకు లెం♦తయును బత్తి, నప్పనము చేసి మిగుల జో♦హారు లొసఁగి
కేల్గవలు మోడ్చుకొని యొక♦ క్రేవ నిలిచి, మొదలఁ గొంకుచు వాక్రుచ్చి♦ రిట్టు లనుచు.

క. దేవర నీ పదజలజముఁ, బ్రోవఁగ నిన్నాళ్లదాఁకఁ ♦ బొదలుచు మేముం
గీవి దలిర్పఁగ నెదలో, నేవెఱపును లేక యుంటి ♦ మొదలనికడిమిన్. 52

క. ఇప్పుడు విను మచ్చెరు వై, చెప్పంగా రానియొద్ద ♦ చే టొనగూడెం
దప్పక యాలింపుము నీ, విప్పట్టునఁ గినుక లేక ♦ యెలమి దలిర్పన్. 53

ఉ. గొల్లలనాయఁడై పరఁగు ♦ కుంభకుమంద న దేమివింతయో
కల్లరిగిబ్బ లేదు పొడ ♦ గట్టి పజం గడు గాసిఁ బెట్టుచుం
గొల్లగ నెల్లపైరులను ♦ గొంకును జంకును లేక మేయఁగాఁ
దల్లడ మంది వచ్చితిమి ♦ తద్దయు మీ కిది దెల్పఁ గోరికన్. 54

క. గిబ్బ లవి కాఁపువారల, గొబ్బున సొకముద్దఁ జేసి ♦ కొని మ్రింగఁజూమీ
దబ్బఱలుగఁ జూడకు మో, యబ్బా బెబ్బులుల కైన ♦ నటు జంకుదుమే. 55

క. చలపాడిచి అంకె లిడుచును, బలుమఱు ముంగాళ్లఁ ద్రవ్వి ♦ బలువిడిఁ బసికాఁ
పులఁ గ్రుమ్మి విడుచుఁ బైకొని, పాల మంతయును నవిరె యగుచుఁ ♦ బొగరు సెలంగన్.

తే. ఆకుఁదోఁటలు నుగ్గాడి ♦ యరఁటితోఁట, లెల్ల మల్లడిగొనఁ ద్రొక్కి ♦ యుల్లికంద
పసుపుఁదోఁటలు జంగిలి ♦ కనవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండిన ♦ చేలు దీర్చె.

క. ఓ రాయఁడ యీయంగద, కోరున లే కిటకు వచ్చె ♦ నూ ళ్లన్నియు మే
మూరక దబ్బఱలాడఁగ, నేరము మాటాడ్ల కయిన ♦ నీయానసుమీ. 58

### ఆఁబోతులఁ బట్టింపు మని రాజు కుంభకున కాజ్ఞాపించుట

చ. అన విని నేల కేఁడు నెఱిఁ ♦ గందుచు వారల నూఱడించి యి
ప్పని నవరింతుఁ బొం డనుచుఁ ♦ బంపి యొదం గడుఁ గిన్క మీఱ గొ
ల్లనిఁ బిలిపించి నీవు పది ♦ లంబుగఁ గోడెలఁ బట్టకున్న వా
మునఁ దనరారుచున్ మొదలు ♦ ముట్టఁగ మేయును పైరు లన్నియున్. 59

క. గట్టిగ నీ వీఁక వానిం, బట్టింపుము గాక యున్నఁ ♦ బంటింపక నెం
గట్టడవి కయిన నెడలం, గొట్టింపుము చేయవేనిఁ ♦ గొఱగాదుసుమీ. 60

క. బలుసిరి గలుగుట కొఱలం, గలఁచుట యొక్కొరి కయినఁ • గటకట తగునే
బలిమి గలవాఁడ నగునీ, కలగిబ్బలఁ బట్టరాదె • యాఱడి మేలే. 61

తే. అనుచు నెడయఁడు నుడివిన • విని యతండు
తలఁకి రోషాంధుఁడై యాకోడె • యలను బట్టి
గట్టిచేసెద నిఁక నింత • కసరవలవ
దంచుఁ గదు పేఁదుకొని యింటి • కరిగె నపుడు. 62

## ఆఁబోతులను బట్టం బూని గొల్లలు భంగపడుట.

క. తనముట్టంబుల నందఱఁ, బనివడి రావించి యోని • పలుకులు దెలియన్
వినిపించి గిబ్బలను గొ, బ్బునఁ బట్టఁగ వలయు నంచుఁ • బురికొల్పటయున్.

తే. గొల్ల లెల్లను బెల్లుగ • వల్లియలును
బల్లిదపులంకెపలుపులు • మెల్లముగను
బూని యమ్మేటిపొగరు టాఁ • బోతుతుటుము
బలిమి మెఱయంగ డాకొని • పట్టఁ దొడఁగి. 64

క. వలత్రాళ్లు వైచి యరొయ్యడఁ, బలుమాఱును దఱిమి యురులు • వన్ని కడుం దొ
డ్డలు వాఁగి మోఁది రోదంబులు ద్రవ్వియుఁ బెక్కుచంద • ములఁ బెనఁగునెడన్.

సీ. వలపగ్గములఁ ద్రెంచి • కలఁబడఁ గొందఱ, బొజ్జలు వ్రయ్యంగఁ • బొడిచి పొడిచి
రొంగలి చెంగున దాఁటి • పొగరునఁ గొందఱ, డొక్కలు నలియంగఁ • ద్రొక్కి త్రొక్కి
తోడరి పట్టఁగఁ బోవఁ • దొడఁగినఁ గొందఱఁ, దలల నెత్తురు లుర్లఁ • దాఁచి తాఁచి
కెరలి పేరమువాఱ • యురవడిఁ గొందఱఁ, దుమురుగాఁ బుడమిపైఁ • ద్రోచి త్రోచి
తే. గబ్బితనమున హెచ్చి యు • గ్గిబ్బకదుపు, నిబ్బరంబుగఁ బట్టంగ • నబ్బకున్న
జబ్బువడి యందఱును గదు • నబ్బురముగ, బొబ్బ లిడుకొంచుఁ బాఱిరి • ప్రోలిదరికి.

క. అటువలె బలియురు పెక్కం, డ్రటమటపైఁ జన్న విన్న • నగుచున్ మిగులన్
దిటము చెడి గొల్లవాఁడు, కటకటఁబడి యింక నెద్ది • కర్జం బనుచున్. 67

## ఆఁబోతులం బట్టినవానికి నీల నిచ్చునట్లు కుంభకుఁడు చాటించుట

తే. కొంతతడ వెంతయును మదిఁ • గుంది యొడయఁ
డేమి గావించునో యిఁక • నెట్టు లతని

మొఱలఁ దెల్పదు నీయాము ♦ టూలపోతుఁ
బెండు నెవ్వాఁడు గెల్వఁగ ♦ లండు పూని. 68

తడయఁ బనియేమి మినుసిగ ♦ దయ్య మింక
నెట్టు గావింప నున్నాఁడొ ♦ యెవ్వఁ డెఱుఁగు
నబ్బురం బొప్ప నిత్తఱి ♦ నహహ యెట్టి
కీడునకుఁ బుట్టెనో యిట్టి ♦ గిబ్బ లేదు. 69

అని యెంచు వెరవు దోఁపక, పనివడి యిక్కోఁడియలను ♦ బట్టఁగఁ గలజా
ణని కిచ్చెద నీకన్నియ, నని యెల్లెడలందుఁ జాట ♦ ననిచెన్ నరగన్. 70

## తండ్రిచాటించుటను విని నీల చింతిలుట.

అటుల దనతండ్రి చాటిం, చుట చెలికత్తియలవలనఁ ♦ జొప్పడ విని మి
క్కుట మగువంతలఁ గుందుచు, దిట మింతయు లేక నీల ♦ దిగులెదఁ బొదువన్,

ఉ. అక్కట తండ్రి యేల మరు ♦ నయ్యకుఁ బెండ్లి యొనర్తు నంచుఁ బె
న్మక్కువ నుండుచోఁ దెఱఁగు ♦ మాలినటక్కరియాలపోతు లి
ట్లెక్కడనుండి కల్గె నిపు ♦ డెవ్వరు నెవ్వగఁ దీర్చువార ల
మ్మక్క హుళిక్కియైన నన ♦ యంబు మది న్వెతఁ జెంద నాయెఁగా, 72

క. ఇత్తెఱఁ గంతయు నిపుడా, పుత్తడిదువ్వలువతాలు ♦ పున కెవ్వారల్
బత్తి నెఱిఁగించి యెదలోఁ, దత్తఱ మంతయును దీర్పఁ ♦ దగియెడువారల్, 73

తే. వెన్నుఁ డీమాట వీనుల ♦ విన్నయపుడె, వచ్చునో లేక యీపని ♦ కిచ్చ యిడఁడొ
వచ్చి గిబ్బలఁ గూల్చునో ♦ వానివలన, వీఁగి యోఁగునొ యిఁక నెద్ది ♦ వెరవు గలదు,

తే. సోఁకుమూఁకలగొంగ యి ♦ చ్చోటి కెమ్మె, యూర గొబ్బున వెంచేయ ♦ కుండెనేని
జెల్లఁబో యింక నెటువంటి ♦ చెనఁటిగొల్ల, చెట్టఁ బట్టంగ దయ్యంబు ♦ చేయునొక్కొ.

సీ. దట్టంపుమిన్వాఁక ♦ తరఁగచాల్పనఁ దేలు, తెలిపుల్గు బురదగో ♦ తులకుఁ జనునె
పుడుకుమ్రాన్వలితావి ♦ పువ్వుఁదేనియ లాను, మగతేఁటి తుమ్మకొ ♦ మ్మలకుఁ జనునె
తోలుమొగుల్ నిడుచిక్క ♦ లెలమిఁ గ్రోల్వానకో, యిల బలుమంచుసో ♦ నలకుఁ జనునె
పరువంపుఁగ్రొమ్మావి ♦ పండు లేపున మెక్క, చిలుక గాటపుటుమ్మె ♦ తలకుఁ జనునె
తే. పక్కిరాజక్కిదారచెల్మిఁ ♦ జక్కఁ గోరి, చొక్కుచుండెడుడెంద మ ♦ మ్మక్కయొక్క
తులువమానిసితోడఁ బొం ♦ దునకు నిచ్చ, యిడఁగఁ జూచునె తలఁప నె ♦ య్యెడల నైన,

తే. పుడమిలోపల మగవాఁడు◆పూని తనకుఁ, గోర్కి యగుకల్యకంటెఁ గ్రై◆కొనుచు నుందు
నహహ తమమది కిచ్చయా◆నట్లు మెలఁగఁ, గన్నియల కేమిటికి బల్మి◆ గలుగ దయ్యె.

సీ. వ్రేపల్లెనుండి ము◆న్నేపుతో నిచటికి, నేలవేలుపుఁ బెద్ద◆ యేల వచ్చె
వచ్చి మచ్చిక మీఱ◆ హెచ్చుగా పొంబట్టు, పాలుదాలుపుఁగత◆ నేల తెలిపెఁ
దెలిపినఁ దండ్రి య◆చ్చెలువున కీజవ, రాలి నిచ్చెద నని◆ యేల పలికెఁ
బలికినమాట యే◆ర్పాటుగా విని తన, యెదఁ గూర్మి యతనిపై◆ నేల పొడమెఁ
తే. బొడమెఁగాకేమి పొగరుటాఁ◆బోతు లేదు, నిత్తెఱంగున దొడ్డిలో◆ నేల కలిగెఁ
గలుగుటకు నేలతోఁ దేల◆ కాఁక సేసె, నయ్యయో దయ్యము నఁకేమి◆యనఁగఁగలదు

తే. చిలుకవార్వంపుమేటివ◆ జీరఁ గేరు, నాలకాపరి సోయగం◆బును మీఱఁ
దలఁచినపు డేమొకాని డెం◆దమున దిగులు, పాయఁగా నేర దిఁక నేమి◆సేయుదాన.

క. ఇప్పని దలిదండ్రులకుం, జెప్పఁగవలె నంచుఁ దలఁప◆ సిబ్బితి మిగులన్
ముప్పిరిగొనుచుం బైపయిఁ, గప్ప నెరులచాటువారు◆ గారే కన్నెల్. 80

చ. వలనుగ మేలుగీల్లు గుడు◆వం దగువా రని నమ్మి యెంతయుం
జెలిమి దలిర్ప నిత్తెఱఁగుఁ◆ జెప్పఁగఁ జూచిన సారెసారెకుం
గిలకిల లాడుచు న్నగులఁ◆ గేకలు గొట్టుదు రింతె కాని చి
క్కులు సడలించి మేలుపనిఁ◆ గూర్పఁగ నేర్తురె రాచచెచ్చెలుల్. 81

తే. అలర వలమురితాలుపు◆ చెలిమి తనకుఁ, గలుగ కుండిన వేతోక◆ తులువ నింక
వలవ నెవ రేమి చేసినఁ◆ దలఁక నంచు, నంత కంతకు నగ్గలం◆బైనతమిని. 82

విల మన్మథావస్థలం బడుట.

సీ. కనుదోయి కెలఁకులఁ◆ గ్రమ్ము వెన్నెటిజా, ల్పలితంపుగబ్బిగు◆బ్బలను ముంప
నుడివ్రాని వేఁడిని◆ట్టూర్పుగాడ్పుల బ, ల్వడలఁ గెంజిగి మోవి◆ వాడువాఱ
వెడవిలుకాఁడు బ◆ల్విడి నించుపూవంప, జల్లుపెల్లున మేను◆ దల్లడిల్ల
దట్టంపువలపులఁ◆ దమి బెండుకొని పారె, పారెకు గుండియ◆ జల్లనంగఁ
తే. దాళఁజాలక మదిలోనఁ◆ దగులు కాల్పఁ, గూలి పోలుచుఁ జాల వి◆రాళిఁ దేలి
తేలి వెచ్చలి బారుఁ బోఁ◆ దోలి మేలి, పూలపానుపుపై వ్రాలి◆ వాలుఁగంటి. 83

క. ఉసురుసు రనుచుం బొరలుచు, గసరుసు బన దతిఁగి వెనసు◆ గడగడ వడకు
న్నానుపున బుస వెట్టుచు నె, క్కన మగువల రాచ నెగలఁ◆ గ్రాఁగుచు మఱియున్.

# నీలాసుందరీపరిణయము.

లయాఁచుఁ దనలోన ♦ దాన నవ్వుఁ గలంగుఁ, గలవరించును బయల్ ♦ గౌఁగిలించుఁ
బవళ్ళ నలంకుఁ గ ♦ న్నులు మూయుఁ జెక్కిటఁ, గై సేర్చు బెదరు వ ♦ ల్గడలు వెదకు
లిగాద్పు దూఱు నం ♦ చలఁ దోలు దయ్యంబుఁ, దిట్టు మైతోడవులఁ ♦ దీసి వైచు
ోటులఁ గనరు గొ ♦ బ్బున లేచి చిల్కల, నదుచుఁ బల్కుఁ గొప్పు ♦ విడిచి ముడుచు
కుఁ జిడిముడిపడి సొమ్ము ♦ పిలు దిటమ్ము, లేక కన్నీరు నించు న ♦ లించు నొకి
ంచుఁ బిమ్మిట గొను దత్త ♦ ఱించుఁ జాల, నలరువిలుకాల్ని తండ్రిపైఁ ♦ దలఁపు నిలిపి.

## చెలికత్తెలు నీలకు బుద్ధులు చెప్పుట.

ట్టిరొ యొకఁ జెలిమికత్తియ, లట్టియలంగఁ గూడి చేడి ♦ యం గని యని రి
ెట్టిదపుఁ గలఁ బొగులుచుఁ, గట్టా నీ విట్లు దయ్యఁ ♦ గాఁదగునె చెలీ. 86

న్నియవుగాని ప్రౌఢవు ♦ గావు నీవు, పువ్వుఁబోఁడిరొ సిగ్గెల్లఁ ♦ బోవ నడిచి
లుదొనంగులఁ బొరలఁగఁ ♦ బాడె నీకు, నించుకేనియు మదిలోన ♦ నెంచ వలదొ.

ద్దంబు గని తద్ద ♦ నిద్దంపుఁ గస్తూరి, ముద్దునెన్నొసలిపై ♦ దిద్ద వేమి
ప్పలై కప్పున ♦ నొప్పారు పెన్నెఱు, లింపుగా దువ్వి పా ♦ టింప వేమి
మ్మె నిమ్ముగ మాని ♦ కమ్మల సొమ్ము లం, దమ్ముగా నెమ్మేనఁ ♦ దాల్ప వేమి
పెట్టెఁ బెట్టినయట్టి ♦ జట్టిమీఱినపట్టు, బుట్టముల్ మట్టుగాఁ ♦ గట్ట వేమి
గోరి రూరిమి నోరెంబు ♦ గుడువ వేమి, తోడర వలిదానిబిరినరుల్ ♦ ముడువ వేమి
గురువు దళుకొత్తఁ బలుకులు ♦ నుడువ వేమి, చామ నీ కిది రోటువంటి ♦ జాడ చెపుమ.

పలుదెఱఁగులఁ గలఁగుచు నిటు, వలెఁ గొదుకఁగ నేల లాఁతి ♦ వారమె నీకుం
దలఁపునఁ గలపనిరొల్లను, దెలుపవె మా తోడఁ బలికి ♦ దిటముగఁ గలికీ. 89

తగులమునఁ దగిలి నీ వీ, వగిది న్విగి తఱిఁగి రేయుఁ ♦ బవలు న్మిగుల
న్వగలం బొగులఁగఁ దగవా, మగువా నగువారి నెట్లు ♦ మదిఁ దలఁప వరో. 90

చిలుకబోదల మచ్చి ♦ కలు చేసి ముద్దులు, చిలుకఁ బద్దియములు ♦ చెప్ప రాదె
తెలిపిట్టగమిఁ జేరఁ ♦ దీసి తద్దయు బుద్ధి, దెలిపి మెల్లన నడల్ ♦ దీర్ప రాదె
నెమ్మికూటువుల గా ♦ టమ్ముగాఁ గూరిచి, నెమ్మితో నాటలు ♦ నేర్ప రాదె
బట్టికాఁడుల నింపు ♦ పుట్టునట్టుఁగఁ గేలఁ, బట్టి మాటలఁ గఱ ♦ వంగ రాదె
చెలఁగి పూఁదీవియలఁ బ్రోది ♦ సేయ రాదె, మేలిరతనంపువీణియ ♦ మీటఁ రాదె
వలపుగా నెచ్చెలులఁ గూడి ♦ నవ్వ రాదె, కలికి నీ డెందమునఁ జిక్కు ♦ నలుకు మాని.

చ. కులుకుచుఁ జేరి యాటలకుఁ • గూరిమి నెచ్చెలి తెచ్చెరించినం
బలుక వదేమి యేమఱిక • పజ్జల నిల్చినయాడిగంపుదిం
తులఁ గని తద్దయుం గినుక • తో వదలించెద వేమి వేమఱుం
జెలుకల కాల్కి నీ వెదలఁ • జిన్నియ తెన్నుఁగఁ గ్రొత్త లిత్తికా. 92

క. తేమా నీ వెత మానవు, తేమా మా మాటమున వ • రింపఁగ నిప్పు డే
లే మాయిమాట యొనఁగుము, వేమాఱును దలఁక నేల • వేడుము మీఱక. 93

తే. చెల యాచేరజపుఁదనం • చెల యింక, నాన యింతయు మదిలోన • నానఁబోక
నిచ్చలం బొప్ప మాతోడ • నిచ్చమైన, చెల్ల వెఱఁగింపు మింతయుఁ • జెల్లముగను.

క. అని యనుఁగుంజెలు లిత్తెఱఁగునఁ బల్కిన నాలకించి • కోమలి మిగులం
దనడెందంబునఁ గోరిక, లినుమడి గ్రాలఁగ వారి • కిట్లని పలికెన్. 95

## చెలికత్తెలతో నీల తనతలఁపు దెల్పుట.

తే. వినుఁడు చెలులార నామాట • వెనరు మీఱఁ, దలఁపులోవార లౌమాకు • దాఁప నేల
డెంగ మంతయుఁ గఱివేల్పు • నందుఁ దగిలి, మురలఁగా నేర దిఁక నొద్ది • వెరవు చెప్పుఁడ.

ఉ. చక్కరవింటిజోదు నెక • సక్కెము లాడఁగఁ జాలుచక్కరా
జక్కవజీరుచెల్వు చెవిఁ • జక్కఁగ నాటిననాఁటనుండి య
మ్మక్క యదేమొకాని యెద • నంటినకూరిమి యంతకంతకున్
నిక్కపు మై వెనంగొనుచు • నేమఱుఁ బాయ దిఁ కేమి సేయుదున్. 97

ఆ. మిన్నజిన్నిగట్టుఁ • గ్రొన్నెల వెన్నుని, చెన్ను మీఱ నప్పు • డెన్న మున్న
విన్నకతన నెపుడుఁ • గన్నులఁ గట్టిన, ట్లున్న దిదియు లేక • యన్నులార. 98

తే. తప్పు లెన్నక మొదలి నే • స్తంబుఁ దలఁచి యిప్పు డిప్పని యొనగూర్పుఁ • డొప్పమీఱ
మీర లోవరించువస్త్రియ • మ్మేలు మఱచు, దానఁ గామజుఁడీ యొందు • జాణలార.

క. అనుచుఁ గడలేని యంగద, గనఁబడ నప్పడఁతి వేఁడి • కన్నీరొలుకం
దనతెఱఁ గెఱిఁగించిన విని, యనుఁగుంజెలు లెల్ల దాని • కని రిట్లనుచున్. 100

## చెలికత్తెలు నీల నెగ్గులాడుట.

క. కన్నియరో యింతపని కయి, వన్నెయు వాసియును దఱిఁగి • వగచెద వకటా
ని న్నేమి యనఁగఁ గల మీ, మున్నరికలు వినుట లేదు • మున్నెచ్చోటన్. 101

చెలి పెనిమిటిపై, నబ్బురపుఁబువ్వులను నిలిపి ♦ యలమట మీఱఁక్
విడిచెదు నీకుఁక్, గబ్బితనం బిట్టు లేల ♦ కలిగెనె పొలఁతీ. 102

రొకింత లేనివల ♦ కాఁకలఁ గ్రాఁగుదు లోఁగి తాఁగ వై
ండిపాటుతోఁ జెలులఁ ♦ జెంతలఁ జేరఁగ నీక తద్దయుఁక్
ఁదనంబుఁ బూని సరి ♦ గన్నియ లందఱు నవ్వ నయ్యయో
సువ మాలి యిప్పగిది ♦ సాపఁగఁ జెల్లునె ముద్దుఁగన్నెకుఁక్. 103

మికంటి యి ♦ ప్పలుకు విన్నంతనే, కడలేని వేడ్క ని ♦ క్కడకు వచ్చు
యచ్చెరువుగా ♦ రెద్ది పాలెను గిబ్బ, పిండు సొక్కు మ్మడిఁ ♦ జెండి వైచు
పెంగూర్మి చా ♦ ప్పడ వెన్నఁగా రాని, పేర్మితో ని న్నిందుఁ ♦ బెండ్లియాడు
నాఁడెపుఁజేడి ♦ యందలంబున నిల్పు, కొని తనపల్లియ ♦ కొనర నరుగు.
రతనంపు మేటియుం ♦ ప్పరిగలోనఁ
వు మీఱిన గోష్ఠిఁగ ♦ పెజ్జమీఁదఁ
దెఱంగుల వలరాచ ♦ పనుల నిన్ను
యుఁ గరఁగించు నమ్మమీ ♦ మెఱుఁగుఁబోఁడి. 104

ద్దులపట్టివి నీకీ, గద్దఱిచందముల మెలఁగఁ ♦ గా రాదనుమీ
స్వయుఁ బెద్దలఁ దలఁపక, ముద్దియ నీ కింత డెంద ♦ మున వెత యున్నే. 105

లఁదిలేని వేడు ♦ కల మును పెంచిన, యంచచిలుకగముల ♦ నలుక మీఱఁ
డర నడిచి పొఱఁ ♦ దోలెద విది యేమి, తప్పు పేసె నిపుడు ♦ తలిరుఁబోఁడి.

తివ యెన్నఁడు మామాట ♦ కడుగుదాఁటు, కుందుదానవు నేఁ డేమి ♦ యొందు దెఱఁగు
గాని మాటికి నుడువంగ ♦ రానికినుక, సేసెదవు నేర మెద్ది మా ♦ చెంతఁ జెపుమ.

లనాఁగరో నీకోరిక, వలనుగఁ జేకూరె నింత ♦ వల వంతయుఁ దా
లుచును మాపైఁ బలుమఱు, నలుక కడు న్నిగుడ నెగ్గు ♦ లాడకు మింకక్. 108

అనిన విని ముద్దియ తద్దయుం బ్రౌఢ్గాకుండి యన్నెచ్చెలిపిండునకు వెండియు నిట్లనియె. 109

## నీల చెలికతెలపై నలిగి మాటాడుట.

ముమ్మర మైనబల్విలత ♦ మున్నుగ సుండెసుదానిచుట్టునుం
గ్రమ్మి చడంతులార కొఱ ♦ గాములు వేమఱు నెంచ సాగి నా

రమ్మక చెల్ల యల్లచిగు ◆ రాకుఁగటారికడిందిపోదుప్రా
వమ్ములవారి కోర్వఁ దర ◆ మా పెఱమాటలు వేయు నేటికిన్. 110

క. కడనుండి పెక్కుమాటలు, నుడువంగా వచ్చుఁగాక ◆ నూల్కొనియెదుపల్
కడఁగంట్లఁ బడఁగ వచ్చునె, విడువక యొవ్వారి కయిన ◆ వెలఁదుకలారా. 111

క. ఆకటా వెడిదపువలపుల, నెకలంబడి ప్రేఁగుడానిఁ ◆ జేపట్టఁగ నె
ల్లక యిటువలె నెంతురె ని, ప్పకలపయి స్నేయి చల్లు ◆ పోలిక మీఱన్. 112

తే. వినుఁడు నామాట లిపుడు మీ ◆ వీను లలర, సైఁప కుండిన నింతియు ◆ చాలుఁగాని
యింక నేమియుఁ గొఱగాని ◆ యొగ్గులాడఁ, బోకుఁడీ మీకు మ్రొక్కెద ◆ బోటులార.

ఉ. కూరిమిబోటు లంచు మిముఁ ◆ గొంపఁగ నచ్చుచు నున్నచో నదా
నేరము లెన్నుచు న్మిగుల ◆ నెవ్వగలం గలఁగించి పారెకుం
గేరెద రింతెకాని మది ◆ కిం గడు నెమ్మి దలిర్ప నేర్పుతోఁ
గోరినకోర్కి మీఱ నను ◆ గూర్పఁగఁ జాలుదురే యొకింతయున్. 114

ఉ. చక్కఁదనంబు జవ్వనము ◆ జాణతనంబు గొనంబుఁ దేజుఁ దెం
పెక్కినయుక్కునన్ సిరియు ◆ నిమ్ముగఁ గల్గి చెలంగుచున్నయా
రక్కసిగొంగపైఁ గడుఁ ది ◆ రంబుగ నిల్చినడెంద మింకఁ దాఁ
డక్కరి నెక్కనిం గవయు ◆ ట న్నటఁ గోరునె మాట లేటికిన్. 115

క. మామాట సేయ దని యిం, కేమియు నుల్లముల నలుక ◆ లిడఁ బోవక మీ
గీములకుఁ బొండు గొబ్బున, వేమాఱును గేలు మొగిచి ◆ వేఁడెద మిమ్మున్. 116

చ. గొనకొని మీరెడన్ నెఱయఁ ◆ గూరిమి డెందములోనికస్తి మం
తనమునఁ దెల్ప నేరపులె ◆ తద్దయుఁ జాపితి నింతె యందఱున్
వినియెడునట్లుగా నిఁకను ◆ వేమఱు నామన నవ్వకొంచు నో
యనుఁగువెలందులార మము ◆ నాఱడిఁ బెట్టకుఁడమ్మ వేఁడెదన్. 117

వ. అని యిత్తెఱంగున నమ్మెఱుంగుఁబోఁడి బిత్తరించుచుం గొన్నిత్తవలవంతలఁ దత్తఱించుచుఁ
బుత్తడిదువ్వలువవాలుపుసయి నత్తినబత్తిం జెలికత్తియలమొత్తంబుల నొత్తియాడుచు
నీడులేనికోర్కుల నువ్విళ్లూరుచుండె నని నిరాబారిసింగంబులకుం గతయెఱింగించు
జడదారి వినిపించిన వారలతని నవ్వలికతయుఁ దెలుపుమని వేఁడిన.

మ. మలయూ దగ్గి జయుండు రక్కసుఁడు నీ ♦ క్షైత్రాల్పరాగాద్ద్విజ
క్కులశోండ్లు ద్విసదారితాలుభ్రుసు బ ♦ ల్క్యుంబోటిగేస్తుండుఁ బు
ల్గులరాడాల్గోరయు స్మైర ల్గలుగుపే ♦ ల్వు ల్గోల్వ నవ్వేండిగు
బ్బలిపై నుండి జగంబు లేలుబలుపే ♦ ల్వా గట్టువిల్దాలుపా. 119

క. కడలిదొన పాఁపనారియుఁ ♦ బుడమితేరు, గట్టువిల్లును దొలిపల్కు ♦ గమిగుతాలుఁ
బులుఁగుడాల్వేల్పుములికియుఁ ♦ బూనికడిమి, మెఱయఁదిగప్రోల్గు గూల్చిన ♦ మేటివేల్పు.

మాలిని. కదలనిబలుతేరుకా ♦ గాడుపుకా మేయుపేరుం
గుదు రగుకలరోఱుం ♦ గొండపై మేల్బిడారుం
గొదుకక పలుమాఱుం ♦ గోరికల్ గూర్చుతీరుం
బొదలెడిమెయిసౌరుం ♦ బూని యొప్పారుమేటీ. 121

ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి
గంగనామాత్యపుత్త్రి బుధజనవిధేయ తిమ్మయనామధేయ
ప్రణీతం బైననీలాసుందరీపరిణయం బను
నచ్చతెనుఁగుం ప్రబంధంబునందుఁ
ద్వితీయాశ్వాసము.

శ్రీశారదాంబాయై నమః.

# నీలాసుందరీపరిణయము

అచ్చతెనుఁగుఁగబ్బము

## తృతీయాశ్వాసము.

క. సిరిపెనిమిటియుం బలుకుల, గరితమగఁడుం బొగడ మెచ్చ • గాంచినగట్టుం
దొరముద్దుఁబట్టిడెందపు, విరిదమ్మికొలంకుఁదేఁటి • వేల్పులమేటీ.

వ. విను మన్నిరాచారిరాచారులకుం గత యెఱిఁగించుజడదారి యిట్లని చెప్పందొడంగె
నట్లు గొల్లరాకన్నియ వన్నియ దఱిఁగి యెన్నరానివగలం బొగులుచున్నంత. 2

### సాయంకాలవర్ణనము

తే. బొమ్మ యనుపేరియగపాలె • పూఁటచెలిని, గోరి యలరించుటకుఁ జద • ల్గుదుటఁ గాఁచి
నీటముంచినమేటివ • న్నియపసిండి, పూఁదె యనఁ గ్రుంకఁగడలిలోఁ • బొద్దు వ్రాలె.

తే. రేవెలందుకఁ బెండ్లాడ • రిక్కరాయఁ, డేఁగుదేఁ గలఁ డని వేల్పు • టిగురుఁబోండ్ల
గములు గట్టినక్రొత్తచెం • గలువకోక, గము లనఁగ నంజకెంజాయ • లమరె మింట. 4

క. బలితంపునంజకెంజా, యలు నిద్దపుమావిచిగురు • లని చేరి తమిం
గలయంగాఁ బర్వినకో, యిలమూఁక లనంగఁ గదల • నిరులు దనర్చెన్. 5

క. మరుఁడుం దెరువరుల నెల్ల, స్వైరమునఁ దీర్పంగఁ గోరి • విరివిఁగఁ గఱిదే
వర యదుగున నిడుమల్లియ, విరు లనఁగా రిక్క లెనఁగె • వేలుపుఁద్రోవన్. 6

క. తామరలు ముడిఁగె జక్కవ, చామలకు న్వెతలు పర్వెఁ • జక్కఁగఁ బదువుం
గోమలులకు బోఁటుఁగులకును, సేమం బొనగూడె నపుడు • చెప్పఁగ నరుదై. 7

### చంద్రికావర్ణనము.

తే. తనర మగమానికపువాలు • దాల్పుజోదు, వేడుకలు మీఱ నాడుమే • ల్మేడమీఁద
గొనబు మీఱెడునపరంజి • కుండ యనఁగఁ, దూర్పుగుబ్బలిపైఁ దోఁచెఁ • దొగలఱేఁడు.

నుఁగోలఁకునఁ బూచినన, క్కనిచెందొవ యనఁగఁ దనరెఁ ♦ గలువలదొర లోఁ
న నయ్యేఁ గప్పు మని క, త్తినవేమక నుండుగండుఁ ♦ దేఁటి యనంగన్. 9

ంతఁ గోఱంత యింత లేక.జగం బంతయు నిండి పిండి చల్లినతెఱంగునఁ బొంగారుచుఁ
ఱపిలేక తఱపివెన్నెలలు గాయఁ దొడంగినం గడంగి నింగిముట్టిన నంతసంపుటగ్గలి
ల డగ్గఱించి యొక్కుమ్మడిఁ బొక్కుచు గ్రక్కున మెక్కి యా మెక్కి యక్కజంపు
క్కువలం జొక్కి చిక్కక చక్కెరవిలుదాల్పుబవరంబులం దవిలి చెన్నారువెన్నెల
ులుఁగులముత్తంబులును వెన్నెలపులుఁగులముత్తంబులబిత్తరంపుంబనులకు మెత్తఁ
ఁడి కొఱ్ఱితవగఁ దత్తఱించుచుం దమతమవేడ్కకత్తెల నత్తుకొని పూవుటెత్తుల వ్రేటు
గాచుచు విచ్చలవిడిం దిరుగుజొజాంగులును జొజాంగుల నెక్కుడకుం బనిచి వగలం
గిలి మగల నెదిరించి కొంచక మంచిగందంబు లలఁది వలిపంపుఁజెలిపలువలు
ముసుంగు లిడి దొనంగు లతి వేసం గదలి యిక్కలకుం దాఱుచెడిపజవరాండ్రం గని
మజవరాండ్ర సెవలం దలంచి యెల్లన నుల్లంబులు దల్లడిల్ల నున్న రని సొమ్మసిలం
బాఱుతెరువరులును దెరువరుల గెలువం దరలుమరునకుం దఱి యనుకమ్మతేఁడు వెర
వునం జేసి యునిచినకఱకుటమ్ములగుంపుల సొంపునం బెంపొదుకలువ క్రొవ్విరులును
గలువక్రొవ్విరులపయి మునరి కొనరి తీఁగపసగలపూఁదేనె లాని పెల్లుగం దుళ్లు
గండుఁదుమ్మెదలును గండుఁదుమ్మెదలరొదలు చెవుల నాట బీఁట లగుకొందంబులతోఁడ
గాటంపుమరునాటలకుఁ దివురుకొమరుంబాయంపుందుటారికత్తియలును దుటారి
కత్తియలసిబ్బెంపుగిబ్బిగుబ్బల కెన యనం దగి సొంపు గలిగి వెత లొనర్చుజక్కవపెంటి
కూటువలును జక్కవపెంటికూటువలపాటు గనుంగొని వెఱచి పొలయలుకలు మఱచి
పఱచి మగల నిఱియం గౌఁగిలించికొనుముగుదపూఁబోఁడులును ముగుదపూఁబోఁడుల
నిద్దంపుముద్దుమొగంబులకు దొరగానిసిగ్గునంబోలె ముడుంగఁ జాఱినసెత్తమ్ములును
సెత్తమ్ములకొలంకులం దలంకక దుంపమూండ్లు మెసవి విసువక కూఁత లిడుకొదమరా
యంచబారులునుం గలిగి పుడమి యెల్ల మొల్లం బగుచల్లఁదనంబున నుల్లసిల్లుచుండె
నప్పు డాగొల్లరాకన్నియ యెన్నరానివలవంతలం బొరలుచుండె నట్టియెడ. 10

## నీలను మన్మథుఁ డేఁచుట.

ఇరువంకలఁ దన్నుఁ బొదవి, గొరవంకలుఁ దుమ్మెదలును ♦ గోయిలలుం డ
క్కరిచిలుకలుఁ బురిపులుఁగులు, గొరగొర రా మరుఁడు వెడలెఁ ♦ గొమ్మఁ గలంపన్
అట్లు వెడలి. 12

మ. కడిమిం జిల్కపిసాళిజక్కి చెదరె ♦ క్కెం జివ్వనం దోలి బ
ల్వెసవింట న్మనవాఁడిపూములకు లో ♦ లిం గూర్చి బిట్టార్చి నె
వ్వడిఁ జేకొల్దిగఁ దీసి డాసి మరుఁ డ ♦ ప్పాల్గంటిచప్పైయి నె
న్నడుచక్కిన్ గుతిచేసి యేసె నదరం ♦ టం గాఁడి మై సోలఁగన్ 13

చ. తలిరుజిరావజీరుబలు ♦ దాడికి మోడి కడంక దక్కి యు
క్కులుకుమిటారి డెందమునఁ ♦ గొందల మందుచు నప్పు డెంతయు
న్వలపులవెచ్చ హెచ్చఁ జెలు ♦ వం బగు నెమ్మెయిఁ గ్రొవ్విల పోలుచు
ల్గళవళపాటులోఁ జెలిమి ♦ కత్తెల మాటుచు నుండె వెండియున్. 14

సీ. తులువరాచిలుకమూఁ ♦ కలపాళిహాళులకుఁ, జాఁపమేపుడుఁబుల్గు ♦ బారుపోదకు
జమిలిముక్కాలిపి ♦ సాళిబల్ప్రోఁతకుఁ, గోదమకోయిలచాలు ♦ గోలగోలకు
గద్దఱిగోరవంక ♦ గములదన్నీడులకుఁ, బోగరుటంచలపల్క ♦ వెకటులకును
వలినాలిగాడ్పుబో ♦ దలహెచ్చరికెలకుఁ, జలివెల్గునుదుటు వె ♦ న్నెలలసెగకుఁ
తే. దొడరి బడిబడి వెడవింటఁ ♦ గుడియెడమల
నడరి వడి నేయుకతివేల్పుఁ♦గొడుకుదుడుకు
టంపజడివానసోనల ♦ యలజడికిని
మిగుల నెద నోడి యాడు న ♦ మ్మించుఁబోఁడి. 15

## మన్మథదూషణము.

తే. అలరువిలుకాఁడ బలుసిరి♦గలిగినట్టి, దొరకొడుక నంచుఁ బొగరుదఁ♦ద్రుళ్లుకొనుచుఁ
దెఱఁ గెఱుంగక ముగుదలఁ♦దెరువరులను, బూని యేతువె నీపూన్కి♦ బుగ్గిగాను.

క. పొరపొచ్చెంబునఁ బలుమఱు, విరిఁబోఁడుల నెల్ల మిగుల ♦ వెతవెట్టుదు నీ
దొరతనము ద్రుంగి పోవను, మరుఁడా నీచేతివిల్లు ♦ మంటం గలయన్. 17

చ. తలఁపఁగ ముజ్జగంబులకుఁ ♦ దల్లియుఁ దండ్రియు నైనలచ్చికిం
బులుఁగుహుమావజీరునకుఁ ♦ బుట్టినదిట్టవు నీకు నెల్లరుం
గలయఁగఁ దోడఁబుట్టువులు ♦ గారె యయో నెన రింత లేక తేఁ
జిలుకలకొల్కులం గలఁచఁ ♦ జెల్లునె పెల్లుగఁ బచ్చవిల్తుఁడా. 18

ఉ. కన్నులవింటివాఁడ తిగ ♦ కన్నులదేవరతోడఁ బోరి ము
న్నున్నము నొంది మేఁ దొఱఁగు ♦ పట్టున నెక్కడ డాఁగి పోయె నీ

ష్ణతికంబు నేఁడు కొఱ ♦ మాలినకోయిలబిల్కమూఁకలం
ష్ణగఁ గూడి చేడియల ♦ బాములఁ బెట్టెదు పోటుబంటవై. 19

## చంద్రదూషణము.

కపుటాముసం దమియుఁ ♦ బర్వఁగఁ గైకొని యొజ్జముద్దియం
నదోసకారి వని ♦ కాదె నిసుం గని తమ్మికొమ్మ ని
ఁ దలవంచుచుండు నది ♦ చాలదొ యాఱడి నీకు నెంతకుం
వల కోఁడ నీవపుడు ♦ నన్నము గా నిఁక నిందు రాకుమీ. 20

కులేని వెతలఁ ♦ గుందెడిముగుదల, డంకతనము మీఱ ♦ జంకు లేక
మునఁ గలంచె ♦ దింకఁ బెన్నఁడు నీకు,వంక గల్గదోటు ♦ జింకతాల్ప. 21
టా మున్ను ముక్కంటి ♦ కంటిమంట,చేత బూదైన మరునకుఁ ♦ జెల్లుఁ గాని
మనిరొఱ నసుకోర్కి ♦ నపరునీకు, జాపయే చేడియల నేఁచఁ ♦ జందమామ.

## వసంతాదులదూషణము.

వు గలవాఁడ వంటను, జెలుఁనల నలయింప నీకుఁ ♦ జెల్లదయో నీ
వెల్లఁ జెల్లపాలుగ, నలరుజిరాజోదుజోడ ♦ యామని కోఁడా. 23

నిపూపు గల్గుట, కతివలపైఁ బెల్లు రేఁగి ♦ యలజడి మీఱ
పెట్టుదువే యిఁక నీ, బ్రతుకు బయల్గాను నాలి ♦ పయ్యెరకుఱ్ఱా. 24

ష్ణ కొన్నాళ్లు పలుగాకి ♦ మూఁకలోనఁ,గలసి మెలఁగినతెఱఁ గెల్లఁ ♦ గానిపింపఁ
పలమీఁద గ్రుడ్లిడ్డ ♦ సేయు రాకు, కోయిలా యిఁక నీయుల్లు ♦ గూలిపోను.25

గాని పండ్లు గొఱుకుమఁ, జీఁకికిమాటికిని గసరు ♦ చిలుకం జిలుకా
ల నలయించెదు నీ, గోటాపన యెన్నఁ డింక ♦ గూటం బడునో. 26

బోఁడుల డెందము ♦ ల్లడిల్లఁ, గూఁక లిడుకొంచు నెంతయుఁ ♦ గొఱఁతలేక
సంబునఁ బురివిచ్చి ♦ యాడెదేమి,యక్కటా నెమ్మి నీయాట ♦ యడవిఁ గలయ.

ఁ బలుమఱు మొరయుచుఁ, గమ్మనిపూఁదేనె లాని ♦ కడుఁ గ్రొవ్వి యహా
ఁ గలఁపఁగఁ జూచెదు, తుమ్మెద నీత్రుళ్లు పెద్ద ♦ తుప్పలఁ బట్టెన్. 28

పలుమఱుఁ జెవులు చీఁ ♦ దఱఁ గొనంగ, బిట్టు మొరసెదు వన త్రాగి ♦ నట్టు లిట్టి
జాప తెట్టుగాఁ ♦ బట్టువడియె, బెట్టుగా నిన్ను వెసఁ జెఱఁ ♦ బెట్టియిడను.29

వ. అని మఱియు మఱియుఁ బరికించి చెఱకువిలుకాని కఱకుచుఱుకుటలరములకు మొత్తంబులకు నంతకంతకు నగ్గలం బగువలవంతసెకలఁ గ్రాఁగి వేఁగి సైఁప రాకున్న డిల్లపడి మెల్లన సొమ్మసిల్లిన. 30

## చెలికత్తెలు నీలకు శైత్యోపచారంబులు సేయుట.

క. చెలి తెల్లఁ దల్లడిల్లుచు, వలగొని దరి నిలిచి యకట ♦ వలవంతసెకల్
బలు వర్యోఁ గలిరుఁబోఁడికి, వలిపను లిఁక నరగఁ జేయు ♦ వలె నని మఱియున్. 31

ఆ. కప్ర మూఁది మంచి ♦ గంధంబు మెత్తి పన్నీరు చిలికి తూండ్లు ♦ నించి వలపు
గ్రమ్ముపూలపినన ♦ కజ్జచే వీచుచుఁ, జపురుసెజ్జమీఁదఁ ♦ జేర్చి మఱియు. 22

తే. ఎన్న రానట్టిచలివను ♦ లెన్నియేని, జేయు మే లందులకు లేక ♦ సేగిఁ బొందు
చున్నకన్నియ మెల్లన ♦ మన్నరనుచుఁ, బొరలి యిట్లని పలికె న ♦ బ్బురము మీఱ.

సీ. నిద్దంపుఁబాన్పుపై ♦ నిప్పులకునియలు
నింపఁ జెల్లునె మీకు ♦ నెలఁతలార
యెడనెడ విసము గ్ర ♦ క్కెడుపాములను జెండఁ
గూర్పఁ జెల్లునె మీకుఁ ♦ గొమ్మలార
కళపెళ నుడుకుచ ♦ క్కనినూనియల్ మీఁదఁ
జిల్కఁ జెల్లునె మీకుఁ ♦ జెలియలార
మేనఁ బొక్కులు పొక్క ♦ మెదియించి సున్నంబు
మెత్తఁ జెల్లునె మీకు ♦ మెలఁతలార
తే. కటకటా నేఁడు పగదీఱ ♦ నిటులు గలఁప
వలయునే యంచుఁ బలుమఱుఁ ♦ గలవరించు
నలరులును దూండ్లుఁ బన్నీరు ♦ వలపు గలుగు
చలువసిరిగంధమును గాంచి ♦ కలువకంటి. 34

ఆ. చానలార యిపుడు ♦ జంటారుమేనులు, దాల్చి మిగుల సెగలఁ ♦ దలర జెండ
గాయఁ బాగ నేమి ♦ గాములకేఁ డని, చెలువ మిగుల నలుకఁ ♦ దలఁకి పలుక.

## నెలఁతలు మన్మథపూజ సేయుట.

ఆ. అట్లు గళవళించు ♦ నతివను గనుఁగొని, యనుఁగుఁజెలులు వెఱచి ♦ యహహ వలపుఁ
గాఁక బలిత మయ్యెఁ ♦ గ్రాల్గంటి కిఁక మరుఁ, గొలువ కున్న మేలు ♦ గూడదనుచు,

గా త్తనిరిగంధ ♦ మునఁ దిన్నె యొనరించి, చెలువుగాఁ జైఁగనీటఁ ♦ గలయఁ జలికి
న్నె లలరఁగ ♦ బ్రవపుముగ్గులను బెట్టి, పస మించుచెఱకుఁగం ♦ బములు నిలిపి
పుమల్లెత్రా ♦ వ్వైరులపందిరి వ్రేసి, తళుకుగేదఁగిఱేకు ♦ దళ్లు గట్టి
ఁ జెంగల్వలఁ ♦ దోరణంబులు గట్టి, మేలిముత్యాలజా ♦ లీల నుంచి
మిట్ట గద్దెపైఁ ♦ గమ్మవిల్తు, నిమ్ముగా నిల్పి యొమ్మైన ♦ గొమ్మ లెల్లఁ
గావి పెక్కులాగుల ♦ దొమ్మిగూడి, పూజలొనరించి యిట్లని ♦ పొగడి రపుడు.

క్కుదము నీకుఁ జక్కెర ♦ లుక్కుఱలును
నిక్కుచు మిక్కిలి ♦ చొక్కుతొగరు
బల్వకిక్కు జక్కుపై ♦ నెక్కి జగము
. మెఱయుంగ గెలుచుచు ♦ నుండుజోద. 38

మ్మెదలు నాలివలి ♦ తెమ్మెరలుఁ గోయిలల ♦ దిమ్ములును జిల్కలును ♦ నెమ్మిగములు న్గా
ఁ బోరింబోరిని ♦ గ్రమ్ముకొని గొల్వఁ జెలఁ ♦ వమ్మున బయల్వెడలి ♦ కమ్మ నగువింటం
మల్కు బెడి ♦ దమ్ముగ నమర్చి వడిఁ ♦ జిమ్మి కడిమి న్మగల ♦ నిమ్ముగను బొమ్మల్
కరఁగించుచును ♦ గొమ్మలను గూర్చునిను ♦ నెమదిని గొల్తును తి ♦ రమ్మయినభక్తిక్

యుఁడ నీబెడిదపు, టలరుంమూపులకు వెఱతు ♦ రఁట నల్వయుఁ గ్రొ
గల్వను నీఁకఁ బెఱవా, రలఁ గలఁచుట యేమి యబ్బు ♦ రం బరయంగన్.

ఝ న్వాలారుం, గోలలఁ బరఁగించి మరులు ♦ గొల్పుచు మిగులం
చుట కీఁకఁ బాళం, బాలము నీయాన యొూపు ♦ నలిడాల్వేల్పా. 41

ఏనుఁగు లెల్ల నిత్తెఱఁ, గున వెడవిల్కాని వేఁడు ♦ కొన నపు డాక్రో
గోఁడి కొంతడెందం, బున వెత చల్లారఁ దాల్మి ♦ పొరయుచు నుండెన్. 42

43

## ప్రభాతవర్ణనము.

ంలు గూసె జక్కవలు ♦ పొందుగ డాసె బోజుంగుముఁకకుం
లు వాసె రిక్కగమి ♦ పోఁడిమి మాసెఁ బిసాళితుమ్మెదల్
ల వ్రాసెఁ జీఁకటులు ♦ గొబ్బున మాసె మరుండు తుంటవిల్
నెక్కఁ దీసెఁ దొగ ♦ పైదలియుం గను మాసె నంతయున్. 44

ంగ తమ్మి ♦ విరిఁబోఁడివగకాఁడు, వదలుమానికంబు ♦ జగముకన్ను
లు పిపము ♦ పేఁటాడుపోటరి, ప్రొద్దు తూర్పుమలను ♦ బొడమె నపుడు. 45

తే. తెల్లవాఱుట గన్గొని ♦ రొల్లవారు, గొల్లవారింట వేడ్కఁ గ ♦ న్గొనఁగ వలయు
నంచు మేల్కాంచి తఱిచెయ్యు ♦ లన్ని దీర్చి, గీము లలరించుకొనిరి కో ♦ ర్కియుఁ జెలఁగ.

## గొల్లదొర తనపట్టుల నలంకరింప నియోగించుట.

ఆ. అపుడు గొల్లనాయఁ ♦ డందంబుగాఁ దన, పట్టు లలరఁ జేయు ♦ నట్టుగాను
నేర్పు గల్గువారి ♦ నేర్పరించినఁ జాల, నెలమితోడ వార ♦ లెల్లఁ గడఁగి. 47

సీ. తెలిముత్తియపుఁబంది ♦ రుల నెల్లెడల నిల్పి, నలువొప్పఁ దొగదోర ♦ ణములు గట్టి
ముంగిళ్లఁ గపురంపు ♦ ముగ్గు లిమ్ముగఁ బెట్టి, తనరుగోడలను జి ♦ త్తరువు దిద్ది
పసిఁడితిన్నియల సొం ♦ పెసఁగఁ గస్తూరి యలికి, క్రంతలఁ బన్నీరు ♦ గలయఁ జల్లి
పట్టుఁబుట్టములమే ♦ ల్కట్టు లమర్చి కీ, లినిబయళులను గొ ♦ ల్లెనలు వన్ని
తే. మఱియు దరిలేనిసొగసు లె ♦ మఱక చేసి, పలుదెఱంగుల వాయిద ♦ మ్ములు నెలంగ
నిగురుఁబోఁడులు మగవాండ్రు ♦ నీసులేక, యరిదిసింగారములు పూని ♦ యలరి రంత.

## కుంభకునిపురికి గొల్లలు వచ్చుట.

సీ. కెట్టుచెప్పులు గొప్ప ♦ గిఱునామంబులు, మొలచెక్కుకత్తులు ♦ నిలువుసిగలు
కుడిముక్కుఁగమ్మలు ♦ గురివెందపేరులు, పిల్లఁగ్రోవులు మేటి ♦ వల్లెత్రాళ్లు
లొారుగట్టుపంచెలు ♦ బెరసుఁబచ్చడములు, గాఁకొన్న లోవంక ♦ కఱ్ఱెయొడళ్లు
గుండపోఁగులు చిప్ప ♦ గొడ్డండ్లు నెలగోల, లొప్పారుసెలువంక ♦ యుంగరములు
తే. గలిగి గాటంబుగా నెల్ల ♦ కడలనుండి, పెల్లు మీఱఁగ గిబ్బల ♦ పీఁచ మసఁచి
కోర్కు లిగురొత్తఁ గన్నఁ జే ♦ కొనెడ మంచు, మొల్లముగఁ జేరి రచటికి ♦ గొల్లలెల్ల.

వ. అట్లు చేరినవారి కెల్ల గొల్లదొర యుల్లంబులు దనియ నోగిరంబులు వేగిరంబున బెట్టించి వీడెంబులు గందంబులుఁ గోకలుం దొడవులు నిడి విడిదిపట్టుల నునిచె నంతకు మున్న పనిచినమానిసివలన నత్తెఱంగంతయు విని నందుండును యశోదయుఁ దాటి నిశంబుజోదును బుత్తడిదువ్వలువవాల్పును బయనం బయి కదలి ప్రొల్కడనక్కి న్వచ్చుచుండి రయ్యెడ. 50

## నందాదులు కృష్ణునితో వచ్చుట.

తే. పిటఁ గగ్గినవాఁడెంపు ♦ బోటు లెల్లఁ, గూటువలు గూడి జన్నంపుఁ ♦ గూటిదొరల
మాటకయి మేమ పూనిన ♦ మేటిపేల్పుఁ, దేటగాఁ జూచుకోర్కెన ♦ చొప్పటఁ జేరి.

సీ॥ రేయొప్రొద్దు ♦ వ్రేపల్లెలో గొల్ల, మగువల వలపించు ♦ సొగసుకాఁడు
పా॥ చెలరేఁగి ♦ విసపుఁబా లిడుదాఁగ, రక్కసిఁ దునిమిన ♦ యుక్కుఁదునియ
పా॥ నందుని ♦ వీపెఁబోఁడిముందర, మొనసి చిందులు ద్రొక్కు ♦ ముద్దులాఁడు
పా॥ బండితో ♦ శ్వాసపు నుంకించి, పిండిగాఁ దన్నిన ♦ దండిజోదు
పా॥ వ్రేఁగిముల ♦ వెన్నజున్ను, గముఁ గొల్లగ మెక్కిన ♦ గండిదొంగ
చ ముకుపుఁ దలిముత్తి ♦ యంపుసేసఁ, బొలు చల్లిరి వేడుక ♦ ల్బయలువడఁగ.
ఁ కుంభకుఁ డెదురుగా ♦ నరుగుదెంచి, యక్కకును బావకును మ్రొక్కి ♦ తక్కువారిఁ
ఁటను గూర్చి వేడుక ♦ ల్గడలుకొనఁగ, వనమునికె పట్టునకుఁ దోడు ♦ కొనుచు నేఁగె.

ంకును బోనమ్ములు, గందమ్ములుఁ దమ్ములములుఁ ♦ గడునడి నిడి తా
ంబుగ డెందంబున, ముం దెన్నఁడు లేనియెలమి ♦ మురియుచు నుండెన్. 54

## కృష్ణునిరాక నెఱిఁగి యాఁబోతులు విజృంభించుట.

ము కల్లరి ♦ యాలపోతులు పైఁడి, వలువదా ల్పచటికి ♦ వచ్చు టెఱిఁగి
తో రెచ్చి దొ ♦ డ్డిని గల్లుచూఁడ్పాఁడి, మొదవుల లేఁగలఁ ♦ బొదివి చాలఁ
ంలఁ గ్రుమ్మి లేఁ ♦ గోడెల నెగ్గను, దఱుపుల నెత్తురు ♦ నెఱయఁ బొడిచి
లు గ్రోడాడి ♦ కోవెలల్ నుగ్గాడి, పందిళ్లు పడఁద్రోచి ♦ బండ్లు విఱిచి
ప్రలు పగిల్చి గుడిసెలు ♦ దళ్లుఁ గూల్చి, గొల్లవాడల నెల్లఁ గ ♦ గ్గోలుపుట్ట
సువాంఛ్రను గుజ్జల ♦ నంతమందిఁ, గడఁగి తఱుముచు నెనలేని ♦ కడిమిఁ జూపె.

ఁ దెల్లవాఱుటయు నయ్యాలు తేఁ డెల్లగొల్లకొమరులఁ బిలిపించి తనముద్దుఁబట్టిని
ము సింగారించి తెచ్చి ముందర నునిచి యందఱు విన నిట్లనియె. 56

## బట్టువానికి నీల నిచ్చెద నని గొల్లలతోఁ గుంభకుఁడు చెప్పుట.

ారం చెడుగుఁ ♦ గోడెలఁ గంటిరె, జగము లెల్ల గ్రమింగఁ ♦ జాలుకడిమి
గుచున్న వెన్న ♦ నివి బొబ్బ మెకములో, పులులో యడవిదోనుఁ ♦ గులో నిజంబు
లనఁ జాల ♦ వెతఁ గుందితిమి నేల, ఱేఁడు కినుక చేసి ♦ వేఁడి నూపె
ఁ బెక్కు మాట ♦ లేటికి వినుఁ డిద, నిక్క మైనదిట్ట ♦ లొక్కపలుకు. 58

ు దలిర్పఁగ నీగి, బ్బలఁ బట్టఁగఁజాలు నేరు ♦ పరి కిపు డిత్తుం
వములప్రోక యగునీ, తలిరాకుంబోఁడి నెమ్మి ♦ దలు కొత్తంగన్. 59

క. అనిన విని గొల్లకొమరులు, వనఁబోఁడులమిన్నఁ గైకొ ♦ నఁగ వలసినబ
ల్వను గోడెల గెలువఁగ నేర్చు, వనిజదువ్రును గల్గి కాదు ♦ పడి యుండి రొగిన్.

## ఘోషవంతుఁడు కోడెలచేఁ జిమ్మఁబడి సొమ్మసిలుట.

వ. అయ్యెడ ఘోషవంతుం డను నొక్క గొల్లకొమరుండు. 61

క. గిబ్బల గెల్చుట యిది యొక, యబ్బురమా యనుచు బింక ♦ మాడుచు నపుడే
గొబ్బున లేచి భుజంబులు, దబ్బునఁ జఱచుకొని బల్లి ♦ దపుదిట మెసఁగన్. 62

తే. తొడరి యుష్మేటి యాలపో ♦ తులను డాసి
పట్టుకొనఁ బోవుటయు నవి ♦ బిట్టు గినిసి
కన్నులను నిప్పులొలుకంగఁ ♦ గదఁగి వానిఁ
బొడిచె నన్నియుఁ । ◦పఱు ♦ వెసరి పఱవ. 63

క. ఆటువలెఁ బొడివినఁ గనుఁగొని, దిట మింతయు విడక యతఁడు ♦ దీటుగఁ గడు ముం
దటికిఁ జని యొక్క పోతును, దటుకునఁ బిడికిటను బొడిచెఁ ♦ దలనడుచక్కన్. 64

క. పొడిచిన నన్నియు నొక్కు, మ్మడిఁ గడిమి దలిర్ప నతని ♦ మార్కొని కినుక
న్నిడుద మొనవాఁడికొమ్ములఁ, బుడమిం బడ ద్రైచి పొడిచి ♦ పొరిఁబొరి మట్టెన్.

ఆ. మట్టి మిగుల నలుక ♦ రెట్టింప దవ్వగాఁ, జిమ్ముటయును మూలి ♦ సొమ్మసిల్లి
పడియె నతఁడు గిబ్బ ♦ పదు వంత గొల్లల, కైకి నుతికి కడిమి ♦ బలిమి రాయ. 66

ఉ. కొందఱుఁ బూని కొమ్ములను ♦ గ్రుమ్ముచుఁ గొందఱు ప్రక్కఁ ద్రొక్కుచుం
గొందఱుఁ బెండొడల్ విఱిగి ♦ కో యని యార్వఁగఁ గూలఁ దన్నుచుం
గొందఱు నేపుతోఁ దఱిమి ♦ గుట్టలమిట్టలపాలొనర్చుచుం
జిందఱవంద లై పఱవఁ ♦ జేయుచు గాటపులావుఁ జూపుచున్. 67

## కృష్ణుఁడు బలరామునితో నక్కోడెలకత తెల్పుట.

క. అప్పగిదిఁ బఱచువారలఁ, దప్పక చూచుచును మోముఁ ♦ దమ్మిని జెఱువ
వ్వాప్పార నవుడు వెన్నుఁడు, కప్పంబుట్టంబువానిఁ ♦ గని యిట్లనియెన్. 6

తే. అలపోతులు గా విని ♦ కాలనేమి, కొడుకు లేడ్వురుఁ దనచేత ♦ మడిసి తొంటి
మాడుఁ దీర్పఁగఁ బూని యి ♦ చ్చోటఁ బుట్టి,రిపుడు వీరి నడంచెద ♦ నేపునూపి.

పగతుఁగ నడఁచుటయుఁ గొం, దుగులం గాపాడుటయును ♦ దొరం బరయం
దగఁ గంటి కైన నిది కదుఁ, దగిలినమేల్గాదె యిప్పుడీ ♦ దం బరికింపన్. 70

## కృష్ణుఁడు కోడెలఁ బైకొని చంపుట.

అని పలికి వాని కెదురుగఁ, జనియె నపుడ వేలుపులును ♦ జడదారులు నిం
గి నిలిచి కనుఁగొనుచుండఁ, దన కెంతయు మేలుగోరి ♦ తద్దయుఁ బొగడన్. 71

చని యటఁ బసరపురక్కసు, లను బయికొని దోనకారు ♦ లారా కడుఁ గ్రొ
వ్వునఁ గలఁచితి రిన్నాళ్లును, బనివడి జగమెల్ల నింకఁ ♦ బఱవక నిలుఁడీ. 72

కల్లరులై పెల్లావవఁగఁ, బొల్లఁగఁ గొల్లలను బాఱఁ ♦ బొడుచుట గా దిం
కెల్లతెఱంగుల మిమ్ముం, జెల్లించెద వేల్పుగములు ♦ చెలఁగుచు నుండన్. 73

అని యదలించి పలికిన నులికి యలుక రెట్టింప నద్దబ్బఱగిబ్బరక్కసు లేడ్వురునుం
దొంటియొంటుమి మేటిపెనంకువం జెంగున నెగసి యుక్కున నెక్కమ్మడి నతనిం
దాఁకిన నబ్బలుమగండు గండు మీఱి లేగున్నయేనుఁగులపయి దాఁటుసింగంబు తెఱం
గునం గదిసి యఱచేత మోరలు చఱచియుం దఱిమి యురవడిఁ గొమ్ముల మెడల నులి
మియుఁ దొడలు విఱిచియు నడుము లవియం బిడికిళ్లం బొడిచియు వీఁపులు మూఁపు
రంబులు నడిచియు నెత్తురులు జొత్తిల్లం జేసియు మఱియుం బెక్కులాగుల నొప్పిం
చియుఁ జూపఱచూడ్కికి వేడ్కగాఁ గొంతదడవు గడపి యంత. 74

పిడుగున కెన యనఁ దగుతన, పిడికిట నొక్కొక్కదాని ♦ బెడిదంబుగ నె
న్నడి నెత్తు లవియఁ బొడిచిన, వడి నొక్కొక్కటియు నేల ♦ వ్రాలెం గోడెల్.

అట్టు లొక్కొక్కపోటున ♦ నాలపోతు, లన్నియును వాత ముక్కునఁ ♦ గన్నుఁగవల
నెత్తురులు గాఱ నీలిగి ♦ నేలఁ బడిన, నెల్లవారలు వెఱఁగంది ♦ రుల్లములను. 76

## దేవాదులు మెచ్చి తత్సూచకముల నెఱపుట.

అత్తఱి వేల్పు ♦ లాకసంబున నుండి, వెన్నునిపయిఁ జాల ♦ విరులవాన
గురియించ నచ్చర ♦ ల్గామ రొప్ప నాడిరి, గొల్లలెల్లందఱు ♦ నుల్లసిలిరి
నందుండు గొమరునిఁ ♦ బొందుగాఁ గౌఁగిటఁ, బెనఁచి తద్దయును దీ ♦ వన లొసంగెఁ
గుంభకుఁడును దన ♦ కోరిక యీడేఱె, నని చూచి సంతసం ♦ బునఁ జెలంగె

నీలయును జాల వ్రేతల ♦ చెలువాఁడు, తనకు మగఁ డయ్యె ననుచు డెం ♦ దమున నుబ్బె
మఱియుఁ జూపఱ లెల్ల వే ♦ మఱును మెచ్చి, పొగడుచుండిరి వెన్నుని ♦ మగతనంబు,

## నీలకుఁ గృష్ణునకుఁ బెండ్లి వర్ణిల్లుట.

ఆ. అంత గొల్లపెద్ద • లందఱు నీలకు, వెన్నునకును బెండ్లి • వేనవేల్వ
వలయు నంచుఁ బూని • వల నొప్ప దూరుత, మొజ్జబాపనయ్య • నొయ్య నడిగి. 78

ఆ. వార్ల గోత్ర దీసి • కన్నియకును బెండ్లి, కొమరునకును దలఁప • జమురు రాచి
నలుఁగు లిడఁగఁ జేసి • నలువొప్ప నయిరేని, నీరువ్రాని రవుడు • పేరఁటాండ్రు.

క. తోఁగమూఁడు గ్రుంకె దట్టం, బుగఁ జీఁకటు లొదవె రిక్క • లొత్తము వోడమెక
లగనమును డాసె నిర్యోషఁ, దగఁ బెద్దలు సైదువలును • దద్దయు వెలమిన్. 80

తే. పలుతెఱంగులవాయిదం • బులు సెలంగ, కిలితో సల్లపల దివ్వె • టీ ర్వెలుంగఁ
గన్నియను బెండ్లి కొమరునిఁ • గడఁగఁ బెండ్లి,తిన్నెమీఁదికి మెల్లనఁ • దబ్బి నిలిపి.

తే. పుడమివేల్పులు దొలిపల్క • నడువు తెలిమిఁ
జదువుకొంచును దీవనల్ • చాల నొసఁగి
సేసఁ బ్రాల్ చల్లి వలిపంపుఁ • జీర యొకటి
చెలఁగి తెరపట్టి కాల్ద్రొక్కఁ • జేసి రపుడు, 82

ఆ. చాల వేడ్క లొదవఁ • గేలుఁదమ్ముల నంటి, ప్రైదువలు కడంక • నంది యిడఁగ
వెన్నరానికూర్మిఁ • గన్నియయఱుతను, గట్టుతాల్చు తాలి • బొట్టుఁ గట్టె. 83

క. వెన్నునితలపైఁ గన్నియ, కన్నియతలమీఁదఁ జుట్టుఁ • గైదువుజోదుల్
సన్నపుముత్తెము తెలమిని, మిన్నక చేమాండ్ల నించి • మించిరి మిగులన్. 84

క. చీరచెఱంగులు ముడి యిడి, కూరిమిఁ జిటికెనలు పట్టి • కొనఁ గూరిచి తా
రారంజోతిని గడు నిం, పారఁగ మ్రొక్కించి రప్పు • డాలిన్ మగనిన్, 85

## కృష్ణాదులకుఁ గుంభకుఁడు కట్నంబు లొసంగుట.

సీ. అయ్యెడ గొల్లఱేఁ • డల్లున కెలమితో, ముత్తెంపుఁజొకట్లు • మురువు లుంగ
రములు సేవడములు • రతనంపుఁబావలు, గొలుసులు పదకముల్ • జిలుఁగుఁజేల
లందలా లడపంబు • లపరంజిగిండులు, జాలవల్లికలును • జందువాలుఁ
బట్టెమంచంబును • బఱపును బాలీసుఁ,జందుగుపెట్టెలు • మందసములు
తే. గద్దెపీఁటలుఁ గపురంబుఁ • గస్తురియును, బాఁడిమొదవులు మేలైన • బఱ్ఱెయలును
నూడిగీలును వరవుళ్లు • నాఁడె మైన, మంచిగందంపుఁదుక్కులు • మించ నొసఁగి.

తే. కూరిమిని వీరకానికి • వీరకత్తి, యకును దొలువేల్పుగొంగయ • న్నకును మఱియుఁ
జుట్టముల కెల్లఁ దొడవులుఁ • బుట్టములును,గట్నము లొసంగెఁ గట్టలు • గాఁగ నపుడు,

తే. జన్నిగట్టకు బట్టకు ♦ సెన్నరాని, పైఁడికట్నంబు లొసఁగి క ♦ ట్టంపుఁగూరు
వారలకును గాణలకుఁ బెద్ద ♦ బాఁపలకును, లెక్కసేయక చీరలు ♦ రొక్క మిడిరి.

## నీలాకృష్ణుల నొక్కటిసేయుట.

వ. ఇత్తెఱంగున నెల్లవారలు నలరునట్లుగాఁ బెండ్లి యొనర్చి యంత నొక్కమంచి మూహుర్త
మున నాల్మగల నొక్కటిసేయఁ దలంచి ప్రౌఢ లగునైదువరాండ్రం బనిగొల్పిన వారు
నయ్యెడ. 89

సీ. పగడంపుసకినల ♦ పట్టెమంచము దోమ, తెర విరవాదిక్రొ ♦ వ్విరులపాన్పు
సరమాలిబాలీసు ♦ సూతినిగవుసెన, జరబాజు పందువా ♦ సాన పీఁట
కపురంపుబరణి చి ♦ ల్కలదివ్వెకంబంబు, నిల్వుటద్దంబు ప ♦ న్నీటిక్రోవి
జవ్వాదిపక్కణి ♦ జాలవల్లిక పైఁడి, వీణె దువ్వెన వట్టి ♦ వేళ్లసురఁటి

తే. తమ్మపడిగము మంచిగం ♦ దంపుఁగోర, పచ్చికస్తురిపెట్టె సం ♦ పంగెనూనె
గిండులును గల్గి కన్నుల ♦ పండుగైన, పచ్చరాకట్టుగొనబుటు ♦ ప్పరిగలోన. 90

ఆ. పెండ్లికొడుకు నిలిపి ♦ బిఱబిఱం గన్నెకు, సొగసు దిద్ది వేక్క ♦ లిగురుఁబొత్తఁ
బడకయింటికడకుఁ ♦ బరుగునఁ దోడ్కొని, చనుచుఁ బల్కి రపుడు ♦ సకియ లెల్ల.

తే. చెలియ మును నీవు గోరిన ♦ చెలువుఁ డిప్పు, డించువిల్కానిపని కెప్పు ♦ డెప్పు డంచుఁ
దివురుచున్నాఁడు పడకింటఁ ♦ దవిలి తమిని, బ్రొద్దు జరుపకు మిఁకఁ జాల ♦ ముద్దరాల.

క. అగ్గలపువలపునను మును, బెగ్గడిలుచు నుండి యిపుడు ♦ పెనిమిటితోడన్
డగ్గఱఁ బోయినయప్పుడు, సిగ్గటికిం బొడమె నమ్మ ♦ చిత్తరుబొమ్మా. 93

సీ. ముసుద రమ్మని డాయ ♦ మగఁడు చీరినయప్డు, కదియక మార్మలం ♦ గొదవుసుమ్ము
వగకాఁడు మొరకొంగుఁ ♦ దిగిచి సెజ్జకుఁ బార్వ, నడిగొట్టి వెనుకకుఁ ♦ జనెదుసుమ్ము
వెన్నుఁడు కపురంపు ♦ విడియం బొసంగిన, నొదిఁగి కైకొనక యుం ♦ డెదవుసుమ్ము
చెలువుండు పయ్యెదఁ ♦ దొలఁగింప గమకింపఁ, గేలు మాటిడి పెనం ♦ గెదవుసుమ్ము

తే. సొగసుకాఁ డెదఁ గదియించి ♦ జొంటిమోవి
గంటి యొనరించి యిక్కువ ♦ లంటి తుంట
వింటిబలుదంటపనులు గా ♦ వించినపుడు
కడఁగి మెలఁగంగవలెఁజుమ్ము ♦ కలువకంటి. 94

క. జేగతెలుంగున బిబ్బిబ్బో, సాగవలదె చెలియ వలపు ♦ నడిలేని దహా
శా గాయెుఁ గాఁపురం బిటు, జా గేటికిఁ బొదగదమ్మ ♦ చక్కెరబొమ్మా. 95

సీ. తన వయ్యెబిబ్బిబ్బో ♦ నడవరాదె యటన్నఁ, జెలిమీఁదఁ గన్నెఱ్ఱ ♦ చేసె దేమి
సెన రొప్పఁ జెంగట ♦ నిలిచి పిడికొప్పు, దిద్దుకొన్ననఁబోఁడిఁ ♦ దిట్టె దేమి
కడఁకతో వెలియాకు ♦ మడుపు లిమ్మనుఁ జేతి, కొనఁగడితో యొల్లిఁ ♦ గసరె దేమి
నగుచు గంధము దెచ్చి ♦ మగని కలందుమ, న్ననుబండ్లు గొఱుకుచుఁ ♦ గినిసె దేమి
తే. వాలుఁగంటిరో యిటువంటి ♦ వారె కారె, చొక్కి పెనిమిటికౌఁగిటఁ ♦ దక్కి పెనఁగి
పెక్కుదెఱఁగుల రాచిల్క ♦ జక్కిజోదు, ఘనుల గడిదేఱి ప్రౌఢ లై ♦ తనరువారు.

క. ఓకలువకంటి మును మముఁ, బైకొని బతిమాలి మగని ♦ పజ్జ కిపుడు దే
రా కుండెదు సిరి వచ్చిన, పోఁకా లడ్డం బిడెదు ♦ మురువు దలిర్పన్. 97

ఆ. అనుచుఁ బలికి కలికి ♦ నర్మిలిఁ దోడ్కొని, పడకయింటి కరిగి ♦ పడఁతు లపుడు
మగువచేతివిడెము ♦ మగనికి మగనిచే, విడెము ముద్దుఁజెలికి ♦ నిడఁగఁ జేసి. 98

క. చెలువుగ నీ కిపు డబ్బె, న్నలువుగ నీతక్కుఁగుంద ♦ నపుబొమ్మ యిఁకం
దలఁపునఁ గలిగినతెఱఁగున, మెలఁగుఁడు వలపులు దలిర్ప ♦ మెలఁతయు నీవున్. 99

ఆ. గోలగాని మిగుల ♦ గాశకురాలు గా, దింతి నీకుఁ దక్కె ♦ నంత వేగి
రంపుఁబనులవలని ♦ రాయిడి పెట్టక, ముద్దుగుమ్మ నెమ్మి ♦ దిద్దుకొమ్ము. 100

తే. చెప్పవలసినలాగునఁ ♦ జెప్పినార
మింతె కా కిపు డెన్న మీ ♦ కిరువురకును
గలుగుకూర్ములు గమఁగొన్నఁ ♦ దెలిపినట్లు
మెలఁగుదురె యంచు నగుచు న ♦ మ్మెలఁత లరుగ. 101

క. వెన్నుఁడు చిఱునవ్వునఁ దగఁ, గన్నియఁ జేపట్టి వలపు ♦ గ్రమ్మఁగ సొగసుం
గ్రొన్ననసెజ్జకుఁ దారిచి, వన్నియ దిద్దుచును మిగుల ♦ వలపు దలిర్పన్. 102

సీ. తెలిముత్తియపుసరుల్ ♦ దిద్దునెపంబున, గిబ్బచన్నుగవలఁ ♦ గేలఁ జెనకి
చెవులకమ్మలు చక్కఁ ♦ జేయుజాడల ముద్దు, చిప్పిల నిద్దంపుఁ ♦ జెక్కు లంటి
మొలనూలు సవరించు ♦ వలనుగఁ గన్పట్టి, వలుఁదపిఱుఁదుఁ బో ♦ క్కిలియు నిమిరి
కపురంపువిడె మొసం ♦ గఁగఁబోవులాగున, మొనసి చక్కెరమోవి ♦ ముద్దులాడి

తే. పువ్వుటొత్తులు దుటిపొడి • పోలు పెలర్పఁ, గప్పుమీఱిన బలితంపుఁ • గొప్పు ముట్టి
మెల్ల మెల్లనె యొక్కింత • మెలఁగఁడెంద, మించువిలుదాల్పుచెయ్యాల • కియ్యకొల్పి.

చ. కులుకుచుఁ దద్దయు న్మదిని • గూర్మి దలిర్పఁగ ముద్దు చిల్కుచుం
బలుకవ దేమి యొన్నె యని • బాగుగ గంద మలంద వేమి కో
ర్కులు చెలయుంగఁ గౌఁగిటను • గూర్పవ దేమిచలంబొ సానరో
చిలుకలకొల్కి యిట్టిరవు • సేయఁగ నే సొకలాఁతివాఁడనే. 104

ఆ. చిన్ననాఁటనుండి • పెనఁగుచు నాపయిఁ, గన్నె నీకు వలపు • గలదు కదవె
చేరి వేఁడుకొనినఁ • జిక్కులు పెట్టెదు, తాళరాదె యింకఁ • దలిరుఁబోఁడి. 105

సీ. పరువంపుమారేటి • పండు లెచ్చటఁ గన్నఁ, జెలి నీదుకులుకుగు • బ్బలె తలంచి
డంబారునెమ్మిపిం • చంబు లెచ్చటఁ గన్న, ననఁబోఁడి నీదువే • నలియె తలఁచి
తిరమొందఁ దేనియ • పెర లెచ్చటను గన్నఁ, జెలువ నీతొగరువా • తెఱయ దలఁచి
చెవరి పాలకులేటి • కరువు లెచ్చటఁ గన్నఁ, గలికి నీసొగసుఁగ • న్గవయె తలఁచి,
తే. నివ్వ నివ్వలఁ గానలోఁ • జొచ్చి మిగుల, నెచ్చరికల మెలంగుచు • నిచ్చలోనఁ
గలఁగుచుండెద నెనలేని • వలపు మీఱ, నింతి యిఁక జాగువలదు న • న్నేలు కొనుము, 107

వ. అని నేర్పు దలిర్పం బలికి.

చ. జిలుఁగుఁబయుంట సూడ్చి మనుఁ • జెన్నుటొయారపుఁజన్నుదోయిపైఁ
గలప మలంది వాల్చెలుకుఁ • గన్నులు మూసిన నవ్వుకొంచుఁ బొ
క్కిలి వలకేల నంటి గిలి • గింతలు గొల్పుచు మోవి యానుచుం
గలికిఁ గరంగఁజేసి బిగి • కౌఁగిటఁ జేర్చుచు వెన్నుఁ డత్తటిన్ 108

తే. మఱి రయ వెఱఁ గొప్పుచెలువంపుఁ • దొఱఁగుపనులఁ
గరఁగఁజేయుచు నమ్ముద్దుఁ • గలువకంటిఁ
గలసి యొనలేనినెమ్మదిఁ • జెలఁగు చుండి
గుడుసువాల్దాల్పు రేయెల్లఁ • గడపి యంత. 109

## నందాదిసహితుండై కృష్ణుఁడు నీలతోఁ దలపల్లె చేరి సుఖించుట.

తే. అత్తమామలయానతి • యంది తోషఁ, దల్లిదండ్రులు నన్నయుఁ • దవిలి రాఁగఁ
గుందనపుటందలములోనఁ • గొమ్మ నిలిపి, యుల్లమునఁ బొంగుచును దన • పల్లె కరిగె.

క. అరిగి తననగరిలోనికిఁ, బరగునఁ జొత్తెంచి యచ్చటం • బంగడికాంద్రం
బేరిమె గలపెద్దలను గని, యురవుగ మన్నించి చాల • నెమ్మె దలిర్చెన్. 111

ఆ. అంత నీలఁ గూడి • యింత యంత యనరాని, సంతసంబు మీఱ • జగము లెల్లఁ
బ్రోచుచోసుచు నెపుడుఁ • బులుఁగుడాల్వేలుపు, తలఁకు లేనిసిరులఁ • దనరుచుండె.

వ. అని నిరాకారిసింగంబుల కెల్లఁ గత యెఱింగించిన వారలుఁ గొలంది లేని వేడుకలం
దనరుచుండిరి. 113

ఉ. రెక్కలు మించు నద్దమును • రేవొరయుం గపురంబుఁ బాలునుం
జక్కెర రాచపుల్బిలువ • సామియుఁ జెందముఁ దూఁడుమేపుడుం
బక్కిగముల్ జగానలువ • పట్టియు బొబ్బమెకంబు వేల్పురా
జక్కియు నీడుపూలినయ • నంబునఁ బాటిలుమేటిదయ్యెడా. 114

క. పుత్తడిమలవిలుకాఁడా, గిత్తహుమా నెక్కు వారాయలఁ • గేరెడుతోడా
మత్తిల్లుమిత్తిమూడా, బత్తిమిగులఁ గలుగువారి • పాలిటివాఁడా. 115

తరళము. విలువపేరులు లోమ్మునం దలఁ • జెన్నుగొన్నెలపువ్వునన్
మొలను బెబ్బులితోలుఁ గేలను • ముద్దుగుఱ్ఱడికింకయున్
నలువయాదలపుర్రపళ్లెము • నల్లగుత్తుకయు న్నెయి
వ్వలపును న్వెలిబూది పూఁతయు • వావిరిం గలవేలుపా. 116

గద్యము. ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్ష వీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్రి
బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైనశీలాసుందరీపరిణయం
బనునచ్చతెనుఁగుఁ గబ్బంబునందు సర్వంబును
దృతీయాశ్వాసము

PRINTED AT THE ANANDA PRESS:—MADRAS.

# శుద్ధపత్త్రము.

| పారట. | బంతి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 22, | 25, | రతనంపుగోవ, | రతనంపుఁగ్రోవ. |
| 23, | 5, | ముత్తియపుగోవ, | ముత్తియపుఁగ్రోవ. |
| 26, | 14, | జవ్వాజిపంకిణీ, | జవ్వాజిపక్కణీ. |